ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, జూలై 28, 2009

13 వ శా. స. II స. వాల్యూం -- I నంబరు -- 3

శక సంవత్సరము - 1931, శ్రావణం - 6

**TUESDAY, THE 28th JULY, 2009**

**13 L.A. II S. VOL-- I No. - 3**

6 - Sravan, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( పదమూడవ శాసనసభ : )**

**(రెండవ సమావేశము : మూడవ రోజు)**

**మంగళవారము, జూలై 28, 2009**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
    వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. జీరో అవర్
4. సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు
5. ప్రభుత్వ బిల్లు
    2009, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘముల (తాత్కాలిక నబంధనలు)(సవరణ) బిల్లు
6. ప్రకటన
    (కట్‌మోషన్స్ రివీల్ చేసుకొను గడువు గురించి)
7. సభా కార్యక్రమము
    (జీరో అవర్‌లో శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి ప్రస్తావించిన అంశము గురించి )
8. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)
    2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై రెండవరోజు సాధారణ చర్చ

---------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Dr.Nagam Janardhan Reddy Garu and others regarding the need to discuss on the alternative measures taken to mitigate the drought situation prevailing in the State is disallowed.
2. Adjournment Motion given notice of by Sri B.Satyananda Rao Garu and others regarding the need to discuss on drought situation prevailing in the State is disallowed.
3. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi Sahab and other regarding the decision to be taken on the releasing of life convicts and others convicts is disallowed.
4. Adjournment Motion given notice of by Sri G.Mallesh Garu and others regarding the need to discuss on severe drought, power cut and natural calamities prevailing in the State is disallowed.
5. Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy Garu regarding the need to encourage and provide financial assistance to artisans and handloom workers, toddy tappers in the State is disallowed.
6. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu and others regarding measures to be taken to solve drought situation prevailing in the State is disallowed.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి(వనపర్తి): రాష్ట్రంలో కరవు విపరీతంగా ఉంది. ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు.

శ్రీ ఇ. రాజేందర్(హుజూరాబాద్): తెలంగాణా ప్రాంతంలో కరవు చాలా సీరియస్‌గా ఉంది.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యులు "రైతాంగం పై కోరలు చాస్తున్న కరవు", "బీడులు వారిన భూములు, ఎడారిగా మారిన పొలాలు", గ్రాసం లేక కబేళాలకు తరలుతున్న పశువులు" అన్న ప్లకార్డులను ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్: నిన్న రూల్స్ అన్నీ చదవడం జరిగింది. బి.ఏ.సిలో స్పష్టంగా కరవు పరిస్థితి పైన షార్ట్ డిస్కషన్ తీసుకుంటామని ఒప్పుకోవడం జరిగింది. బడ్జెట్‌లో మీరు చర్చించడానికి అవకాశం కూడా ఉంది. మీరంతా సీనియర్ లెజిస్లేటర్స్.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీరు బడ్జెట్ డిస్కషన్ పై ఏమి మాట్లాడాలనుకుంటున్నారో మాట్లాడండి. ఫైనాన్స్ మినిస్టర్ గారు చివరికి రిప్లై కూడా ఇస్తారు. స్కోప్ అఫ్ డిస్కషన్ ఉన్న దగ్గర వాయిదాతీర్మానాలు అనుమతించబడవు specifically during budget. నేను రూల్స్ గురించి చెప్పనక్కరలేదు. మీ అందరికీ తెలుసు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మీరు నాకు సెపరేట్ నోటీసు ఇవ్వండి. అప్పుడు అనుమతిస్తాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు(నగరి) : త్రాగడానికి నీళ్లు లేవు సార్.

SRI AKBARUDDIN OWAISI: For the last 19 years, some prisoners were in jail and some prisoners were there for the last 22years. They should be released Sir. Let the Government give a Statement. They should look into the matter on humanitarian grounds.

శ్రీ ఎం. నర్సింహులు (తుంగతుర్తి): మీరు రైతు బిడ్డ, రైతుల గురించి ఎక్కువగా ఆలోచించాలి.

(INTERRUPTIONS)

SRI AKBARUDDIN OWAISI: Mallesh is in prison for the last 23 years. Kahdir is in prison for 19 years.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: మనకు డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ ఉంది సార్.

మిస్టర్ స్పీకర్: కరవుపై మీరు బడ్జెట్ డిస్కషన్ అప్పుడు మాట్లాడండి. ఖచ్చితంగా ప్రభుత్వం స్పందిస్తుంది. We can take it up in Budget Discussion. Please take your seats.

శ్రీ పి. కేశవ్(ఉరవకొండ): ప్రభుత్వాన్ని స్పందించమనండి. వ్యవసాయ శాఖామంత్రి మౌనంగా కూర్చున్నారు.

మిస్టర్ స్పీకర్: థాంక్యూ కూర్చోండి. We will take it up. క్వశ్చన్ నెం. 431 .............

(అంతరాయం)

That is enough. Thank you. మీరు బడ్జెట్ డిస్కషన్ పైన మాట్లాడండి. Once I have disallowed, Government does not reply. I will not give opportunity. Please sit down.

శ్రీ పి. కేశవ్: ప్రజల కష్టాలను వినిపించనివ్వండి.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం. 431..... మినిస్టర్ ఫర్ సివిల్ సప్లైస్ ......

(అంతరాయం)

I told you very clearly yesterday itself that I will not yield to pressures. Now all of you sit down. Let him request. I will consider. Please sit down. I will not yield to pressure.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లకు తిరిగి వెళ్లారు)

ఉ.8.40

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, ఈ ప్రభుత్వం పేదల గురించి ఆలోచించడంలేదు.

(INTERRUPTIONS FROM SRI AKBARUDDIN OWAISI)

MR.SPEAKER : I will see as to how it can be adjusted.

SRI AKBARUDDIN OWAISI: For the last 23 years, some prisoners were in jail. Ganesh is in jail for the last 22 years.

MR.SPEAKER: Please meet me in the tea break. I will see how it can be brought in the House. Whether we will talk to the Home Minister, I will talk to you and then we will decide as to what has to be done. How we should take it up, we will see.. O.K. Now, please sit down.

శ్రీ రావుల చంద్రశేఖరరెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వంనుండి స్పందన కరవయ్యింది.

మిస్టర్ స్పీకర్ : నా అనుమతి లేకుండా ప్రభుత్వంనుంచి స్పందన ఉండదు. నేను అనుమతిస్తేనే వారు మాట్లాడతారు. దయచేసి కూర్చోండి.

(తెరాస పక్షనేత ఈటెల రాజేందర్‌నుంచి అంతరాయం)

బడ్జెట్‌పై ప్రసంగించేటప్పుడు మీరు అన్నీ టేకప్ చేయవచ్చు. మీకు ఆకాశమే హద్దు. కరవుతో సహా దానికి సంబంధమున్న అన్ని అంశాలను మీరు ప్రస్తావించవచ్చు. దయచేసి కూర్చోండి.

(INTERRUPTIONS FROM SRI P.KESHAV, MEMBER, TELUGU DESAM PARTY)

MR.SPEAKER: Your leader wants to speak and you are talking in between. Yes, Chandrababu Naidu Garu, do not go into the subject.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. రాష్ట్రంలో కరవు పరిస్థితి చాలా తీవ్రంగా ఉంది. రెండోది, ఇంకొక వారంలో కూడా వర్షాలు పడవని భారత వాతావరణ శాఖనుంచి రిపోర్టులున్నాయి. రాష్ట్రంలో తాగునీటి సమస్య, పశువులకు గ్రాసం కొరత కూడా చాలా తీవ్రంగా ఉంది. కరవు ఉన్నందున ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక గురించి కూడా ఆలోచించవలసిన అవసరముంది. వాటిగురించి రైతాంగం ఎదురుచూస్తున్నారు. రైతులు, రైతు కూలీలు కూడా ఆశగా ఎదురుచూస్తున్నారు. కనీసం నేను ముఖ్యమంత్రిగారిని .......

MR.SPEAKER: We will take it up for discussion. I will fix up the date. That is enough.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఒకవేళ ఆలస్యమయ్యేట్లుగా ఉంటే 4వ తేదీ తర్వాత చర్చిద్దామని మీరు చెప్పారు. కనీసం ముఖ్యమంత్రిగారు.........

మిస్టర్ స్పీకర్ : అది నేను చెప్పలేదు. బీఏసీలో డిసైడ్ అయింది. ఆ ప్రయారిటీని మీరే అనగా బీఏసీలోని సభ్యులందరూ ఫిక్స్ చేశారు. First issue is discussion on price rise, the second is Inter-State Water disputes and the third is drought. We will take it up accordingly.

SRI N.CHANDRABABU NAIDU : ఇప్పటికైనా ముందుకు వచ్చి ప్రభుత్వం చేపడుతున్న, చేపట్టనున్న ప్రత్యామ్నాయాల గురించి శాసనసభలోనేను ముఖ్యమంత్రిగారిని, ప్రభుత్వాన్ని ఒక ప్రకటన చేయమని కోరుతున్నాను. అప్పుడు ప్రజలకు ఆ విషయం వెళుతుంది. కావాలంటే దానిపై చర్చ తరువాత చేపట్టవచ్చు. అందుకోసం ముఖ్యమంత్రిగారు ఈ విషయాన్ని గురించి పరిశీలించమని మరొకసారి కోరుతున్నాను.

(INTERRUPTIONS)

శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, ఈరోజు చేనేత కార్మికులు, గీత కార్మికుల సమస్యలు చాలా ఉన్నాయి.

MR.SPEAKER: Kishan Reddy garu, you are a senior legislator. You are the one who wants the House to go on. You should not disturb like this. Please sit down.

Question No.431, Minister for Civil Supplies.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పెట్రోలు, డీజిల్ ధరల పెరుగుదల

ప్రశ్న నెం.11 (431)

సర్వశ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, జి.నగేష్(బోత్), టి.ప్రకాష్‌గౌడ్(రాజేంద్రనగర్), కె.సూర్య నాగసన్యాసిరాజు(బోడవరం), పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)– గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) పెరుగుల రేటుతోబాటు రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల కాలంలో పెట్రోలు, డీజిలు ధరలు ఎన్నిసార్లు పెరిగాయి;

ఆ) వాటిపై పెంచిన అమ్మకం పన్ను ఎంత;

ఇ) వాటి ధరల పెరుగుదలవల్ల రాష్ట్రానికి వచ్చిన రాబడి సంవత్సరం వారీగా ఎంత;

ఈ) విమానాల ఇంధనంపై అమ్మకం పన్నును మినహాయించిన విషయం వాస్తవమేనా ;అయితే, దీనివల్ల రాష్ట్రానికి వాటిల్లిన రాబడి నష్టం ఎంత?

**ఆహార, పౌరసరఫరాలు, లీగల్ మెట్రాలజి, వినియోగదారు వ్యవహారాల శాఖమంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):**

అ) 2008-09 సంవత్సరంవరకు పెట్రోలుపై రూ.7.62, డీజిల్‌పై రూ.9.46 పెరుగుదలతో గత ఐదు సంవత్సరాలలో పెట్రోలు, డీజిల్ ధరలు ఎనిమిది సార్లు పెరిగాయి.

ఆ) 20.06.2005 తేదీనుండి పెట్రోలు విషయంలో 32.55 శాతం నుంచి 34 శాతంవరకు, డీజిల్ విషయంలో 21.33 శాతం నుంచి 23 శాతం వరకు పన్ను రేట్లను పెంచడమయింది. అయితే, ఆ విధంగా పెంచిన రేట్లను 10.06.2006 తేదీనుండి పెట్రోలు విషయంలో 34 శాతం నుంచి 33 శాతానికి, డీజిల్ విషయంలో 23 శాతం నుంచి 22.25 శాతానికి తగ్గించడమయింది.

ఇ) గత అయిదు సంవత్సరాల్లో రాబడిలో పెరుగుదల విషయానికొస్తే 2004-05 సంవత్సరంలో రూ.83.41 కోట్లు, 2005-06 సంవత్సరంలో రూ. 155.28 కోట్లు, 2006-07 సంవత్సరంలో రూ.167.18 కోట్లు, 2007-08 సంవత్సరంలో రూ.8.53 కోట్లు, 2008-09వ సంవత్సరంలో రూ.106.28 కోట్లు.

ఈ) లేదండీ.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్రోలు, డీజిల్ తొమ్మిది పర్యాయాలు పెంచింది. మంత్రిగారు సమాధానమిస్తూ ఇప్పటికి పెట్రోలు, డీజిల్ ధరలను ఎనిమిది సార్లు పెంచినట్లు ఒప్పుకున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు పెట్రోలు, డీజిల్‌పై అమ్మకం పన్ను తగ్గించాయి. మన రాష్ట్రం మాత్రం 2006వ సంవత్సరంలో పెట్రోలుపైన ఒక శాతం, డీజిల్‌పైన 0.75 శాతం అమ్మకం పన్ను తగ్గించామని చెబుతున్నారు. గతంలో అమ్మకం పన్ను తగ్గించి ఇప్పటికి నాలుగు సంవత్సరాలు అయింది. గత సంవత్సరం పెంచినపుడు అన్ని రాష్ట్రాలు తగ్గించిన మాట వాస్తవం అవునా, కాదా? అన్ని రాష్ట్రాలు తగ్గించినపుడు మీరు ఎందుకు తగ్గించడంలేదు? మన పొరుగునున్న కర్నాటకలో పెట్రోలు, డీజిల్‌పైన మనకన్నా తక్కువ అమ్మకం పన్ను విధిస్తున్నారు. పెరిగిన అమ్మకం పన్ను ద్వారా మొత్తం ఎంత మొత్తం వస్తుంది? దానితోబాటు గ్యాస్‌మీద కూడా అమ్మకం పన్ను పెంచారు. గతంలో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలెండర్ ధర యాభై రూపాయలు పెంచినపుడు, యాభై రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా ఇచ్చి రూ.304లకే ఇచ్చారు. తరువాత కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలెండర్ ధర ఇరవై అయిదు రూపాయలు తగ్గించినపుడు మీరు రూ.279లకే ఇవ్వాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఇరవై అయిదు రూపాయలు తగ్గించినా మీరు వినియోగదారుల వద్ద 304 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో గ్యాస్ ధర వంద రూపాయలు తగ్గిస్తామని చెప్పారు. ఆ మాటను నిలబెట్టుకుంటారా? లేకపోతే కేంద్ర ప్రభుత్వం తగ్గించిన యాభై రూపాయలను తగ్గించి మీరు 279 రూపాయలకే గ్యాస్ ఇస్తారా? విమానయాన సంస్థలకు పెట్రోలు కొనుగోలుపై పన్ను తగ్గిస్తామని అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంనాడు చెప్పారు. ఆ విషయం అన్ని పత్రికల్లో ప్రముఖంగా వచ్చింది. దాని అమలు గురించి అడిగితే మంత్రిగారు తమ సమాధానంలో లేదని చెప్పారు. ముఖ్యమంత్రిగారు అనౌన్స్ చేసిన తరువాత అమలవుతుందని అనుకుంటాం . వారి హామీ ఎందుకు అమలు కాలేదు? వారి హామీని అమలుచేసే ఉద్దేశం మీకుందా? ఎందుకు అమలుచేయలేదు? విమానయాన సంస్థలమీద అంత ప్రేమ ఎందుకు చూపించవలసి వచ్చిందో కూడా తెలియజేయాలి. అదే విధంగా కొత్త గ్యాస్ కనెక్షన్లు విడుదల గాక రాష్ట్రంలోని మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గత అయిదు సంవత్సరాలలో ఎన్ని కొత్త గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు? ఈ సంవత్సరం కొత్త కనెక్షన్లు ఇస్తారా? దీపం పథకంకింద గ్యాస్ కనెక్షన్లు ఇస్తారా, లేదా? సబ్సిడీ ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారా, లేదా? వీటన్నింటికి మంత్రిగారు సమాధానాలు చెప్పాలి.

శ్రీ జి.నగేష్ : అధ్యక్షా, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర పెరగడంవల్ల పెంచామనే విషయాన్ని పెట్రోలు, డీజిల్ ధర పెంచుతామనే విషయాన్ని ప్రతిసారీ .........

MR.SPEAKER : Nagesh garu, Direct question only. Whatever you want, you ask directly.

శ్రీ జి.నగేష్: ప్రధానంగా మన పొరుగున ఉన్న రాష్ట్రాలలో మన రాష్ట్రంలో ఉన్న పన్ను శాతం కంటె చాలా తక్కువ ఉన్న విషయం వాస్తవం. ఆ స్థాయికి మన రాష్ట్రంలో పన్ను తగ్గిస్తారా, లేదా? మంత్రిగారు సమాధానమిస్తూ ఒక శాతం అమ్మకం పన్ను తగ్గించామని చెప్పడం జరిగింది. పెంచేటప్పుడు ఎక్కువగా పెంచి తగ్గించేటపుడు మాత్రం నామమాత్రంగా తగ్గించారు. అందువలన మన రాష్ట్రంలోని పేద వర్గాలవారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ విషయం ప్రభుత్వానికి కూడా తెలుసు. ప్రధానంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంవల్ల, దానికితోడు రవాణా ఛార్జీలు పెరగడంవల్ల సామాన్య ప్రజలు ఎంత ఇబ్బందులకు గురవుతున్నారో.....

మిస్టర్ స్పీకర్ : నగేష్ గారూ, మీరు మంత్రిగారినుంచి ఏమి సమాధానం ఆశిస్తున్నారో, అందుకోసం ప్రశ్నను నేరుగా అడగండి.

శ్రీ జి.నగేష్: మన రాష్ట్రంలో ఉన్న అమ్మకం పన్నును ఇతర రాష్ట్రాలతో సమానంగా తగ్గిస్తారా, లేదా? గత అయిదు సంవత్సరాలలో పెట్రోలు, డీజిల్ ధరలు తొమ్మిది సార్లు పెంచడం జరిగింది. గతంలో ఎన్డీయే ప్రభుత్వానికి మీరు ఓటు వేస్తే పెట్రోలు, డీజిల్ ధరలు పెరుగుతాయని చెప్పడం జరిగింది. మీ ప్రభుత్వమే కేంద్రంలో అధికారంలోకి వచ్చింది కావున అవన్నీ రద్దు చేయమని నేను డిమాండ్ చేస్తున్నాను.

ఉ.8.50

(శ్రీ జి.కిషన్‌రెడ్డిచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీ పేరు లిస్టులో లేదు. Let us go on to the business. మీ పేరు ఉంటే ఇస్తాను. అన్నీ పార్టీల వాళ్లు మాట్లాడాలంటే చాలా కష్టం. ఎవరెవరు ప్రశ్నలు అడగాలో పేర్లు ఇస్తే, వాళ్లకు మాట్లాడటానికి అవకాశం ఇస్తాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, 2004-2009 సంవత్సరాల మధ్య కాలంలో 8 సార్లు పెట్రోల్ ధరలు పెంచడం జరిగింది. మూడు సార్లు తగ్గించడం జరిగింది. మొత్తం మీద 20 శాతం మాత్రం పెంచడం జరిగింది.

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసి మరియు శ్రీ జి.కిషన్‌రెడ్డిలచే సభకు అంతరాయం)

MR.SPEAKER: Please sit down. I will come back to you. Let him finish. I will come back to you. Please sit down. I will tell you the Rule position also.

SRI AKBARUDDIN OWAISI: It never happened like that.

MR.SPEAKER: I will tell you the rule position. I don't expect this from you.

SRI AKBARUDDIN OWAISI: Rules are there. But it is the usual practice. When a question comes up before the House, it becomes the property of the House. When we are deviating, you can control us. You can cut the mike. Sir, what difference will it make if you give us one minute each?

MR.SPEAKER: Every question is the property of the House. All of you know the Rules. I don’t have to read out the rules. I will get back to you.

శ్రీ ఈటెల రాజేందర్: ప్రజలకు సంబంధించిన అంశాలు వచ్చినప్పుడు మేము చెప్పే అధికారం కూడా మాకు లేదా?

MR.SPEAKER: All of you know the Rules. Please sit down. I will get back to you. I have to talk and I cannot talk when you are standing. Please sit down. We have to finish the question hour by 9.30 a.m. షార్ట్ నోటీస్ ప్రశ్నలుంటే అరగంట అని చెప్పాం. పది గంటలకు ముగించాలి. ప్రతి ప్రశ్నకు అన్ని పార్టీల వాళ్లు స్పందించాలంటే చాలా కష్టం. ఎవరెవరు సిగ్నేటరీస్ ఉన్నారో వాళ్లకు అవకాశం ఇస్తాను. సిగ్నటరీస్ ఇక్కడ లేకపోతే ఆ పార్టీకి సంబంధించిన వాళ్లు ఎవరికన్నా అవకాశం ఇస్తాం. రూల్స్‌లో ఒక పార్టీ నుంచి 5 సిగ్నటరీస్ ఉన్నా ఒకరికే ఇవ్వాలని ఉంది. But I am not following it. కాబట్టి ఇద్దరు లేదా ముగ్గురు సిగ్నటరీస్ ఎవరైతో ఉన్నారో వారికి అవకాశం ఇస్తాను. So every question is important for everyone. If you do not want to follow that, it becomes a problem.

SRI AKBARUDDIN OWAISI: You please give a ruling that only rules will be followed.

MR.SPEAKER: We will follow the Rules. That is why we are here. We also have practices and conventions. But we will have to hurry up the things. Otherwise, we cannot complete the question hour in time.

SRI AKBARUDDIN OWAISI: If you are following the rules, you strictly follow the rules. If you are going by the Rule Book, just go by the Rule Book.

MR.SPEAKER: All the 10 questions listed in the agenda are important. If 5-6 parties want to react on each and every question, what should I do? How can we complete the question hour?

SRI AKBARUDDIN OWAISI: Previously, there were 11 political parties. Still, they were used to be accommodated. Now, we are not able to understand.

MR.SPEAKER: There is a procedure prescribed and we have to follow that. If all the parties want to react on every question, how do we finish the question hour in time?

SRI AKBARUDDIN OWAISI: It is the usual practice.

MR.SPEAKER: If all of you want it, I will implement it. But we have to maintain the timings. I am very clear. At 10.00 a.m., I will close the question hour. If questions do not come, don’t ask me.

SRI AKBARUDDIN OWAISI: I would like to correct you. It was decided as 10.30a.m. in the BAC meeting and not 10.00 a.m.

MR.SPEAKER: Whatever is decided in the BAC, we will go by that. If it is 10.00 a.m., I will close the question hour at 10.00 a.m. Or if it is decided as 10.30 a.m., I will close the question hour by 10.30 a.m.

SRI AKBARUDDIN OWAISI: You have chaired the meeting and you have said that the question hour will be closed at 10.30 a.m.

MR.SPEAKER: I am not a computer to remember everything. I forget certain things. If we have agreed that the question hour will be closed at 10.30 a.m., I will close the question hour at 10.30 a.m.. I am yielding to your request. Now, please sit down.

SRI G.KISHAN REDDY: Please be flexible.

శ్రీ జూపల్లి కృష్ణారావు : 2004 సంవత్సరం నుంచి 2009 సంవత్సరం వరకు 8 పర్యాయాలు పెంచడం జరిగింది. మూడు సార్లు తగ్గించడం జరిగింది. అయితే 1994 వ సంవత్సరం నుంచి 2004వ సంవత్సరం వరకు మొత్తం 46 సార్లు డీజిల్, పెట్రోల్ రేట్లు పెంచడం జరిగింది. ఒకసారి గమనిస్తే 1994 వ సంవత్సరంలో.......

MR.SPEAKER: Minister garu get into the question. Please answer straight.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ మీద అమ్మకం పన్ను మినహాయించారా అని అడిగారు. పన్ను మినహాయించలేదు. గతంలో 1987వ సంవత్సరం నుంచి 1995వ సంవత్సరం దాకా ఉన్నటువంటి 18 శాతం పన్నును 1995 నుంచి 2002 మధ్య కాలంలో 30.55 శాతానికి పెంచడం జరిగింది. 2005వ సంవత్సరంలో ఆ పన్నును నాలుగు శాతానికి తగ్గించడం జరిగింది. ఇప్పుడు కూడా కేంద్ర ప్రభుత్వం అడిగిన మేరకు నాలుగు శాతాన్ని కొనసాగించడం జరుగుతున్నది. ఎల్పిజి గ్యాసుకి సంబంధించి అమ్మకం పన్ను గతంలో 12.5 శాతం ఉండగా ఈనాడు దాన్ని నాలుగు శాతానికి తగ్గించడం జరిగింది. ప్రతి నెల గ్యాసు పైన.......

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీచే అంతరాయం)

SRI AKBARUDDIN OWAISI: What answer the Minister is giving Sir? When you want us to ask straight questions, Ministers should also give straight replies. Sir, Ministers should be sent to training classes.

MR.SPEAKER: Please sit down. He is the new Minister.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, డీజిల్ పైన గత 5 సంవత్సరాల కాలంలో 8 పర్యాయాలు పెంచడం జరిగింది. దీని ద్వారా పెరిగినటువంటి రేటు యావరేజ్‌గా రు.9.46 పైసలు మాత్రమే. పెట్రోలుకి సంబంధించి లెక్కించి చూసినప్పుడు యావరేజ్‌గా రు.7.62 పైసలు పెంచడం జరిగింది.

(శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ తొందరగా ముగించండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, పెంచినటువంటి పెట్రోలు రేటు ఆంధ్రప్రదేశ్‌లో రు.33/- ఉండగా, కర్నాటకలో రు.33/- ఉంది. డీజిల్ రేటు ఆంధ్రప్రదేశ్‌లో రు.22/- ఉండగా, కర్ణాటకలో రు.25/- ఉంది. గత 5 సంవత్సరాల కాలంలో......ప్రతి సంవత్సరం 5 లక్షల ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. దీపం పథకానికి సంబంధించి 2 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. రెవిన్యూకి సంబంధించి 2009వ సంవత్సరం వరకు రు.33.6 కోట్లు నెలకు ఆదాయం రావడం జరిగింది.

ఉ.9.00

అట్లాగే పెట్రోలు పైన రు. 12 కోట్ల 32 లక్షలు, డీజిల్‌పైన రు. 21 కోటి 28 లక్షలు ఆదాయం రావడం జరిగింది. 2008-2009 వ సంవత్సరంలో ఈ పెట్రోలు డీజిల్‌పై మొత్తం వచ్చినటువంటి ఆదాయం ఆరు వేల ఆరు వందల తొంభై రెండు కోట్ల రూపాయలు. ఈ ఏటీఎఫ్ పైన ట్యాక్స్ ద్వారా లాస్ ఆఫ్ రెవిన్యూ క్రింద రు. 98 కోట్లు ప్రభుత్వానికి నష్టం రావడం జరిగింది. అట్లాగే 14.2 కేజీలు వున్నటువంటి గ్యాస్ సిలిండర్‌పైన రు. 3 వందల కోట్ల 88 లక్షల రూపాయలు. ఈ మొత్తం పెరుగుదల అనేది రు. 38 కోట్ల 67 లక్షలు. 2004 నుంచి మొత్తం 4 పర్యాయాలు రివైజ్ చేయడం జరిగింది. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చినటువంటి నష్టం రు. 38.67 కోట్లు. అట్లాగే...

MR. SPEAKER : That is enough.

SRI AKBARUDDIN OWAISI: I would like to ask only two questions. I would like to know from the Hon'ble Minister about the sales tax in our neighbouring States like Karnataka, Tamil Nadu, Maharashtra and Pondicherry. In all these, what is the difference of sales tax? What is the percentage of difference? Whether it is more or it is less? The Second question which I would like to ask is that, in the reply, the Hon'ble Minister has answered for question 'c' stating that the yearwise revenue derived by the State due to increase in the prices of the same. Details are given thus. In the year 2007-08, the increased revenue collected was 8.53 crores. I would like to know the reasons as to why is it that only 8.53 crores when for the year 2004-05, it was 83.41 crores and for the year 2005-06, it was 155.28 crores.

MR.SPEAKER: I think you have not followed the question. What he has asked is about the increase due to sales tax and what is the difference of increase? In that particular year, the difference was Rs.8.53 crores and that is what he has stated.

SRI AKBARUDDIN OWAISI: That is what I am saying. When the amount is very much high for the year 2008-09, it is Rs.106.28 crrores. and for the year 2006-07 it was Rs.167.18 crores. I would like to know the reason as to why it is only Rs.8.53 crores for the year 2007-08.Has the revenue not been collected properly? Why it is less, I want to know.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : సార్, రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చినటువంటి క్రూర బహుమానం ఇది.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్‌కు వెళ్లండి. అవకాశం ఇస్తే ఇట్లా మిస్‌యూజ్ చేయవద్దు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : ఈ రోజు ఆర్టీసీ మీద చాలా అదనపు భారం పడుతోంది. కనీసం ఆర్టీసీ బస్సులకు సరఫరా చేసే డీజిల్‌పైన ఏమైనా సేల్స్ ట్యాక్స్ పూర్తిగా రద్దు చేస్తారా? పేద ప్రజలు ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, ప్రభుత్వానికి సంబంధించింది. అదేవిధంగా మిగతా రాష్ట్రాలతో పోల్చి చూసినట్లైతే, మన రాష్ట్రంలో సేల్స్‌ట్యాక్స్ ఎక్కువగా వుంది. కాబట్టి, ప్రభుత్వం ఢిల్లీలో రు. 44 వుంటే, ఇక్కడ లీటరు రు. 50గా వుంది. కాబట్టి, దాన్ని దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్రంలో హైదరాబాదు నగరంలో పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తారా?

(ఈ దశలో మైకు కట్ చేయబడింది)

శ్రీ ఈటెల రాజేందర్ : అధ్యక్షా, స్ట్రెయిట్‌గా ఇవాళ డీజిల్, పెట్రోలుతోటి అన్ని రంగాలు కూడా ఎఫెక్ట్ అవుతాయనే విషయం తమరికి తెలుసు. ఇవాళ ఎస్సెన్షియల్ కమాడిటీస్ మీద ఎంత ఇంపాక్ట్ వుంటుందో,

ట్రాన్స్‌పోర్ట్ మీద ఎంత వుంటుందనేది మీ అందరికీ తెలుసు. ఇవాళ ఇంత విపరీతంగా ధరలు పెరిగిపోయినాయి కాబట్టి ఈ డీజిల్, పెట్రోలు మీద వేసిన సేల్స్ ట్యాక్స్ తగ్గించడం ద్వారా కొంత ఏమన్నా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గేందుకు ఆస్కారం వుంది కాబట్టి ఆ ప్రయత్నమేమన్నా చేస్తారా అనేది ఒకటి. రెండవది, ఈ మధ్య కాలంలో కోనసీమ గ్యాస్ నిక్షేపాలు గురించి మనకందరికీ తెలుసు. ఇంత క్రైసిస్ వుంది కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పటికే కేంద్రానికి లేఖలు రాశారు కాబట్టి, ఇంత సీరియస్ క్రైసిస్‌లో నాకు తెలిసి మన లెక్కల ప్రకారంగా రు. 36 లక్షల కోట్ల నిల్వలు అని చెబుతున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గిస్తారా, గ్యాస్ నిక్షేపాల విషయంలో ప్రోగ్రెస్ రిపోర్టు వుందా, దాన్ని మన రాష్ట్రానికి ఎలొకేట్ చేసే అవకాశం వుందా?

(ఈ దశలో మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER : Again you are deviating from the subject.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, డీజిల్, పెట్రోలు ధరలు కేంద్ర ప్రభుత్వం పెంచినా కూడా అక్కడ వున్నటువంటి అవసరాలను బట్టి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అమ్మకం పన్ను తగ్గించి, డీజిల్, పెట్రోలు మీద కొంత రాయితీ ఇచ్చి, వాహన వినియోగదారులకు గాని, తరువాత వాహనాల మీద భారం పడటం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగే అవకాశం వుంది కాబట్టి ఆ రకంగా తగ్గించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసారు. మన ప్రభుత్వం ఎందుకు చేయల్లేదీ ? చేస్తే ఎంతవరకు చేసారనేది ఒకటి. రెండవది గ్యాస్ కనెక్షన్ల కోసం వేలమంది అప్లై చేసుకుని వున్నారు. తరువాత మన ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. వాళ్లకు ఇవ్వడం లేదు. గ్యాస్‌కు మాత్రం చాలా కొరత వుంది. ఆ గ్యాస్‌ను అందరికీ అందించడానికి కావాల్సిన చర్యలు ఏవిధంగా చేపడుతున్నారు?

MR. SPEAKER : Right. I think that's enough. క్రాస్ సెక్షన్ అంతా వచ్చింది. Next, one from Telugu Desam Party, either G. Muddukrishnama Naidu or D. Narendra Kumar. This is the last question we are taking.

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు) : స్పీకర్ సార్, మంత్రి గారి సమాధానంలో దాదాపు పెరిగిన ధరల వల్ల రాష్ట్రానికి వస్తున్న ఆదాయం రు. 550 కోట్లు పైబడి వుంది. అంటే పెరిగిన ధరల వల్ల రు. 500 కోట్ల భారం ప్రజల మీద పడింది. దీనివల్ల, దాదాపు మళ్లా ట్రాన్స్‌పోర్టు రంగం మీదకానివ్వండి, మిగతా రంగాల మీద కానివ్వండి రు. 3 వేల కోట్లు పైబడి క్యుములేటివ్ భారం పడుతూ వుంది. కాబట్టి, దీన్ని తగ్గిస్తారా? అంటే మంత్రి గారు స్పష్టమైన సమాధానం చెప్పలేదు. రెండవది మేము అడిగాం. విమాన ఇంధనంపై అమ్మకం పన్ను మినహాయించారా? అంటే లేదు అని చెప్పడం జరిగింది. దాన్ని మళ్లా సేల్స్ ట్యాక్స్ 4 శాతానికి తగ్గించాము అని చెప్పారు. ఈ ప్రభుత్వానికి విమానంలో ప్రయాణించే ప్రయాణికుల మీద వున్న ప్రేమ సామాన్యుల మీద లేదా? అమ్మకం పన్ను ఎందుకు తగ్గించారు? పెట్రోలు, డీజిల్ మీద కనీసం ..........

(ఈ దశలో మైకు కట్ చేయబడింది )

MR. SPEAKER : One minute. మినిస్టర్ గారూ... వేరే స్టేట్స్ సేల్స్‌ట్యాక్స్‌కి సంబంధించిన వివరాలు మీ దగ్గర వుంటే చెప్పండి. లేకపోతే, రాసి పంపించండి. రెండవది, మీరు ప్రైసెస్ ఏమన్నా తగ్గిస్తారా, లేదా అనేది ముఖ్యాంశం. ఈ ట్యాక్స్ పర్సంటేజ్ తగ్గిస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు ః సార్, వివరాలు మా దగ్గర వున్నాయి పంపిస్తాము.

మిస్టర్ స్పీకర్ ః సేల్స్ ట్యాక్స్ పర్సంటేజీ తగ్గిస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ జూపల్లి కృష్ణారావుః అధ్యక్షా, పెట్రోలుకు సంబంధించి గత ఐదు సంవత్సరాల కాలంలో పెంచినటువంటిది 20.01 శాతం. డీజిల్‌పైన గత ఐదు సంవత్సరాల కాలంలో పెంచినటువంటిది 38.75 శాతం. గతంలో 300 శాతం డీజిల్‌పైన పెంచడం జరిగింది. దానితో పోల్చుకుంటే, ఆనాడు 300 శాతం పెంచితే, ఈనాడు పెంచింది కేవలం 38.75 శాతం. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో 33 శాతం, కర్ణాటకలో పెట్రోలు 33 శాతం, తమిళనాడులో 30 శాతం. అదే డీజిల్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 22.25 శాతం, కర్ణాటకలో 25 శాతం, మహారాష్ట్రలో 23 శాతం, మధ్యప్రదేశ్‌లో 26 శాతం, మిగతా రాష్ట్రాలతో పోల్చినప్పుడు మన రాష్ట్రంలో పెంచినటువంటి పర్సంటేజి తక్కువగా వుంది. ఆ ప్రకారం ఆదాయం తక్కువగా వుంది. పెంచడం అనేది గతంతో పోల్చితే చాలా తక్కువ. 30 శాతం ఎక్కడ, 38 శాతం ఎక్కడ? అదేవిధంగా ఏవియేషన్ పెట్రోలు పైన మేమేదో 4 శాతం తగ్గించామని చెప్పారు. గతంలో 12 శాతం వున్నటువంటి దాన్ని 4 శాతానికి తగ్గించింది గత ప్రభుత్వమే. వాళ్లు కరెక్టుగా చేసారనే కేంద్ర ప్రభుత్వం కోరిక మేరకు అదే 4 శాతం పర్సంటేజ్ రేటును కంటిన్యూ చేసాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కోరిక మేరకు. ఏవియేషన్ పెట్రోలుపైన ట్యాక్స్ ఎగ్జెంప్షన్ లేదు. డీజిల్‌పైన, పెట్రోల్‌పైన మిగతా రంగాలకు ఏవిధంగా ఎగ్జెంప్షన్ వుందో, ఈ ఏవియేషన్ పెట్రోలు పైన ఎగ్జెంప్షన్ లేదనే కారణంగా గతంలో వున్నదాన్ని మేం మళ్లా కంటిన్యూ చేసాము. క్రొత్తగా పెంచిందేం లేదు. గ్యాస్‌పైన కూడా గతంలో లేనటువంటి సబ్సిడీని ఈనాడు కేంద్ర ప్రభుత్వం పెంచిన దానిని రాష్ట్ర ప్రభుత్వం అబ్జార్బ్ చేసుకుని, ఈ రోజుకు కూడా ప్రతి నెలకు రు. 15 కోట్ల రూపాయల సబ్సిడీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోంది. ట్యాక్స్‌లు చూసినా, రేట్లు పెంచింది చూసినా, పర్సంటేజ్ ట్యాక్స్‌లు పెంచింది చూసినా గతానికి ఇప్పటికీ చాలా తగ్గించడం జరిగింది. ఆ ప్రపోర్షన్‌లో పెంచలేదు.

ఉ. 9.10

ప్రభుత్వ ఆదాయం కూడా గతంలో కంటే పర్సెంటేజ్ చూసుకుంటే ఆ ప్రపోర్షన్‌లో పెరగలేదు.

మిస్టర్ స్పీకర్ః- ఇంకేమైనా తగ్గించే ఆలోచన వుందా?

శ్రీ జూపల్లి కృష్ణా రావు : పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించేటటువంటి విషయం పెట్రోలియం కంపెనీలను బట్టి, అంతర్జాతీయ మార్కెట్‌ను బట్టి ఉంటుంది.

**(టి.డి.పి సభ్యుల నుండి అంతరాయం)**

మిస్టర్ స్పీకర్ః- మీరు కూర్చోండి. మీ తరపున నేనే అడుగుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణా రావు ఃPresent World Economic system లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విపరీతమైన సబ్సిడీలు ఇస్తోంది.

మిస్టర్ స్పీకర్:- సదరన్ స్టేట్స్‌లో లీస్టు టాక్స్ ఆంధ్ర ప్రదేశ్‌లో వుందా లేదా? వుంటే ఇంకేమైనా తగ్గిస్తారా?

శ్రీ జూపల్లి కృష్ణా రావు : అధ్యక్షా, ప్రస్తుతం తగ్గించే ఆలోచన లేదు. ఒకవేళ అటువంటిది ఏమైనా వుంటే పరిశీలించి చెబుతాం.

**(అంతరాయం)**

MR.SPEAKER:-No clarifications. If You want to protest, I will give you an opportunity. Akbaruddin do you want to protest?

SRI AKBARUDDIN OWAISI;- Hon'ble Speaker Sir, Firstly, I protest because the reply given by the Hon'ble Minister was not specific. Your kind self has mentioned that the question is finished. That is the reason why, I am protesting sir. I had asked about the regular collections stating why was it less, but no reply was given. Next is very clear question, I had asked, what are the sales tax in other states and in our state. We never asked about what was the increase in other states and what was the increase in our state.

MR.SPEAKER:- He mentioned about the percentage.

SRI AKBARUDDIN OWAISI;-He mentioned about the percentage, but he never mentioned about what is the real sales tax in Maharastra and Andhra Pradesh and what are the real tax in Karnataka and Andhra Pradesh. He mentioned only about the increase.

MR.SPEAKER:- Not increase. He mentioned the percentage of tax which is being collected in that state, if there is any doubt you send it in writing to the Hon'ble Member.

SRI AKBARUDDIN OWAISI;-Because of increase in petrol prices and also sales tax in Andhra Pradesh, the essential commodities prices are increasing and touching the sky and the government is not serious on reducing the sales tax. In this regard, on behalf of my party, I lodge a strong protest and walk out from this House.

**(AIMIM PARTY MEMBERS STAGED A WALKOUT FROM THE HOUSE)**

MR.SPEAKER:-Mr.Kishan Reddy Garu. This is the problem, when I allow you then you will say protest. All of you want to protest, and you take half-an-hour on each question. If that is the case, how do we finish the business ?

శ్రీ జి. కిషన్ రెడ్డి: - అధ్యక్షా, ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి నేపథ్యంలో నేను ఈ రోజు మాట్లాడుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం "ఆమ్ ఆద్మీ'' అని ఎన్నికలలో ప్రచారం చేసుకుని, ఈ రోజు పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచింది. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 6,692 కోట్లు లాభం వస్తోంది. ఒక ప్రక్క ఇల్లు కాలి ఒకడు ఏడుస్తుంటే మీ ప్రభుత్వమేమో లాభం పొందుతున్నారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి బస్సుల మీద చార్జీలు తగ్గించాలని అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మీద పెట్రోల్, డీజిల్‌పైన వేస్తున్న అదనపు పన్ను సేల్స్ టాక్స్ ఏదైతే వుందో దాన్ని అవెంటనే ఉపసంహరించుకోవాలని నేను డిమాండ్ చేస్తూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాను.

**( శ్రీ జి. కిషన్ రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు )**

శ్రీ ఈటెల రాజేందర్: - అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితులలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి కాబట్టి సేల్స్ టాక్స్ అనేది పెట్రోల్, డీజిల్ మీద ఈ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనంతగా

దాదాపు 33 % highest in the country. ఉంది కాబట్టి దాన్ని తగ్గించమని ఈరోజు మేం డిమాండ్ చేస్తే దాన్ని తగ్గించనందుకు నిరసనగా;

రెండవది ప్రస్తుతం వ్యవసాయానికి మనం పెద్ద పీట వేస్తున్నాం. ఒకనాటి వ్యవసాయం వేరు, ఇవ్వాళ వ్యవసాయం వేరు. ఈ నాడు వ్యవసాయం చేయడానికి ట్రాక్టర్లు , వరికోత మిషన్లు, నాటు వేసే మిషన్లు మొదలైనవి వున్నాయి. అయినప్పటికీ రైతులు , పేద ప్రజలు నిత్యావసర వస్తువుల పెరుగుదల వల్ల చాలా యిబ్బందులు పడుతున్నారు. అందువల్ల దీనికి నిరసనగా తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున మేం వాకౌట్ చేస్తున్నాం.

**(తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )**

మిస్టర్ స్పీకర్ః - రంగారెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డిః - అధ్యక్షా, ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచినప్పటికీ ఈ రకంగా పెరగడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని దానివరకైనా మినహాయించినట్లైతే ప్రజలకు కొంత ఊరట జరుగుతుందని మేం కోరడం జరిగింది. మరి అది సాధ్యం కాదని చెప్పారు కాబట్టి దానికి నిరసనగా మేం వాకౌట్ చేస్తున్నాం.

**(సి.పి.ఐ.(యం) సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )**

శ్రీ జి.మల్లేష్(బెల్లంపల్లి)ః - అధ్యక్షా, ఒకవైపు నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటే మాదిరిగా తొమ్మిది సార్లు పెరగడం వల్ల తీవ్రమైన ఆందోళన ప్రజలలో వున్నది. రాష్ట్ర ప్రభుత్వం టాక్సెస్ తగ్గించి ఇది ఒక సబ్సిడీలాగా ప్రకటించి ప్రజలకు అండగా నిలబడవలసిన అవసరం వున్నదని మేం చెప్పినా వినలేదు కాబట్టి సి.పి.ఐ పార్టీ తరఫున మేం సభ నుండి వాకౌట్ చేస్తున్నాం.

**( సి.పి.ఐ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )**

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః - అధ్యక్షా, నేను మీ ద్వారా అడుగుదామనుకున్నాను కాని మీరు అవకాశం ఇవ్వలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో 33%, మహారాష్ట్రలో........

MR.SPEAKER:- I think I have given you an opportunity to protest. Confine yourself to protest. It should be less than two minutes.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః -అధ్యక్షా, రెండు నిమిషాలని రూల్స్‌లో వుందా?

మిస్టర్ స్పీకర్ః- అసలు రూల్స్‌లో ప్రొటెస్ట్ లేదు. క్వశ్చన్ అవర్‌లో ప్రొటెస్ట్ లేదు, వాకౌట్ లేదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః -అధ్యక్షా, మేం సబ్జెక్టు కూడా క్షుణ్ణంగా డిస్కస్ చేయలేక పోయాం. ఈ హౌజ్ వుండేది ప్రజా సమస్యలపైన చర్చించడానికి. ప్రజా సమస్యలపైన చర్చించకుండా వెళ్లిపోవడమనేది కూడా కరెక్టు కాదు.

మిస్టర్ స్పీకర్ః- బడ్జెట్ వస్తోంది. బడ్జెట్‌లో మాట్లాడండి. We do not have time ..... Please finish it.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః- పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో 33% వుందంటే it is highest in Andhra Pradesh. పెట్రోల్ చార్జెస్ అయితే భారత దేశంలో హైదరాబాదులో highest rates వున్నాయి. ఆ విధంగా ఈ రోజు పెట్రోల్‌పై రూ.12.06 పైసలు పెంచారు. డీజిల్‌పైన రూ.11.56 పైసలు ఈ కేంద్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత అయిదు సంవత్సరాలలో పెంచారు. వెస్ట్ బెంగాల్‌లో 25% పెట్రోల్ పెరుగుదల వుంటే అది 20% కి తగ్గించారు. డీజిల్ ధర 17% వుంటే దాన్ని 12.5% చేశారు. చాలా రాష్ట్రాలు ఈ విధంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోయినప్పుడు తగ్గించారు. మేం ముఖ్యమంత్రి గారిని ఈ ప్రభుత్వాన్ని కోరిందేమిటంటే ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలన్నీ పెరిగిపోయాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వల్ల నిత్యావసర వస్తువులపైన అదనంగా భారం పడింది. అంతే కాకుండా వ్యవసాయం పైన కూడా భారం పడుతోంది. విమానాలకు ఇచ్చే ఫ్యూయల్‌పైన ధరలు తగ్గాయి. నేను ముఖ్యమంత్రిగారిని అడిగేదేమిటంటే అదే తగ్గింపు రేటు ఆర్.టి.సి బస్సులకు ఇవ్వవచ్చును . ఆర్.టి.సి బస్సుల మీద లేని ప్రేమ విమానాల మీద మాత్రం ఎందుకు ఈ ప్రభుత్వానికి ఎక్కువ వున్నది? విమానాలలో ప్రయాణం చేసేవారు పది రూపాయలు ఎక్కువ పెట్టుకోవాలన్నా పెట్టుకోగల్గుతారు. ఆ విధంగా కాకుండా ఆర్.టి.సిని ప్రొటెక్ట్ చేయకుండా పేదవాళ్ల రవాణా సౌకర్యాన్ని దెబ్బ తీసే విధంగా, కోటీశ్వరులకు అండగా వుంటూ ఈ రోజు ప్రభుత్వం ప్రయత్నం చేసే పరిస్థితి వస్తుంది. ధరలు ఒక ప్రక్క బాగా పెరిగిపోయాయి. పెరిగిన ధరల విషయంలో ప్రభుత్వానికి కొంచమైనా కనికరం వుంటే కనీసం ఆల్ ఇండియా లెవల్ కంటే మన రేట్లు తగ్గించగల్గితే కొంతవరకైనా రిలీఫ్ వస్తుంది. దయచేసి ముఖ్యమంత్రిగారు ఇప్పటికైనా మేం వాకౌట్ చేయం . మీరేమైనా ధరలు తగ్గిస్తామంటే మేం వింటాం. మీరు తగ్గించమంటే మాత్రం వాకౌట్ చేయాల్సి వస్తుంది. ముఖ్యమంత్రిగారు కనీసం సమాధానం కూడా చెప్పలేకపోతున్నారు. ఇది అన్యాయం. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి, రవాణా సౌకర్యాలు పెరుగుతున్నాయి అందువల్ల పేదవారికి, రైతులకు చాలా ఇబ్బందులు వస్తున్నాయి. మేం ముఖ్యమంత్రిగారిని రిక్వెస్ట్ చేశాం కాని ఆయన దగ్గర నుండి స్పందన లేదు కాబట్టి ప్రభుత్వ చర్యకు నిరసనగా తెలుగుదేశం పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాం.

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)**

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

ఉ. 9.20

మిస్టర్ స్పీకర్: మీరు ముందే అడగాలమ్మ. మెయిన్ అపోజిషన్ ప్రొటెస్ట్ చేసినప్పుడే ముందుగానే, మీకు కావాలంటే ప్రొటెస్ట్ కావాలని అడగాలి. This time I will allow you. But next time I will not allow you. ప్రజారాజ్యం పార్టీ తరఫున శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి గారు మాట్లాడండి.

శ్రీమతి భూమా శోభా నాగిరెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో డీజిల్ మరియు పెట్రోల్ ధరలు విపరీతంగా పెరగడం వల్ల, దాని ప్రభావం నిత్యావసర వస్తువుల మీద పడి పేద ప్రజలకు చా లా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు కల్గుతున్నాయి. ప్రభుత్వం డీజిల్ మరియు పెట్రోల్ ధరలు తగ్గించనందుకు ప్రజారాజ్యం పార్టీ తరుపున నేను ప్రభుత్వానికి నిరసన తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు మాట్లాడండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, డీజిల్‌కు సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 22.25 శాతం వుంటే, కర్ణాటక రాష్ట్రంలో 25 శాతం, మహారాష్ట్రలో 23 శాతం, గుజరాత్ రాష్ట్రంలో 24 శాతం, మధ్య ప్రదేశ్ రాష్ట్రంలో 26 శాతం అట్లాగే కేరళ రాష్ట్రంలో 24.94 శాతం వుంది. అంటే దేశంలోని మిగితా రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో డీజల్ పైన ట్యాక్స్ చాలా తక్కువగా వుంది. ఇదే కాకుండా గ్యాస్‌కు సంబంధించి కూడా, గత ఐదు సంవత్సరా లలో పెరిగినటువంటి రేటు గ్యాస్ సిలెండర్ ఒక్కింటికి కేవలం రూ.38/-లు మాత్రమే. ఈ గ్యాస్‌కు సంబంధించి కూడా, 12.52 శాతం సేల్స్ ట్యాక్స్ వుంటే దాన్ని 4 శాతానికి తగ్గించడం జరిగింది. దీని మూలంగా రెవిన్యూ లాస్ అనేది జరిగింది.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు కంక్లూడ్ చేయండి.

శ్రీ జూపల్లి కృష్ణారావు: అధ్యక్షా, అట్లాగే పెట్రోల్ మరియు డీజల్‌కు సంబంధించి కూడా, 2008, డిసెంబర్ 6వ తేదిన లీటర్ ఒక్కింటికి రూ.5.55 పైసల చొప్పున రేటు పెట్రోల్ పైన తగ్గించడం జరిగింది. అట్లాగే డీజల్ లీటర్ ఒక్కింటికి రూ.2.18 పైసల చొప్పున తగ్గించడం జరిగింది. 29.01.2009వ తేదిన కూడా పెట్రోల్‌పై లీటర్ ఒక్కింటికి రూ. 5.55 పైసలు, డీజల్ లీటర్ ఒక్కింటికి రూ. 2.18 పైసల ప్రకారం తగ్గించడం జరిగింది. దీని వల్ల ప్రభుత్వానికి వచ్చినటువంటి ఆదాయంలో తగ్గినటువంటిది 6.2.2008 వ తేది నుండి 31.03.2009 వరకు రూ. 91.74 కోట్లు రెవిన్యూ నష్టం కూడా జరిగింది.

మిస్టర్ స్పీకర్: ముఖ్యమంత్రి గారు మాట్లాడండి.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, దురదృష్టం అధ్యక్షా, మరి ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుడైతే ఆర్. టి.సి. బస్సులను గురించి కూడా మాట్లాడుతాడు. నిజంగా ఆర్.టి.సి. అదృష్టం మరియు రాష్ట్ర ప్రజల అదృష్టం రెండు బాగుండబట్టే 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.

(సభలో అధికార పక్షం వైపు నుండి చప్పట్లు వినిపించాయి)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: లేకపోతే, ఈపాటికి ఆర్.టి.సి.లోని బస్సులకు వుండే టైర్లు, ట్యూబ్‌లను కూడా అమ్ముకునేవారు.

(సభలో అధికార పక్షం వైపు నుండి చప్పట్లు వినిపించాయి)

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ఏమి మిగిలి వుండేది కాదు. అధ్యక్షా, ఆర్.టి.సి.లో పనిచేసేటటువంటి లక్షా ఇరవై వేల మంది కార్మికులు ఈపాటికి రొడ్డున పడి వుందురు. ఆరోజుల్లో వున్న ఆర్.టి.సి. పరిస్థితి ఏమిటో

తమరికి తెలిసిందే. సంవత్సరానికి రెండు వందల కోట్ల రూపాయలు, నాలుగు వందల కోట్ల రూపాయల మేర నష్టాలు వస్తుంటే, మేము అధికారం చేపట్టిన తరువాత ఆర్.టి.సి.కి సంబంధించిన ట్యాక్సేషన్ తగ్గించి, అంతకు ముందు ఆర్.టి.సి. వాళ్లు ప్రభుత్వానికి కడుతున్నటువంటి ట్యాక్స్‌ను సంవత్సరానికి దాదాపు రూ.450.00 కోట్లు వుంటే అందులో 2/3 వంతు మేర ట్యాక్స్‌ను తగ్గించి, ఈరోజు ఆర్.టి.సి. నిలబడేటట్టు చేశాం. ఆయన గారి ఆలోచనలన్నీ ఎట్లా వుంటాయంటే, ఏదో ఒక విధంగా ప్రభుత్వం ప్రజోపయోగకరమైన పనులు చేయ కుండా చతికిల పడిపోతే సంతోషిస్తాడు. ఆఖరికి రాష్ట్రంలో వర్షాలు కురియకపోతే కూడా సంతోషించేవాడు ప్రతి పక్ష పార్టీ నాయకుడు.

(సభలో అధికార పక్షం వైపు నుండి చప్పట్లు వినిపించాయి)

అధ్యక్షా, విమానాలకు పన్ను తగ్గించారని చెప్పి ఆయన గారు బాధపడతాడు. శంషాబాద్ అంతర్జా తీయ విమానాశ్రయాన్ని నేనే కట్టానని పదే, పదే అంటాడు ఆయన. ఆయన కట్టిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మూతపడే పరిస్థితి వుంటే, మన రాష్ట్రంలో ట్యాక్స్ ఎక్కువగా వుండి, మిగిలిన రాష్ట్రాల్లో తక్కు వగా వుంటే, విమానాలు మిగిలిన రాష్ట్రాల్లోనే ఇంధనం రీ ఫ్యూయలింగ్ (Re-fueling) చేసుకుని వస్తుంటే, ఇక్కడ సేల్స్ బాగా తగ్గిపోతుంటే, అసలు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి విమానాల రాకపోకలే తగ్గిపోయే పరిస్థితి వుంటే, తప్పని సరైన పరిస్థితుల్లో ఏవియేషన్ ఫ్యూయల్‌కు సంబంధించిన ట్యాక్సేషన్‌ను తగ్గించాం. దాని వల్ల విమానాశ్రయానికి బోలెడన్నీ విమానాల రాకపోకలు పెరిగినాయి. అందువల్ల ఎయిర్‌పోర్ట్ సస్టెయిన్ అవుతోంది. టోటల్‌గా విమానాశ్రయానికి చాలా, చాలా రకాలైన ఇన్ డైరెక్ట్ హెల్ప్ ఎక్కువగా వుంటుంది. టూరిజం పెరుగుతుంది. ట్యాక్సేషన్ పెరుగుతుంది. ఓవర్ ఆల్‌గా ఫ్యూయల్ కంజమ్షన్ కూడా పెరుగుతుంది. లేకపోతే మన రాష్ట్రంలో ఫ్యూయల్ కంజమ్షన్ తగ్గి దేశంలోని మిగితా రాష్ట్రాల్లో ఫ్యూయల్ కంజ మ్షన్ పెరిగితే, మనం 12 శాతం లెక్క వేసుకుంటే కూడా, మన రాష్ట్రంలో ఫ్యూయల్‌వాడే వారు అసలే లేకపోతే కూడా ట్యాక్స్ ఏమి పెరగదు. కాబట్టి, ఆ విధమైన ఆలోచన చేశామే తప్ప ఆర్.టి.సి. మీద ప్రభుత్వానికి ప్రేమ లేదు, విమానాల మీద మీకు ప్రేమ వుంది అని ఆయన చెబుతున్నాడు. ఆర్.టి.సి. మీద ఆయనకు ప్రేమ వుందా లేక I mean, నాకు ప్రేమ వుందా అనే విషయాన్ని ఆర్.టి.సి. సంస్థలో పనిచేసే కార్మిక మరియు సిబ్బందిని అడిగితే చెబుతారు.

(సభలో అధికార పక్షం వైపు నుండి చప్పట్లు వినిపించాయి)

అధ్యక్షా, ఇప్పుడు కూడా సంబంధిత మంత్రి గారు చాలా క్లియర్‌గా సభలో చెప్పాడు. Diesel పైన Lowest taxation ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వుంది. అంతకంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది? మేము బాగా రెస్పా న్సిబుల్ గవర్నమెంట్ అని చెప్పి అనడానికి ఎన్నో రకాలైన ఉదాహరణలున్నాయి. గ్యాస్‌ను ఎవరు వినియోగిస్తా రు? దాదాపు కోటి మంది మహిళలు వాడుతారు. దానిపైన ఏ కొంచెం పన్ను పెరిగినా కూడా, ఏ కొంచెం రేటు పెరిగినా కూడా అందరు బాధ పడుతారు. అటువంటి పరిస్థితుల్లో గ్యాస్ పై వున్న 12 శాతం పన్నును 4 శాతా నికి తగ్గించాం. ఇది మహిళల పట్ల ప్రభుత్వానికి వున్న ప్రేమకు ఉదాహరణ అవునా కాదా? తప్పని సరైన పరిస్థి తుల్లో కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయంగా వచ్చే ప్రైస్‌ను బట్టి, పెంచాల్సి వచ్చి, ఒక్కొక్క గ్యాస్ సిలెండర్‌పై రూ.50/-లు కేంద్ర ప్రభుత్వం పెంచితే, ఆ పెంచిన మొత్తానికి మొత్తం రాష్ట్ర ప్రభుత్వం ఆబ్‌జార్బ్ చేసుకుంది.

(సభలో అధికార పక్షం వైపు నుండి చప్పట్లు వినిపించాయి)

I think, భారత దేశంలో  the only State which has observed the entire hike in the Gas. ఇంతకంటే మేము ఏమి చేస్తాం? Ultimateగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఆదాయం  అక్కడో, ఇక్కడో వస్తేనే కదా, రాష్ట్ర ప్రభుత్వ ప్రజోపయోగ పథకాలైనటువంటి  రాజీవ్ ఆరోగ్య శ్రీ లాంటి పథకాన్ని అమలు చేసేది. లేకపోతే, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్‌లు ఇచ్చేది. పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్లు, స్కాలర్‌షిప్పులు ఇచ్చేది. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చేది లేకపోతే  ఇరిగేషన్ ప్రాజెక్టులు కట్టేది, ఇవన్నీ ప్రభుత్వం ఎక్కడి నుండి చేస్తుంది?  ఆయన గారు అధికారం కోసమై  ఎటువంటి గడ్డి కరవడా నికైనా సిద్ధ పడ్డాడు కదా. ఆల్ ఫ్రీ వాగ్దానాలు చేశాడు కదా. ఏదంటే అది ఫ్రీ అని చెప్పి ఎన్నికల్లో చెప్పాడు. ఇంటింటికి నెలకు రెండు వేల రూపాయల చొప్పున రాష్ట్రంలో  రెండు కోట్ల కుటుంబాలకు నగదు పంపిస్తానని చెప్పాడు. కలర్ టి.వి. ప్రతి పేద వారి ఇంటికి పంపిణి చేస్తానని చెప్పాడు. బియ్యం ఫ్రీ అన్నాడు. ఏ.టి. యమ్.కార్డు చూపించాడు. ఎన్నో రకాలుగా వాగ్దానాలు చేశాడు.   ఆయన బాధ అంతా ఏమిటంటే, He is a frustrated  man. నేను ఇన్ని రకాలుగా ప్రజలకు అబద్ధాలు చెప్పినా, ప్రజలకు ఇన్ని రకాలుగా  మోసపూరిత వాగ్ధానాలు చేసినా, ప్రజలు నమ్మలేదే. ఏ వాగ్ధానాలు చేయకపోయినా, ప్రజలు కాంగ్రేస్ పార్టీకి ఓట్లు వేసారని ఆయన విపరీతమైన frustrationలో వున్నాడు.   ఆయనకు దిక్కు తెలియడం లేదు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిష న్లది తప్పని అంటాడు. లేదు ప్రజలదే తప్పని అంటాడు. ప్రజలు నాకు ఓట్లు వేయకుండా తప్పు చేశారని అంటాడు. 2004వ సంవత్సరంలో కూడా ఇట్లాగే ఆయన అనుకున్నారు. ఇంకో విషయం  శ్రీ ఐ.వి. సుబ్బా రావు గారు రాష్ట్రంలో  ఎలెక్షన్స్‌ను బాగా నిర్వహించారని ఎలెక్షన్స్ వరకు బాగా  చెప్పాడు. తీరా ఎలెక్షన్స్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఈ.వి.యం.లు సరిగ్గా పనిచేయలేదని అంటాడు. ఈ.వి.యం.లు ఎవరి ఆధ్వర్యంలో పనిచే శాయి అధ్యక్షా. శ్రీ ఐ.వి. సుబ్బా రావు గారి ఆధ్వర్యంలోనే కదా.  ఒకవేళ ఈ.వి.యం.లను manipulate చేసి వుంటే, శ్రీ సుబ్బా రావు గారే manipulate చేసి వుండాలి కదా. ఒకవేళ సుబ్బారావు గారిని మేమో, ఇంకొకరో ఇన్‌ఫ్లూయన్స్ చేసి వుంటామని అనుకుందాం. కానీ, ఇప్పుడు ఆపరేషన్ అయితే సుబ్బారావు గారే చేసి వుండాలి కదా. మరి,  సుబ్బారావు సక్రమంగా ఈ.వి.యం.లను బాగానే   మ్యానేజ్ చేశాడా, లేదా?  అధ్యక్షా , పాపం అతని frustration చూస్తుంటే, I only take pity for him.  మేమంతా ఒక్కటి మనవి చేస్తున్నాం. ఇవాళ రాష్ట్ర ప్రజలందరూ కూడా గడచిన ఐదు సంవత్సరాల కాంగ్రేస్ పార్టీ పరిపాలన చూసి, వీరికి పేదవర్గాల  పట్ల ప్రేమ వుంది, కంపాషన్ వుంది, దయా గుణం వుంది, తప్పని సరిగా ఏదైనా మాట చెబితే మాట నిలబెట్టుకుంటు న్నారని మరొకసారి అధికారాన్ని కట్టబెట్టారు.

ఉ.9.30

నేను ఒకటే మనవిచేస్తున్నాను.  ఇవాళ రాష్ట్ర ప్రజలందరు కూడా గడచిన 5 సంవత్సరాలలో కాంగ్రేస్ పార్టీ పరిపాలన చూసి వీళ్లకి  పేద వర్గాలపైన ప్రేమ, కంపేషన్, దయాగుణం వుంది. తప్పనిసరిగా ఏదైనా మాట చెబితే ఆ మాట నిలబెట్టుకుంటున్నారు. అన్నీ రకాలుగా మంచి పరిపాలన ఇస్తున్నారు. కొత్త కొత్త కార్యక్రమాలు చాలా చాలా చేశారు.  108, 104,  రాజీవ్ ఆరోగ్యశ్రీ లాంటివి భారత దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లోనే చేశారు.  ఇటువంటి కార్యక్రమాలు ఇంకా కంటిన్యూ చేయండి, పావలా వడ్డీ లాంటి కార్యక్రమాలు కంటిన్యూ చేయండి. మనిషికి 4 కెజిలు ఇచ్చే బియ్యాన్ని 6 కెజిలు చేస్తామని చెప్పినారు. ఇటువంటి చాలా ముఖ్యమైన వాగ్దానాలు,  క్రిడిబిలిటీ వున్న వాగ్దానాలు చేసినారు. రైతులకు సంబంధించి 7 గంటల కరెంటును 9 గంటలు చేస్తామన్నారు.  ఇటువంటి పేదవాక్కు మంచి పరిపాలన ఇచ్చారు. ఇంకా మంచి పరిపాలన ఇవ్వండని కాంగ్రేస్ పార్టీకి ఓటు వేస్తే, ఆయన అనుకుంటారు ప్రజలదే తప్పు లేకపోతే ఇవిఎంలది

తప్పు అని అనుకుంటాడు. ఇటువంటి ఆలోచనల నుంచి బయట పడి, నీ మైండ్ సెట్ మార్చుకో చంద్రబాబు, ఆ మటుకే అని మనవిచేస్తున్నాను.

## విద్యార్థులకు ఫీజులను తిరిగి చెల్లించుట

ప్రశ్న నెం.12(164)

సర్వశ్రీ జి.వెంకట రమణారెడ్డి(భూపాలపల్లె), జి. కిషన్‌రెడ్డి, ఇ. లక్ష్మీనారాయణ(నిజామాబాద్ అర్బన్) – గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని వివిధ ప్రయివేటు కళాశాలలలో చదువుతున్న విద్యార్థులకు ఫీజు తిరిగి ఇవ్వడాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, 2008-09 విద్యా సంవత్సరంలో ఎంతమంది విద్యార్థులు లబ్ధిపొందారు ;

ఇ) 2009-10 విద్యా సంవత్సరానికి ఫీజును తిరిగి ఇచ్చే సదుపాయాన్ని వినియోగించుకోనున్న విద్యార్థులు ఎంత మంది;

ఈ) ఫీజును తిరిగి ఇవ్వడం కోసం 2009-10 సంవత్సరానికి కేటాయించిన మొత్తం ఎంత?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ ఎం .ముఖేశ్‌గౌడ్ ):**

అ) అవునండీ.

ఆ) 9,51,882 మంది విద్యార్థులు లబ్ధిపొందారు.

ఇ) రాష్ట్రంలోని ప్రైవేటు, ప్రభుత్వ కళాశాలలు/ విశ్వవిద్యాలయ కళాశాలలో దాదాపు 11,42,250 మంది విద్యార్థులు ఫీజును తిరిగిపొందవచ్చును.

ఈ ) రూ.51,140.00 లక్షల మొత్తాన్ని కేటాయించడమయింది.

శ్రీ జి.వెంకట రమణారెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులందరిని చదివించాలని ఒక మంచి సంకల్పంతో పథకం ప్రవేశపెట్టిన తరువాత దాదాపు లక్షలాదిమంది విద్యార్థులు ఇంజనీరింగ్, డాక్టరు, ఎంబిఎ, ఎంసిఎ లాంటి కోర్సులు చదువుకోడానికి ఉపయోగపడుతున్నది. ఈ పథకం రావడంవల్ల చాలామంది పేద విద్యార్థులకు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఒక తండ్రి కంటే ఎక్కువగా చూసుకొనే పరిస్థితి వచ్చింది. విద్యార్థి ఫీజు కట్టుకోవాలంటే విద్యాసంవత్సరం ఆరంభంలో ఎకరం భూమి అమ్ముకోవాలి లేకపోతే అప్పులు కోసం తిరిగే పరిస్థితి వుండేది గతంలో . ఈ యొక్క కళాశాలల యాజమాన్యాలు కొంతమంది మాకు ఫీజు కొద్దిగా ఆలశ్యం అవుతుంది, మీరు కట్టాలని అక్కడక్కడ అడుగుతున్నట్టు మా దృష్టికి వచ్చింది. మీ ద్వారా ప్రయివేటు యాజమాన్యాలకు ఒక డైరక్షన్ ఇవ్వాలని, ఎవరికైతే ఈ పథకంలో ప్రభుత్వం చెల్లిస్తున్నదో వాళ్లను ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని మీ ద్వారా కోరుతున్నాను. ఇంటర్‌మీడియట్ చదువుకొనే విద్యార్థులకు ప్రభుత్వం చాలామందికి కొన్ని కార్పొరేటు కళాశాలల్లో వసతి కల్పిస్తున్నది. దానిని ఇంకా పెంచితే బాగుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎం .ముఖేశ్‌గౌడ్: అధ్యక్షా, 2008-09 సంవత్సరానికి 9,51,882 మంది విద్యార్థులకు రియంబర్సుమెంటు కాని స్కాలర్‌షిప్పు కాని ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం 2009-10 సంవత్సరంలో లెక్కింపు 11 లక్షలకు మించి పోయే అవకాశాలు వున్నాయి. తప్పకుండా ప్రతి ఒక్కరికి కూడా రిఎంబర్సుమెంటు స్కాలర్‌షిప్పు ఇచ్చే ఏర్పాటు చేస్తాము. కొన్ని ప్రయివేటు కళాశాలల మీద సభ్యులు కంప్లైంటు చేశారు. కొన్ని ఆన్‌లైన్ పద్ధతిలో ఇప్పటివరకు 95 శాతం వరకు మేము పూర్తి చేయడం జరిగింది. ఒక్క 5 శాతం విద్యార్థులకు బ్యాంకుల్లో ఎకౌంట్సు లేకపోవడం వల్ల 30 వేల మంది విద్యార్థులకు ఇవ్వలేకపోయినాము. మేము ఆఫీసర్లను అక్కడ పెట్టినాము విద్యార్థులకు బ్యాంకులలో ఎకౌంటు ఇప్పిస్తాము, తప్పకుండా వాళ్లకి కూడా వచ్చే నెల 10 తారీఖు లోపల ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

## రాజమండ్రిలోని పేపరు మిల్లు నుండి వెలుపడే కాలుష్యం

ప్రశ్న నెం.13(71)

శ్రీ ఆర్.సూర్యప్రకాశరావు(రాజమండ్రి) - గౌరవనీయులైన అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) రాజమండ్రిలోని పేపర్ మిల్లు యజమాన్యం ఇటీవల విస్తృతమైన పనులను చేపట్టిన విషయం వాస్తవమేనా;

ఆ) భారీ యంత్రాల నుండి వచ్చే శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి, పారిశ్రామిక వ్యర్థాలతో కాలుష్యం కాకుండా గోదావరి జలాలను కాపాడడానికి పేపర్ మిల్లు యాజమాన్యం ఎటువంటి చర్యలు ప్రారంభించలేదన్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**అటవీ, పర్యావరణ శాఖ మంత్రి (డా.పి. రామచంద్రారెడ్డి):**

అ) అవునండీ, రాజమండ్రీలోని ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లులు ఇటీవల తన మిల్లును 285 టిపిడి పేపరు నుండి 330 టిపిడి పేపరుకు, 2001 టిపిడి మర్కెట్ గుజ్జుకు విస్తరణను చేపట్టింది.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు: అధ్యక్షా, ఈ జటిలమైన సమస్యను మంత్రిగారు చాలా లైట్‌గా తీసుకొని దీనికి లేదండి, ఉత్పన్నం కాదని చెప్పడం, మరీ అక్కడ పరిశ్రమలు స్థాపనకు కాని వాటి విస్తరణకు కాని మేము వ్యతిరేకం కాదు. 1920లో స్థాపించిన ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లుని రాజమండ్రి ప్రజలందరు చాలా ఆప్యాయంగా పిలుచుకొనే వారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి

మిస్టర్ స్పీకర్: పేర్లు ఎవాయిడ్ చేయండి, సంవత్సరాలు చెప్పండి.

శ్రీ ఆర్. సూర్యప్రకాశరావు: అధ్యక్షా,రాష్ట్రంలో వున్న స్పిన్నింగ్ మిల్సు, చెక్కర ఫ్యాక్టరీస్ అమ్ము కున్నట్లుగానే 49 శాతం షేర్లు వున్న 700 కోట్ల రూపాయలు విలువగల్గిన ఈ పేపరు మిల్లును 50 కోట్ల రూపాయలకు అమ్మడం జరిగింది. ప్రభుత్వ అజమాయిషీ పూర్తిగా పోయింది. లాభాలబాటలో వున్న ఈ పేపరు మిల్లు మీద ప్రభుత్వానికి అజమాయిషీ ఉండేది. వారు నీతి నిజాయితీ గురించి చెబుతారు. మొత్తం రాష్ట్రంలో వున్న ఆస్తులు, చెక్కర ఫ్యాక్టరీలు, స్పినింగ్ మిల్సు అమ్ముకున్నట్లుగానే దీనిని అమ్మడం జరిగింది. దీనివల్ల ప్రభుత్వ అజమాయిషీ పోయింది.

(అంతరాయం)

గతంలో నగరబాటకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు రాజీవ్‌గృహకల్పకు సంబందించి వేల సంఖ్యలో ఇళ్లకు శంఖుస్థాపన చేసినప్పుడు అక్కడి వాయు కాలుష్యం విషయంలో వెంటనే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాని అదే ఫ్యాక్టరీకి మళ్లీ ఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు కూడా దీనికి ఇంకా ఎక్కువ అనుమతులు ఇస్తున్నారు. ఇంచుమించుగా600 కోట్ల రూపాయలతో తదుపరి అనుమతులు ఎక్కువ సంఖ్యలో ఇవ్వడం జరిగింది. దీని వల్ల మాకు ఇబ్బందులే కాకుండా ఎక్స్‌ప్యాన్షన్ చేసి ఇంకా అక్కడ పెద్ద వాయు కాలుష్యంలో అన్ని పెరగడానికి దోహదపడే పరిస్థితులు అక్కడ ఏర్పడ్డాయి. ఇవాళ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏవిధంగా పనిచేస్తుందో ఒకసారి పరిశీలించడం ద్వారా అర్ధం అవుతుంది.

ఉ.9.40

అధ్యక్షా, అలాగే పేపర్ మిల్లుకు సంబంధించి ఈవేళ ఇతర మిల్లుల నుంచి కూడా గోదావరి నదిలో డైరెక్ట్‌గా ఏ విధమైన ఎఫ్లుయెన్స్ ట్రిటిమెంట్ లేకుండా గోదావరి నదిలో లక్షలాది గ్యాలన్‌ల నీరు కలుపడం వల్ల ఎటువంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయి? రాజమండ్రిలో వున్నటువంటి ప్రజలు వాతావరణంలో కలుస్తున్నటువంటి శబ్ద వాయు కాలుష్యం వల్ల అనేకరకాలైన వ్యాధులకు గురవుతున్నారు. రాజమండ్రిలో ఆస్పత్రి బాగా అభివృద్ధి చెందుతున్నది. దానికి కారణమేమిటంటే ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు. నది నుంచి వస్తున్నటువంటి వ్యర్థ పదార్థాలను, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలి.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిః అధ్యక్షా, ఈ పరిశ్రమకు గత రెండు సంవత్సరాల క్రితం ఎఫ్లుయెన్స్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పూర్తి చేయడం జరిగింది. 472 కోట్ల రూపాయలు ఖర్చు చేసి పూర్తి చేయడం జరిగింది. Affulent Plant ఏర్పాటు చేయడానికే 175 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. శుద్ధి చేసిన వ్యర్థ జలాల తొలగింపు విధానానికి నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అని చెప్పి నాగపూర్ వారి సాంకేతిక పరిజ్ఞానంతో మూడు అడుగుల నుంచి నాలుగు అడుగుల వ్యాసం కలిగిన ఒక పైప్‌లైన్ ఆరు కిలోమీటర్ల దూరం వేసి అక్కడి నుంచి ప్రభుత్వం ఈ పరిశ్రమకు ఎలాట్ చేసిన 625 ఎకరాలలో ఈ నీటిని నిల్వ చేయడం జరుగుతుంది. వరదల సమయంలో నిల్వ చేసిన వ్యర్థాలతో నది జలాలు కలిసిపోతున్నాయి. రుతుపవనాలకు ముందు గట్లు ఏర్పాట్లు చేసుకున్నది ఈ పరిశ్రమ 625 ఎకరాలలో శుద్ధి చేసిన జలాలను నిల్వచేయడం జరుగుతున్నది. శబ్ద కాలుష్యం విషయానికి వస్తే ఈ పరిశ్రమ పూర్తి అయిన తర్వాత ట్రయల్ రన్ చేసినప్పుడు రెండు, మూడు నిమిషాలు పెద్దగా శబ్దం రావడం జరిగింది. ఈ విధంగా రోజుకు మూడుసార్లు వారం రోజులు ఈ ట్రయల్ రన్ వేయడం జరిగింది. సోడా రికవరీ బాయిలర్ గాని, 20 జూలై, 2009వ సంవత్సరంలో పరీక్షలు చేస్తే సగటు ధ్వని స్థాయి 96.62 డెసిబుల్స్ గాను, బొగ్గుతో మండే బాయిలర్‌ను పరీక్ష చేసిన తర్వాత 22.10.2008న సగటు ధ్వని 96.76 డెసిబుల్స్ గాను నమోదు కాబడ్డాయి.

స్టాండర్డ్ స్థాయి 75 డెసిబుల్స్ వుండగా ప్రస్తుతం ధ్వని స్థాయి 55 డెసిబుల్స్‌గా వున్నది. అదేవిధంగా గతంలో ఇది బ్యాచ్‌లు బ్యాచ్‌లుగా ప్రొడక్ట్ చేసే వారు ఆ బ్యాచ్ డిజైన్‌ను ఇప్పుడు కంటిన్యూగా డైజెస్టర్‌ను వాడుతున్నారు. అందువల్ల లీకేజీలు ఏ మాత్రం కావడం లేదు. అందువల్ల ఈ వాసన సమస్య కూడా చాలా వరకు తగ్గిపోయింది. ఈ పరిశ్రమ వాసనను నియంత్రించడానికి తగిన పరికరాలను ఏర్పాటు చేసింది.

మిస్టర్ స్పీకర్ః వేరే ఇండస్ట్రీస్ కూడా పొల్యూట్ చేస్తున్నాయంట వాటి సంగతి కూడా మీరు చూడండి.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిః అధ్యక్షా, డైజెస్టర్ కుకింగ్ విధానం నుండి కొన్ని వాయువులు తప్పించుకొని పోయి రాజమండ్రి పట్టణంలో వాసన సమస్యను కలుగజేస్తున్నాయి. ముఖ్యంగా శీతకాలంలో ఆకాశం మేఘావృతమైన రోజులలోను ఈ వాయువుల వ్యాప్తి తక్కువగా వుండడం వల్ల వాసన సమస్య ఎక్కువగా తల్లెత్తున్నది. మిగతా పరిశ్రమల గురించి కూడా శాసన సభ్యులు అడగడం జరిగింది. 2007వ సంవత్సరంలో ఒక నిపుణుల కమిటీని అపాయింట్ చేసి ఇరిగేషన్ అండ్ సిఐడి వారు ఏపిఐఐసి ప్రత్యేకంగా ఒక కాలువను రాజమండ్రి నుంచి ఇపాడ్ వరకు తీసుకోవడానికి కాలువ ఆధునీకరణ మరియు కృష్ణా, గోదావరి పీఠ భూములలో మురికి నీటి పారుదల స్కీమ్ క్రింద దీనిని టేకప్ చేయాలని కోరడం జరిగింది. సుమారు ఇది కూడా రు.200 కోట్లు ఖర్చు అవుతుంది. ఇది కూడా ప్రాసెస్‌లో వుంది.

శ్రీ ఆర్. సూర్య ప్రకాశరావుః అధ్యక్షా, అధ్యక్షా.....

మిస్టర్ స్పీకర్ః మీకు ఏమైనా సందేహాలు వుంటే మంత్రి గారితో మాట్లాడుకోండి. He will directly interact with you.

SRI P.ASHOK GAJAPATHI RAJU(Vizianagaram) : My submission to the Chair is that when there is a lengthy answer, generally, they put it on the Table of the House. Then it will be available to all the Members.

MR. SPEAKER: I will give instructions to the Office. This is the answer to the single supplementary. That is the reason why it is not placed on the Table of the House. If it is connected with that. I will see that it is laid on the Table of the House.

## ప్రభుత్వ ఆసుపత్రుల సమగ్ర అభివృద్ధి

ప్రశ్న నెం.**14(356)**

సర్వ శ్రీ జి. కిషన్ రెడ్డి, ఇ. లక్ష్మీనారాయణ - గౌరవనీయులైన వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదులోని గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వ ఆసుపత్రులు నిధుల కొరతను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా?

ఆ) గత అయిదు సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, వైద్య పరికరాలకు కేటాయించిన బడ్జెటు ఎంత? వాటి నిమిత్తం ఖర్చు చేసిన మొత్తం వివరాలు ఏమిటి?

ఇ) ఆరోగ్య శ్రీని పరిగణనలోకి తీసుకోకుండా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పథకాలేమిటి? వాటిని ఎప్పటిలోగా అమలు చేయడమవుతుంది?

**వైద్య విద్యా శాఖ మాత్యులు (పి. సుదర్శన్ రెడ్డి):**

అ) లేదండీ.

ఆ) గత 5 సంవత్సరాల కాలంలో బోధనా ఆసుపత్రుల్లో ఔషధాలను కొనుగోలు చేయడం కోసం **2004** – 2005 సంవత్సరంలో రూ. 24.840 కోట్లుగా వున్న బడ్జెట్ కేటాయింపును **2008** – 2009 సంవత్సరంలో రూ. 48.00 కోట్ల మొత్తానికి గణనీయంగా పెంచడమయింది. అదే విధంగా పరికరాల కోసం **2004** – 2005 సంవత్సరంలో రూ. 3.52 కోట్ల మొత్తం ఉండగా **2008** – 2009 సంవత్సరంలో రూ. 25.00 కోట్ల మొత్తానికి పెంచడమైనది. బోధనా ఆసుపత్రులకు సంబంధించి ఔషధాలు, పరికరాల క్రింద బడ్జెట్ కేటాయింపు వ్యయం వివరాలను సంవత్సరం వారీగా సభా సమక్షంలో ఉంచడమైనది.

ఇ) **ఇటీవల కాలంలో, ప్రభుత్వ రంగంలో గాని లేదా ప్రైవేటు రంగంలో గాని వైద్య కళాశాలలు ఏర్పాటవుతున్నాయి. అర్హత గల స్పెషలిస్టు డాక్టర్లు మరింత మంది తయారు కావటానికి వీలుగా పి.జి.కోర్సులు అలాగే సూపర్ స్పెషాలిటీ కోర్సులను చదవడానికి ఇన్–సర్వీసు ప్రభుత్వ డాక్టర్లుకు** కూడా సర్వీసు కోటాను కల్పించడమయినది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల సమగ్రాభివృద్ధి కోసం వారి సేవలను వినియోగించుకోవడమవుతుంది. 395 పి.జి. సీట్లను పెంచడానికి, పరికరాల సేకరణకు రూ.274.07 కోట్ల కేంద్ర సహాయాన్ని కోరడమవుతున్నది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు రు. 3,200 కోట్లు వైద్య రంగానికి మనం కేటాయిస్తే అందులో రు. 980 కోట్లు ఆరోగ్యశ్రీ కి ఖర్చుపెడుతున్నాం. పెద్దలు రోశయ్య గారు వున్నప్పుడు కొత్త సంస్కరణలు తీసుకరావడం కోసం ప్రయత్నాలు చేయడం జరిగింది. చాలా జరిగినవి. వారు పేషెంట్ అయినా వైద్య రంగానికి చాలా చేశారు. నిజంగా నేను మనస్ఫూర్తిగా రోశయ్య గారిని అభినందిస్తున్నాను. ఈ రోజు వారు ఆ

శాఖ నుండి వైదొలగిన తర్వాత మరల దాని గురించి పట్టించుకోవడం లేదు. మంత్రులు ఏమో ముగ్గురు అయ్యారు. కాని డిపార్టుమెంట్ గురించి పట్టించుకోవడం లేదు.

ఉ.9.50

ఉస్మానియా ఆసుపత్రికి రోజూ 1400 మంది ఔట్ పేషంట్స్ వస్తే వారికి ఆసుపత్రిలో ఎలాంటి మెడిసిన్ ఇవ్వడం లేదు. యాంటి బయోటిక్ ఇవ్వడం లేదు. వారి వద్ద ఎటువంటి పెయిన్ కిల్లర్స్, ఇంజెక్షన్స్ ఉండటం లేదు. యాక్యూట్ మెడికల్ కేర్‌లో కూడా మెడిసిన్స్ ఇవ్వడం లేదు. ఉస్మానియా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్స్ 14 ఉన్నాయి. అక్కడికి పేషెంట్స్ గ్లోవ్స్, కాటన్ కూడా కొనుక్కొని తెచ్చుకోవలసి వస్తోంది. సర్జికల్ ఆపరేషన్స్ జరిగే ఉస్మానియా, గాంధీ వంటి ఆసుపత్రులలో కూడా అవసరం లేని వాటికి పేషెంట్స్ డబ్బులు చెల్లిస్తున్నారు. ఆసుపత్రులలో సీ.టి స్కాన్, ఎమ్.ఆర్.ఐ. లాంటి వసతులు ఉండి కూడా సిబ్బంది లేని కారణంగా అవి నిరుపయోగకరంగా ఉంటున్నాయి. ఆసుపత్రులలో ఫిల్మ్ లేని కారణంగా ఎక్స్‌రేలు కూడా తీయడం లేదు. ఆరోగ్యశ్రీకి రు. 980 కోట్లు కేటాయించారు. గాంధీ హాస్పిటల్లో క్యాథ్‌లాబ్ కావాలన్న విషయం మంత్రిగారైన రోశయ్య గారికి కూడా తెలుసు. క్యాథ్‌లాబ్ కావాలని ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. ఆ మిషన్‌కు ఒక్క దానికి రూ. 6 కోట్ల నుండి రు.7 కోట్ల వరకూ ఖర్చవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా రు.25 కోట్లు వైద్య పరికరాలకు కేటాయిస్తే, ఆరోగ్యశ్రీకి రు.900 కోట్లకు పైన కేటాయించారు. ఒక్క వైద్య పరికరాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రు.25 కోట్లు ఎలా సరిపోతాయి? మందులకు రు.48 కోట్లు కేటాయించారు. మన రాష్ట్రంలో సుమారు ఏడు కోట్ల మంది ప్రజలు ఉన్నారు. నీలోఫర్ హాస్పిటల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు 14 ఖాళీ ఉండగా వాటిని భర్తీ చేయడం లేదు. సెక్యూరిటీ పర్సనల్ పోస్టులు 24 ఉండగా వాటిని కూడా భర్తీ చేయడం లేదు. నర్సింగ్ స్టాఫ్ 111 ఖాళీలు ఉండగా, వాటిని కూడా భర్తీ చేయడం లేదు.

మిస్టర్ స్పీకర్ః కిషన్ రెడ్డి గారూ, మీరు ప్రశ్నే ఇంత సేపు అడిగితే వారు సమాధానం చెప్పడానికి ఎంత సమయం పడుతుంది?

శ్రీ జి.కిషన్‌రెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనితీరు ఆ విధంగా ఉంది. కుక్కలు కరిస్తే కూడా మందులు ఇవ్వలేని పరిస్థితి ప్రభుత్వ హాస్పిటళ్లలో చోటు చేసుకుంది.

మిస్టర్ స్పీకర్ః సింగిల్ సప్లిమెంటరీ మీరే అడిగారు కదా. ఫస్ట్ క్వశ్చన్ అంతా మాట్లాడతామన్నారు. అది నా తప్పు కాదు. సింగిల్ సప్లిమెంటరీలో కూడా మీరు ఆరు, ఏడు ప్రశ్నలడిగారు. మీరు అడగదలచుకున్నవి డిమాండ్స్‌లో అడగండి. ఇబ్బంది లేదు.

శ్రీ పి. సుదర్శన్ రెడ్డిః కిషన్ రెడ్డిగారూ, అన్ని ప్రశ్నలకూ సమాధానాలు చెపుతాను. అధ్యక్షా, కిషన్ రెడ్డిగారు గాంధీ ఆసుపత్రిలో క్యాథ్‌లాబ్ గురించి మాట్లాడారు. దానికి టెండర్ పిలవడం జరిగింది. తొందరలోనే అది ఫైనల్ చేస్తాం. అదే విధంగా ఉస్మానియా ఆసుపత్రి కొరకు గతంలో 2005-06 సంవత్సరంలో రు.1,71,00,000, 2006-07 సంవత్సరంలో రు.1,48,00,000, 2007-08 సంవత్సరంలో రు.3,21,00,000, 2008-09 సంవత్సరంలో రు. 3,83,00,000 బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. ఈ రోజు హాస్పిటల్స్‌లో ఎక్కడయినా ఎక్విప్ మెంట్ అవసరం ఉంటే, వారికి ఏ విధమైన ఎక్విప్‌మెంట్ అవసరమో ఆ ఇండెంట్ పంపితే, అవి తప్పనిసరిగా కొనుగోలు చేసి ఆయా హాస్పిటల్స్‌కు పంపడం జరుగుతుంది. మన

ముఖ్యమంత్రిగారు చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకంలో ప్రకటింపబడిన సదరు ఆపరేషన్లన్నీ కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా 30 శాతం వరకూ గవర్నమెంట్ ఆసుపత్రులలో మాత్రమే చేయడానికి నిధులను సేకరించి పరికరాలను కొనుగోలు చేస్తాం.

(శ్రీ ఇ.రాజేందర్ మరియు శ్రీ జి. కిషన్‌రెడ్డిల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి సమయం వృథా చేయకండి. మనకు ఇంకా బడ్జెట్, డిమాండ్స్ ఉన్నాయి. మీరు మాట్లాడాలనుకున్నవి ఆ సమయంలో మాట్లాడండి.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో వసతులు

ప్రశ్న నెం.15(432)

సర్వశ్రీ/శ్రీమతి సత్యవతి రాథోడ్(డోర్నకల్), కె.ఎస్. రత్నం(చేవెళ్ల), సుద్దాల దేవయ్య(చొప్పదండి), బి. దుర్గాప్రసాద రావు(గూడూరు), జె. వెంకట రమణ(కైకలూరు), పల్లె రఘునాధ రెడ్డి – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఎన్ని, ఇందులో స్వంత భవనాలు కలిగి వున్న హాస్టళ్లు ఎన్ని?

ఆ. గత మూడు సంవత్సరాలలో హాస్టళ్లలో పాముకాటు వల్ల, సరైన సౌకర్యాలు వైద్య సంరక్షణ లేనందున 400 మంది విద్యార్థులు మరణించిన విషయం వాస్తవమేనా?

ఇ. అయితే, ఇందుకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఈ. హాస్టళ్లలో కనీస సౌకర్యాలను సమకూర్చడానికి సంబంధించి ప్రభుత్వానికి కలెక్టర్లు తమ నివేదికలను సమర్పించిన విషయం వాస్తవమేనా? అయితే, వాటిని సమకూర్చడం కోసం వారు అంచనావేసిన మొత్తం ఎంత? ఇప్పటి వరకు ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం ఎంత? ఇందులో ఖర్చు చేసిన మొత్తం ఎంత?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ పి. సుభాష్ చంద్రబోస్) :**

అ. రాష్ట్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సంఖ్యః 2358.
సొంత భవనాలను కలిగివున్న సాంఘిక సంక్షేమ హాస్టళ్ల సంఖ్యః 1764

ఆ. లేదండీ.
గత మూడు సంవత్సరాలలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో మరణించిన విద్యార్థుల సంఖ్య

| | |
|---|---|
| 2006-07 | -- 16 |
| 2007-08 | -- 07 |
| 2008-09 | -- 05 |

ఇ. 02-04-2009 నుండి 01-04-2010 వరకు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులందరికి గ్రూప్, పర్సనల్, మెడిక్లెయిం ఇన్సూరెన్స్ పాలసీని 25-06-2008 తేదీగల సాంఘిక సంక్షేమ ( విద్యా-1) శాఖ ఎంఎస్ నెం. 121 జి.ఓ. ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో అస్వస్థతకు గురైన విద్యార్థులందరికి వైద్య చికిత్స సౌకర్యాలను సమకూర్చింది. ఒక్కొక్క విద్యార్థికి రూ. 5,000/- ల నుండి రూ. 50,000/- ల వరకు వైద్య చికిత్స పై ఖర్చు చేయగలదు.

ఈ. 1. అవునండి.

2. జిల్లా కలెక్టర్లు అంచనా వేసిన మొత్తం రూ. 73.12 కోట్లు

2. ఎ. ప్రతిపాదించిన పనులను చేపట్టడానికి ప్రభుత్వం రూ.50.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది.

3. ఇప్పటివరకు ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం

ఎ. 2008-09 - రూ. 32.50 కోట్లు

బి. 2009-10 - రూ. 6.25 కోట్లు

---------------------------

మొత్తం - రూ. 38.75 కోట్లు

---------------------------

4. అందులో ఖర్చు చేసిన మొత్తం రూ. 29.73 కోట్లు

శ్రీ కె.ఎస్.రత్నంః అధ్యక్షా, మన రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో వసతులు ఏ విధంగా వున్నాయనే విషయాన్ని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాం. మన రాష్ట్రంలో ఉన్న సుమారు 540 సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఎన్ని ఉన్నాయి? సంక్షేమ హాస్టళ్లలో వసతులు మంత్రిగారు చెప్పిన దానికి పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. వివిధ సంక్షేమ హాస్టళ్లలో టాయిలెట్ వసతులు లేవు. కనీసం విద్యార్థులకు కప్పుకోవడానికి దుప్పట్లు కూడా లేవు. ప్రతి సంవత్సరం ప్రతి విద్యార్థికి నాలుగు జతల బట్టలు ఇస్తామన్న ప్రభుత్వం సంవత్సరానికి కనీసం రెండు జతల బట్టలు కూడా ఇవ్వడం లేదు.

మిస్టర్ స్పీకర్ః రత్నం గారూ, మీకు ఏమి వసతులు కావాలో మంత్రిగారిని అడగండి.

శ్రీ కె.ఎస్.రత్నంః అధ్యక్షా, నేను కూడా మీ ద్వారా మంత్రిగారికి ఆ విషయాలనే తెలియచేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఎన్ని సొంత భవనాల్లో ఉన్నాయి, ఎన్ని అద్దె భవనాల్లో ఉన్నాయో తెలపమనండి. సుమారు సగం హాస్టళ్లలొ సరైన వసతులు లేవు. మంచినీటి వసతి లేక కలుషితమైన నీరు త్రాగి చాలా మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు. వారిని పట్టించుకునే నాథులు కూడా లేరని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ, బిసీ పేద విద్యార్థులను ఆదుకుంటున్నామని చెపుతున్న ప్రభుత్వం వారిపై చాలా నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోంది.

ఉ.10.00

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ, బిల్డింగ్సు గురించి, వసతుల గురించి, త్రాగునీరు గురించి చెప్పండి.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అధ్యక్షా, సంక్షేమ బాట కార్యక్రమంలో ఎన్ని ఫండ్సు రిలీజ్ చేశామో వివరాలు చెప్పాను. గత సంవత్సరం ఈ సంక్షేమ బాట కార్యక్రమంలో ప్రజాప్రతినిధులందరూ కలిసి దాదాపు ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి విద్యార్థి వసతి గృహాన్నీ పరిశీలన చేయడం, వారిచ్చిన నివేదికల ఆధారంగా జిల్లా కలెక్టర్లు ప్రతిపాదనలను మంజూరు చేయడం, అన్నీ ముందే మనవి చేయడం జరిగింది. రూ.73.12 కోట్లకు అంచనాలు జిల్లా కలెక్టర్లు పంపించిన దాని మీద ఇప్పటికే ప్రభుత్వం రూ.50 కోట్లు మంజూరు చేయడం, చాలా వరకు ప్రభుత్వ భవనాలలో ఉన్న అన్నిట్లో మినిమం ఎమినిటీస్ ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇక కేవలం 594 భవనాలు మాత్రమే ప్రైవేటు భవనాలలో ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మధ్య 15 రోజుల క్రితం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, అన్ని హాస్టల్సు మొత్తం ఎస్‌సి, ఎస్‌టి, బిసిలవి అన్నీ పి.పి.పి. (ప్రైవేట్ అండ్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్) స్కీము మీద మొడాలిటీస్ వర్కవుట్ చేయమని ఆదేశాలిచ్చారు. స్టేట్‌లో ఉన్న అన్ని వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూల్సు కూడా ఈ స్కీము కిందకు తీసుకురావడానికి అవసరమైన ఎక్సర్‌సైజ్ అధికారులు చేస్తున్నారు. విధివిధానాలు అధికారులు నిర్ణయిస్తారు. తగినన్ని టాయిలెట్స్ కూడా నిర్మించడం జరిగింది. ఎక్కడైతే మంచినీటి సౌకర్యం లేదో దాని మీద రూరల్ వాటర్ సప్లయ్ మినిస్టరు గారికి వివరాలు అందించి, సహకారం అడిగాము. వారు కూడా వీలైనంత త్వరలో ఆ ఏర్పాటు కూడా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అన్నీ పరిశీలన చేస్తున్నాము. ప్రతి హాస్టల్‌లో ఎమినిటీస్, నీడ్స్ కూడా ప్రత్యేక శ్రద్ధతో కల్పించడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : కొంచెం ప్రణాళిక పెట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోండి. ముఖ్యంగా డ్రింకింగ్ వాటరూ, టాయిలెట్సు విషయంలో.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ : అలాగే సార్.

శ్రీ ఈటెల రాజేందర్ : మా అభిప్రాయం చెప్పనివ్వండి సార్.

మిస్టర్ స్పీకర్ : మీ అభిప్రాయం చెప్పడం కుదరదండి. సింగిల్ సప్లిమెంటరీ. మీరు సీనియర్ లెజిస్లేటర్. నేను ఫస్టు క్వశ్చన్‌లోనే చెప్పాను. సిగ్నేటరీస్ కాని వారికి ఇస్తే మీకు ఇబ్బంది వస్తుందని. అందుకే స్పీకర్ చెప్పేటప్పుడు వినాలండీ.

## జంటనగరాలలో ఫ్లై-ఓవర్లు, సబ్-వేలు

ప్రశ్న నెం. 16(260)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ(చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్(యాకుత్‌పురా),సయ్యద్ మహ్మద్ ముక్తదఖాన్(కార్వాన్), అహ్మద్ పాషాఖాద్రి(చార్మినార్), మహ్మద్ మోజంఖాన్ ఆలీ(బహదూర్‌పురా), అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల(మలక్‌పేట), మహ్మద్ విరాసత్ రసూల్‌ఖాన్ (నాంపల్లి)- గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో నిర్మించిన ఫ్లయిఓవర్లు, సబ్‌వేలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, ప్రత్యామ్నాయ రోడ్లు ఎన్ని వున్నాయి ; వాటిని నిర్మించిన ప్రదేశాలు ఎక్కడ వున్నాయి;

ఆ. నిర్మాణంలో వున్న ఫ్లయిఓవర్లు, సబ్‌వేలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ప్రత్యామ్నాయ రోడ్లు, వాటిని నిర్మిస్తున్న ప్రదేశాల వివరాలు ఏమిటి;

ఇ. వాటిని పూర్తి చేయడానికి నిర్ణీత గడువు కాలం వివరాలు ఏమిటి;

ఈ. జంటనగరాలలో కొన్ని ఫ్లయిఓవర్లు, సబ్‌వేలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడానికి ఏదైనా ప్రతిపాదన వుందా;

ఉ. అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ) :**

అ. జిహెచ్‌ఎంసి ఇప్పటి వరకు క్రింది ప్రదేశాలలో నాలుగు ఫ్లయిఓవర్లను, 3 ఆర్‌ఓబిలు/వంతెనలు, ఎనిమిది ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను నిర్మించింది.

<u>ఫ్లయిఓవర్లు :</u>

1. నల్గొండ క్రాస్ రోడ్సు 2. చంద్రాయణగుట్ట 3. పంజాగుట్ట 4. గ్రీన్‌ల్యాండ్స్

<u>ఆర్‌ఓబిలు / వంతెనలు :</u>

1. జామియా ఉస్మానియా 2. సీతాఫల్‌మండి 3. ముసల్లామ్ జంగ్ బ్రిడ్జి సమీపంలో మూసీ నదిపై సమాంతర వంతెన.

<u>ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు :</u>

1. రసూల్‌పుర 2. దిల్‌సుఖ్‌నగర్ 3. హెచ్‌పిఎస్, బేగంపేట 4.ఎన్‌టిఆర్ ఘాట్ సమీపంలో 5. సికింద్రాబాద్ లోని సెయింట్ ఆన్స్ స్కూలు 6. ఎల్‌వి ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, బంజారాహిల్సు 7. అమీర్‌పేట 8. ఖైరతాబాద్

ఆ. <u>ఫ్లయిఓవర్</u>

గోల్‌నాక సమీపంలో మూసీనదిపై ఫ్లయిఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో వుంది.

6 ప్రత్యామ్నాయ రోడ్లు కూడా నిర్మాణంలో వున్నాయి :

1. హెచ్‌పిఎస్ బేగంపేట నుండి ఫతేనగర్ వరకూ లింక్ రోడ్
2. ఫిల్మ్‌నగర్ రోడ్ నెం.1 నుండి ఓల్డ్ బాంబే హైవే

3. ఎరౌండ్ కొత్త చెరువు నుండి ఓల్డ్ బాంబే హైవే
4. ఓల్డ్ బాంబే హైవే నుండి కలికుతుబ్‌షా టూంబ్స్
5. జూబ్లిహిల్సు రోడ్ నెం.45 నుండి దుర్గం చెరువు
6. దుర్గం చెరువు మార్గానికి కలిపే జూబ్లిహిల్సు రోడ్ నెం.36 జంక్షన్

ఇ. 2009 డిసెంబరు నాటికి కొన్ని, 2010 ఆగస్టు నాటికి కొన్ని పూర్తి చేయడానికి పనుల్ని లక్ష్యంగా పెట్టుకుని చేయడం జరుగుతోంది. మూసీ నదిపై ఫ్లయిఓవర్ బ్రిడ్జి నిర్మాణం 2010 నాటికి పూర్తవుతుంది.

<u>ప్రత్యామ్నాయ రోడ్లు :</u>

2009 డిసెంబరు నాటికి హెచ్‌పిఎస్ బేగంపేట నుండి ఫతేనగర్ వరకు లింక్ రోడ్డు, 2010 ఫిబ్రవరి నాటికి ఫిల్మ్‌నగర్ రోడ్ నెం.1 నుండి ఓల్డ్ బాంబే హైవే (120 అడుగులు), ఎరౌండ్ కొత్త చెరువు నుండి ఓల్డ్ బాంబే హైవే రోడ్డు, 2009 డిసెంబరు నాటికి ఓల్డ్ బాంబే హైవే నుండి కులికుతుబ్‌షా టూంబ్స్ వరకూ రోడ్డు, 2010 ఫిబ్రవరి నాటికి జూబ్లిహిల్సు రోడ్ నెం.45 నుండి దుర్గం చెరువు రోడ్డు, 2010 ఫిబ్రవరి నాటికి దుర్గం చెరువు మార్గానికి కలిపే జూబ్లిహిల్సు రోడ్డు నెం.36 జంక్షన్ రోడ్ పూర్తవుతాయి.

ఈ. అవునండీ.
ఉ. కొత్తగా 27 ఫ్లయిఓవర్లను, 21 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలను ప్రతిపాదించడం జరిగింది. అవి పరిశీలనలో వున్నాయి.

<u>ఫ్లయిఓవర్లు :</u>

హైదరాబాదులోను ట్రాఫిక్ పోలీసులు జంటనగరాలలోని వివిధ ప్రదేశాల వద్ద 27 కొత్త ఫ్లయిఓవర్లను ప్రతిపాదించారు. వీటి కోసం తగు విధంగా కన్సల్టెంట్సును నియమిస్తూ సాధ్యాసాధ్యతల అధ్యయనాన్ని నిర్వహించవలసి వుంది.

<u>సబ్‌వేలు :</u>

సబ్‌వేలకు సంబంధించి క్రొత్త ప్రతిపాదనలు ఏమీ లేవు.

<u>ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు :</u>

ఈ క్రింది ప్రదేశాలలో 21 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

1. అఫ్జల్‌గంజ్ బస్ స్టేషన్
2. షాదాన్ కళాశాల
3. సరోజినిదేవి కంటి ఆసుపత్రి
4. ప్యారడైజ్ సర్కిలు
5. జూబ్లీహిల్సు చెక్‌పోస్టు
6. మహాత్మాగాంధీ బస్ స్టేషన్
7. హిమ్మత్‌పుర జంక్షన్, చార్మినార్
8. సెయింట్ ఆన్స్ పాఠశాల, తార్నాక
9. నెహ్రూ జూ గేట్ ఎదురుగా
10. మహావీర్ ఆసుపత్రి ఎ.సి. గార్డ్స్
11. ఎన్ఎండిసి, మాసాబ్‌ట్యాంక్
12. టోలి చౌక్ జంక్షన్
13. రైల్ నిలయం, సికింద్రాబాద్
14. అబిడ్స్, జిపిఓ సమీపంలో.
15. అబిడ్స్ (గ్రామరు స్కూలు ) సమీపంలో
16. కోఠి మహిళా కళాశాల
17. జిక్రా పాఠశాల, రాజ్‌భవన్ రోడ్డు
18. భారతీయ విద్యాభవన్, జూబ్లిహిల్సు
19. నారాయణమ్మ కళాశాల, గచ్చిబౌలి
20. మలేషియన్ టౌన్‌షిప్, కూకట్‌పల్లి
21. కొండాపూర్ ఎక్స్ రోడ్సు

**SRI AKBARUDDIN OWAISI** : MR. SPEAKER SIR, FIRST OF ALL, I STRONGLY OBJECT TO THE ANSWER GIVEN TO US BY THE HON'BLE MINISTER.

I WOULD LIKE TO ONCE AGAIN BRIEF THE QUESTION WHICH IS VERY CLEAR. IT SAYS THAT "THE NUMBER OF FLYOVERS, SUB-WAYS, FOOT OVER BIRDGES AND ALTERNATE ROADS CONSTRUCTED IN THE TWIN CITIES OF HYDERABAD AND SECUNDERABAD AND THEIR LOCATIONS."

THE ANSWER FOR THIS QUESTION SAYS THAT "THE GHMC HAS SO FAR CONSTRUCTED 4 FLYOVERS 3 ROBS/BRIDGES AND 8 FOOT OVER BRIDGES. SIR, THROUGH YOU, MY QUESTION TO THE HON'BLE MINISTER IS, WHAT ABOUT THE FLYOVER AT BEGUMPET, WHAT BOUT THE FLYOVER AT CPO AND WHAT ABOUT THE FLYOVER AT YMCA AND WHAT ABOUT THE FLYOERS LOCATED IN BASHEERBAGH, NARAYANAGUDA, TELUGU TALLI STATUE, DABILPURA, TARANAKA, MASAB TANK? WHY ARE THEY NOT TAKEN INTO ACCOUNT? ARE THEY NOT EXISTING IN THE TWIN CITIES OF HYDERABAD AND SECUNDERABAD ? SIR, I WOULD LIKE TO DRAW YOUR ATTENTION TO THIS ASPECT OF THE MATTER. SIR, IS THIS THE WAY THE

MINISTER PROVIDE ANSWERS TO THIS AUGUST HOUSE. SIR, THIS IS NOTHING BUT MISLEADING THE HOUSE. IS IT A FACT THAT ONLY 4 FLYOVERS HAVE BEEN CONSTRUCTED SO FAR?

MR. SPEAKER: I CAN UNDERSTAND YOUR FEELINGS. NEXT TIME, I WOULD ASK THE GOVERNMENT TO TAKE THE REQUISITE CARE TO ANSWER THE QUESTIONS.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : నేను ఇచ్చిన ఆన్సర్‌లో గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత హైదరాబాదు సికిందరాబాదులలో నిర్మాణం చేసిన వాటి ఇన్ఫర్‌మేషన్ ఇవ్వడం జరిగింది. సభ్యులు అడిగిన ప్రకారం హైదరాబాదు సికిందరాబాదు జంట నగరాలలో మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు నుంచి ఇప్పటి వరకూ కావాలని, వారు అడిగిన సమాచారం తప్పకుండా లిస్టు సబ్మిట్ చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: It is an understanding problem. You have asked for total information and the Minister gave you information only after the GHMC came into being.

SRI AKBARUDDIN OWAISI: Sir, I am not a learned person. I am not educated like the Hon'ble Minister or some of the bureaucrats functioning in the Municipal Corporation. Sir, my question is so simple and straight forward. It is pertaining to the total flyovers constructed in the twin cities of Hyderabad and Secunderabad.

MR. SPEAKER: Now, I am directing the Minister to make available to you the total information with regard to your question. It is a fact that they made a mistake. But we can not go on expanding this. I will try to see that next time such a thing does not get repeated. Kindly proceed with your questions

SRI AKBARUDDIN OWAISI: Sir, I can base my question on the reply given by the Minister. With the reply itself is not available, how can I raise my question?

MR. SPEAKER: Akbaruddin Owaisi Saab, he is an efficient Minister. He will certainly look into that. I too agree that it is a mistake. Now, leave lit here and proceed with the discussion.

SRI AKBARUDDIN OWAISI: Sir, through you, I would like to know from the Minister about the definitions for flyovers and ROBs. Sir, in my question, I never asked about ROBs, but surprisingly the details were given.

Sir, my last question is, whether there is any proposal to construct some flyovers, sub-ways, Foot over Bridges and alternate roads in twin cities. In the answer given by the Minister, 27 flyovers were identified. Sir, now again, the Minister is wrong. Why because, the Hon'ble Chief Minister of our State, who himself is the Leader of the House, has inaugurated two flyovers at Uppal and Kandikal Gate. If they are not placed in the list, why did Hon'ble Chief Minister had inaugurated them? What is this reply ? Sir, what replies are they presenting to this august House ?

Sir, the Hon'ble Minister gave a reply stating that the bridge across river Musi at Golnaka is a flyover. Sir, it is not a flyover. Does the officers who prepared this answer knows the difference between a flyover and a bridge? The reason for my asking this question is that the structure mentioned by the Minister is a small bridge but he named it as a flyover.

ఉ.10.10

What is the seriousness of this question and the reply given? I have raised this question in an open expectation that after question is raised, it will be attended by the Government sincerely, but the reply given is not proper. What do I ask Sir?

MR. SPEAKER: Yes. The answer is not appropriate. All the Ministers should take utmost care that all the answers are according to the questions raised. Please take care and see that the appropriate answers are approved and that the Hon'ble Members are satisfied with such answers.

SRI AKBARUDDIN OWAISI: Express Ways are coming. If we see the definition …

MR. SPEAKER: What is its definition Akbar Bhai?

SRI AKBARUDDIN OWAISI: I am asking the same question about Express Ways. In this House in the last Assembly the Hon'ble Chief Minister and the Hon'ble Minister for Municipal Administration had given an assurance saying that by May, 2009 the Express-way would be completed. My question is - when will this Express-way be completed? Secondly when I asked about the Alternate Roads – Outer Ring Road also comes under the definition of Alternate Roads –when will this Outer Right Road be completed? Prices are escalating and going high and high. When will this be completed?

I would also like to ask about Chandrayanagutta in my Constituency. Uppuguda and Kandikal Gate Flyovers were inaugurated. When will these Fly Overs be started? When will they be completed? I know that the Hon'ble Minister does not have any answer. However, I will give some information. The main aim for this question is that Hyderabad City is facing traffic jam. For that we need more and more alternate roads and parallel roads. We also need Flyovers and not just FOBs or Mini Flyovers. When I say about Flyovers – I mean that we should ply in three or four directions on the Flyover. Such a Flyover is not there in Hyderabad. Has the Government any proposal like in New Delhi. New Delhi has got 80 Flyovers and 70 Foot-over Bridges for pedestrians to cross. But in Hyderabad we have only 20 Flyovers. FOBs in Mumbai are 172 whereas

we have only 8. In Bangalore there are 38 Flyover and 34 FOBs whereas we have only 8. Sir, pedestrians are supposed to be the King of Roads, but we don't have Foot-paths. At least let us create FOBs. Every day two persons are dying.

Moreover I would like to bring to your kind notice that if we see the entire reply given, not a single place has been identified for Old City. Is the Old City not a part of Hyderabad. There are no Flyovers, alternate roads and link roads in Old City. In Begumpet, Fatehnagar, Jubilee Hills – everywhere Flyovers are there. When we talk about FOBs – there are no FOBs in Old City except one for which I am very thankful. Out of 21, only one FOB is there at Himatpura. Why is this injustice to Old City? Why is the Old City neglected? …….

MR. SPEAKER: Please, please. Minister garu, please give him reply.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దాంట్లో ప్రింటింగ్ మిస్టేక్ ఉంది. 'బి' ప్రశ్నకు సమాధానంగా ఫ్లై ఓవర్ / బ్రిడ్జ్ అని ఉంది. కానీ వారిచ్చిన ఆన్సర్ కాపీలో బ్రిడ్జ్ అని రాలేదు. గోల్‌నాకా సమీపంలో మూసీ నదిపై బ్రిడ్జీ అని ఉంది. అది కన్‌స్ట్రక్షన్‌లో ఉంది. అలాగే, కొత్తగా వచ్చిన ఫ్లై ఓవర్ ప్రపోజల్స్ ఉన్నాయి. వారికి కావాలంటే ఆ లిస్ట్‌ని పంపిస్తాను. వారు ఇచ్చిన కొన్ని ప్రపోజల్స్‌లో ఓల్డ్ సిటీలో కూడా కొన్ని ఫ్లై ఓవర్స్‌ని ఐడెంటిఫై చేయడం జరిగింది. ఈ ప్రపోజల్స్ అన్ని ఇంకా పరిశీలన దశలో ఉన్నాయి. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ ల నిమిత్తం వచ్చిన 27 ప్రపోజల్స్‌లో ఓల్డ్ సిటీలో కూడా కొన్ని ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు ఉన్నట్లు లిస్ట్ ఉంది. నేను గౌరవ సభ్యులకు ట్రాఫిక్ పోలీస్‌లు పంపించిన లిస్ట్ అంతటినీ కూడా పంపించడం జరుగుతుంది. ఇంకా ఎక్కడైనా ఎక్కువగా అవసరం ఉందని గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి గానీ, సంబంధిత శాఖ దృష్టికి గాని తెస్తే వాటిని అవసరాన్నిబట్టి ఏర్పాటు చేయడం జరుగుతుంది.

'పి.వి.నర్సింహారావు ఎక్స్‌ప్రెస్ హై వే' 2009 మే మాసానికి పూర్తి చేస్తామని హౌస్‌లో కమిట్‌మెంట్ ఇచ్చినా, ఇంత వరకు పూర్తి చేయలేదని అన్నారు. దీనికి సంబంధించి కొన్ని ల్యాండ్ అక్విజిషన్ సమస్యలు ఉన్నాయి. ఈవేళ వాటన్నిటిని పూర్తి చేసుకొన్నాము. అవసరమైన నిధులు దీనికి అందించడం జరిగింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా 2nd October నాటికి పి.వి.నర్సింహారావు ఎక్స్‌ప్రెస్ హై వేని పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. అ విధంగా అది పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు గురించి సభ్యులు అడిగారు. Phase I, Phase II (a),Phase II (b) అని మూడు భాగాలుగా విభజించడం జరిగింది. Phase I, 2010 May నాటికి, Phase II (a) 2010 June నాటికి 80 కి.మీ. నిడివిగల ఔటర్ రింగు రోడ్డు పూర్తి చేస్తామని మీకు తెలియజేస్తున్నాను. దీనికి సంబంధించి 8 రేడియల్ రోడ్స్‌ని కనెక్ట్ చేసే విధానంలో పనులు ఈ రోజు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుంది. Phase II (b) కి సంబంధించినంత వరకు, 2012 డిసెంబర్ నాటికి పూర్తి చేయడానికి టార్గెట్ పెట్టి అందులో మూడు ఏజన్సీలను ఫిక్స్ చేయడానికి టెండర్లు ప్రాసెస్‌లో ఉన్నాయి.

MR.SPEAKER : Mr. Owaisi - He is going to send a list. If you want to add anything, you can do so. He will consider it. Minister garu – you send a list to all Hyderabad MLAs and get feedback. There is nothing wrong in it.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి : ఈ 13 క్రొత్త ఫ్లై ఓవర్ ప్రపోజల్స్ ఏవైతే వచ్చాయో, అందులో ఐదు ఫ్లై ఓవర్స్ ఓల్డ్ సిటిలోనే ఉన్నాయి. ఇవి మెట్రో రూట్‌కి కనెక్ట్ కాకుండా ఉన్నాయి. గౌరవ సభ్యులు కందికల్ గేట్, ఉప్పుగుడా మహంకాళి దేవాలయం నిర్మాణం జరిగే చోటకి సంబంధించిన ప్రాజెక్టు గురించి అడిగారు.

కందికల్ గేట్ గురించి సభ్యులు చెప్పింది వాస్తవం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇనాగరేట్ చేయలేదు, కాని ఫౌండేషన్ వేశారు. ఈ కందికల్ గేట్ విషయం రైల్వే వారితో మాట్లాడడం జరిగింది. దీనికి సంబంధించినటువంటి 90 ప్రైవేటు పార్టీల నుండి ల్యాండ్ అక్వైర్ చేయాల్సి ఉంది. దీంట్లో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. గౌరవ సభ్యులు కూడా వీటి విషయాన్ని ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. కందికల్ గేట్ ఫ్లై ఓవర్ రెండు లైన్స్‌గా ఉండేది. ఈ రోజు శంషాబాద్‌లో ఎయిర్‌పోర్టు రావడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగింది. కాబట్టి, రెండు లైన్స్‌గా ఉన్న ఈ ఫ్లై ఓవర్‌ని నాలుగు లైన్స్‌గా కన్వర్ట్ చేసి తీసుకోవడానికి గాను రైల్వే శాఖను సంప్రదించడం జరిగింది. రైల్వే వారు దీనికి సంబంధించిన డిజైన్‌ని ఫైనలైజ్ చేశారు. ఎస్టిమేషన్స్ వచ్చాక దీన్ని తయారు చేయడం జరుగుతుంది. ఉప్పుగుడాకి సంబంధించిన ఆర్.ఓ.బి.కి మొదట్లో ఎస్టిమేషన్ వేసి రోడ్డు ప్లాన్ అప్రూవ్ చేశారని తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, two more important things I want to raise now. Recently we have heard. In New Delhi the Metro-train project Flyovers which were constructed have developed cracks. I have a paper cutting obtained from Times of India News Paper. Even in Hyderabad, Khairtabad Flyover has also developed cracks. Begumpet Flyover is very old. When we were in School it was constructed. I request the Hon'ble Minister to please visit and check and see the quality of the new Flyovers and give instructions. I would also like to remind that Langer House and Chey Number Flyovers have also been inaugurated. When will these be completed? I want a reply on all these.

MR. SPEAKER: Minister garu – see that eminent Engineers visit and take care of them. Security aspect is very important. See that they are inspected and security aspect is taken care of.

ఉ.10.20

## నిత్యావసర వస్తువుల అక్రమ నిల్వలు

ప్రశ్న నెం. 17(18)

సర్వశ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర), కె. మురళీ మోహన్(రాజాం), మల్లాది విష్ణు(విజయవాడ సెంట్రల్), టి. నందీశ్వర్ గౌడ్(పటాన్‌చెరు), ఎన్.శేషా రెడ్డి(అనపర్తి), జి. మల్లేష్, వి. యాదగిరి రావు, కె.సాంబ శివ రావు– కుమారి బి. చంద్రావతి – గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలోని వివిధ గోదాములలో బ్లాక్ మార్కెటీర్లు అక్రమంగా భారీ పరిమాణంలో బియ్యం,గోధుమ, పప్పు ఆధాన్యాలు వంటి వాటినినిల్వ చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) బ్లాక్ మార్కెటర్లు అక్రమంగా నిల్వ చేసి నిత్యావసర సరకుల కృత్రిమ కొరతను సృష్టిస్తున్న విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ఆహార, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి: (శ్రీ జూపల్లి కృష్ణా రావు ) :**

అ) నిత్యావసర సరుకుల బ్లాక్ మార్కెటింగ్ దృష్టాంతాలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయి.

ఆ) బ్లాక్ మార్కెటింగ్‌కు అవకాశం వున్న కొన్ని నిత్యావసర సరకుల సరఫరాలో సహజ సిద్ధమయిన కొరత వుంది.

ఇ) కంట్రోలు ఉత్తరువులను మరల అమలులోకి తీసుకొని రావడమయింది. నిల్వల నియంత్రణ పరిమితుల ఆధారంగా, అమలు అధికారులు నిత్యావసరసరుకుల అక్రమ నిల్వలపై ఆకస్మిక తనిఖీలను నిర్వహిస్తున్నారు. అమలు అధికారులు 1955, నిత్యావసర సరుకుల చట్టంలోని 6 – ఎ విభాగం కింద కేసులను క్వాసి జుడిషియల్ అథారటీల సమక్షంలో దాఖలు చేస్తున్నారు. 2009 సంవత్సరంలో (జూన్ వరకు) 1653 కేసులను నమోదు చేసి , మొత్తంరూ. 195.64 కోట్ల విలువ గల 1,55,135 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని, 8159 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని, 1278 మెట్రిక్ టన్నుల పప్పు ధాన్యాలను స్వాధీనం చేసుకోవడం అయింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రి గారిని చిన్న సప్లిమెంటరీ క్వశ్చన్‌గా అడగడం జరిగింది. మంత్రి గారు రాష్ట్రంలో నిత్యావసర వస్తువులు తక్కువగా వున్న మాటవాస్తవమే, ఈ రాష్ట్రంలో నిత్యావసర వస్తువులను పెద్ద ఎత్తున అక్రమంగా నిలువ చేసే వారు ఎక్కువగా వున్నారు. వారి మీద పెద్ద ఎత్తున దాడులు చేశాము. పెద్ద మొత్తంలో పట్టుకున్నాము అన్నారు. వారిచ్చిన సమాధానంలోనే వారు పట్టుకున్న వరి ధాన్యాన్ని, పప్పు దినుసులను ఎంత మొత్తంలో పట్టుకున్నారో చెప్పారు. అయితే, పట్టుకున్న అక్రమంగా నిలువ చేసిన గో డౌన్సు చూసినట్లైతే మనకు దీని ద్వారా అర్థం అవుతున్నది ఈ రాష్ట్రంలో వున్నటువంటి బహుళ జాతి సంస్థలు మరియు పెద్ద పెద్ద రీటెయిల్ సంస్థలు ఉదాహరణకు రిలయెన్సు, ఫ్రెష్ వంటి సంస్థలకు వారికున్నటువంటి ఆర్థిక స్థోమతతో పెద్ద ఎత్తున అక్రమంగా నిల్వలు పెట్టుకుని దాని ద్వారా రాష్ట్రంలోని మధ్యతరగతి, సామాన్య మానవులకు నిత్యావసర వస్తువులు అందుబాటులోకి రాకుండా చేయడం కోసం పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి అటువంటి బహుళ జాతి సంస్థలను కాని, పెద్ద ఎత్తున రీటెయిల్ ఔట్‌లెట్స్ ఈ రాష్ట్రంలో వున్నటువంటి సంస్థలపైన దాడులను నిర్వహించారా? ఒక వేళ నిర్వహించక పోతే దాడులు నిర్వహించి , వారు అక్రమంగా నిల్వ చేసిన వస్తువులను బయటకు తీసుకు వచ్చి , ప్రజల మధ్యలోకి తీసుకు రాగలరా?

శ్రీ జూపల్లి కృష్ణా రావు : అధ్యక్షా, ఈ అక్రమ నిల్వలను బయటకు తీసుకు రావడంకొరకు గత సంవత్సరం మొత్తం రూ. 200 కోట్ల విలువ గల అక్రమ నిల్వలను బయటకు తీసుకు రావడం జరిగితే, ఈ సంవత్సరం కేవలం మూడు మాసాలు అంటే మార్చి, ఏప్రిల్, మే మాసాలు ఎలక్షన్స్ కారణంగా ఆ మూడు మాసాలను తీసి వేసినా కూడా దాదాపు ఈ మూడు మాసాల కాలంలో 1653 కేసులు రిజిస్టరు చేసి అందులో వరికి సంబంధించి ఒక లక్షా 55 వేల మెట్రిక్ టన్నులు, బియ్యానికి సంబంధించి 8159 మెట్రిక్ టన్నులు, ఇతర ఆయిల్సు, పప్పు ధాన్యాలకు సంబంధించి 1278 టన్నులు మొత్తం రూ. 195 కోట్ల విలువ చేసే నిల్వలను బయటకు తీసుకు రావడం జరిగింది. దీనితో బాటు ఈ అక్రమ నిల్వలను తగ్గించేందుకు గతంలో వున్న ఈ కంట్రోల్ రూల్‌ను , అంటే ఒక్కొక్క రైస్ మిల్‌కు స్టాక్ నిల్వ చేసుకునే కెపాసిటీలో 10 శాతం వుండేది. దీనిని ఈరోజు మనం నిల్వలను తగ్గించేందుకు గాను ఆ శాతాన్ని 5 శాతానికి తగ్గించడం జరిగింది. అలాగే ముఖ్యంగా బ్లాక్ మార్కెటీర్సు కార్పొరేట్ రంగంలో స్టాక్ నిల్వలు చేసే సూపర్ మార్కెట్‌లు వంటి వాటిపై కూడా తప్పకుండా చర్యలు తీసుకోవడానికి కార్యక్రమం చేస్తున్నాము.

అలాగే ఈ సిస్టమ్‌ను స్ట్రెంగ్తెన్ చేయడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మిల్స్ ద్వారా బయటి రాష్ట్రాలకు పోకుండా కంట్రోలు చేసే కార్యక్రమం చేస్తున్నాము. అలాగే బార్డరు జిల్లాలలో వున్న చెక్ పోస్టుల వద్ద 40 వాహనాలను స్టాక్ వుంచి రెగ్యులర్‌గా కంట్రోల్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. అలాగే గతంలో 2006 దాకా ఈ లైసెన్సింగ్‌లపై రెస్ట్రిక్షన్స్ వుండేవి కాదు. అయితే, యిప్పుడు ధరలు పెరుగుతున్న కారణంగా 2008 లో ఈ రెస్ట్రిక్షన్‌ను ఇంప్రూవ్ చేసి , రైస్, షుగర్ ప్యాడీలపై రెస్ట్రిక్ట్ చేయడం ఇంపోజ్ చేయడం జరిగింది. వారి వద్ద వున్న స్టాకును తగ్గించే కార్యక్రమం చేయడం జరిగింది అధ్యక్షా.

శ్రీ కె. సాంబ శివ రావు : అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ : నో 9.30 తర్వాత సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే ఎలవ్ చేయడం జరగుతుంది. That is the procedure being followed here.

## మామిడి పండ్ల ఎగుమతిపై రైతులకు శిక్షణ

ప్రశ్న నెం . 18(12)

శ్రీ చిన్నం రామ కోటయ్య (నూజివీడు)- గౌరవనీయులైన వ్యవసాయ ఉద్యానవన శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) కృష్ణా జిల్లా నూజివీడులో ఏర్పాటు అయిన ప్రాస్సెసింగి ప్లాంటు మామిడి కాయలకు సంబంధించి టన్ను ఒక్కింటికి రైతుల నుండి వసూలు చేస్తున్న మొత్తం ఎంత?

ఆ) ఆ మొత్తం రైతులకు భారంగా ఉన్నందున దానిని సబ్సిడీలోకి మార్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన వుందా?

ఇ) మామిడి కాయలను ఎగుమతి చేయడంలో రైతులకు ఏదైనా ప్రత్యేక శిక్షణ ఇవ్వడమవుతుందా?

**వ్యవసాయ ఉద్యానవన శాఖ మంత్రి ( శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి ):**

అ) పరిశుభ్రం,గ్రేడింగు, పండ్లుగామగ్గింప చేయడం కోసం యూజర్ చార్జీల కింద మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ.1000/- ల మొత్తాన్ని వసూలు చేయడమవుతున్నది. జపాన్ తద్దిర దేశాలకు మామిడి కాయలను ఎగుమతి చేయడం కోసం వేపర్ హీట్ ట్రీట్‌మెంట్

చార్జీల కింద మెట్రిక్ టన్ను ఒక్కింటికి రూ. 8000/- ల మొత్తాన్ని వసూలు చేయడమవు తున్నది.

ఆ) ప్రభుత్వం వద్ద అట్టి ప్రతిపాదన ఏదీ లేదు.

ఇ) అవునండీ, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్ కె వి వై ) కింద 2009-10 సంవత్సరంలో మామిడి కాయల ఎగుమతులకు సంబంధించి ప్రత్యేక నిర్దేశం ప్రకారం మామిడి పై 50 శిక్షణ కార్యక్రమాలను రూపొందించడమయింది

శ్రీ చిన్నం రామకోటయ్య : అధ్యక్షా, నూజివీడు ప్రాంతంలో సుమారు 60 వేల హెక్టార్ల భూమిలో మామిడి తోటల పెంపకం జరుగుతున్నది. దీనికి సంబంధించి వాతావరణం అనుకూలించక, సరైన ధరలు లేక రైతులు యిబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులలో నూజివీడులో వేపర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను పెట్టడం జరిగింది. దాని ద్వారా ఎగుమతి చేయాలంటే రైతుల దగ్గర నుంచి టన్నుకు రూ. 8000 వసూలు చేస్తున్నారు. ఒక టన్ను మామిడికి రైతుకు అన్ని ఖర్చులు పోను వచ్చేది సుమారు రూ. 5 లేక రూ. 6 వేలు మాత్రమే. అంతకు మించి రాదు. ఈ పరిస్థితిలో ఎక్స్‌పోర్టు చేయాలని ఉద్దేశ్యం వున్న రైతులు రూ. 8 వేలు చెల్లించాలంటే చాలా కష్టం అవుతుంది. ఈ ట్రీట్‌మెంట్ ప్లాంటును ప్రభుత్వం రూ.13.50 కోట్లను ఖర్చు పెట్టి నిర్మించడం జరిగింది. గత సంవత్సరం దీనిలో 70 టన్నులు మాత్రమే ప్రాసెస్ అయింది. కాబట్టి మేము మంత్రి గారిని కోరేదేమంటే రైతులు అలవాటు పడేవరకూ ఇందులో ప్రాసెస్ చేసుకునే రైతులకు సబ్సిడీగా యిస్తే బాగుంటుంది. రైతులను ఎంకరేజ్ చేసినట్లు అవుతుంది. ఆ విధంగా రైతులు అలవాటుపడ్డ తర్వాత మళ్లీ కావాలంటే రివ్యూ చేసి ఫీజు ఫిక్స్ చేయవచ్చు .

ఇదే కాకుండా, యిక్కడ యిస్తున్న శిక్షణ నామ మాత్రంగా వుంది. ఈ రోజు రైతులు పడే యిబ్బందికి ఈ ఎక్స్‌పోర్టును బాగా ఎంకరేజ్ చేయవలసిన అవసరం చాలా వుంది. కాబట్టి దీనికి శిక్షణను డైరెక్టుగా ఫీల్డులో యివ్వాల్సిన అవసరం వుంది. ఎక్కడో శిక్షణను హోటల్స్‌లో పెట్టి ఆ కార్యక్రమాలను పూర్తి చేశామని చెబుతున్నారు. దాని వల్ల రైతులకు ఉపయోగం లేదు. మొన్న జరిగిన......

మిస్టర్ స్పీకర్ : అది వదలి వేయండి. మీకు మినిస్టరు గారి నుంచి కావలసిన సమాధానం ఏమిటి? ప్రైస్ తగ్గించాలి. శిక్షణ యివ్వాలి. ఈ రెండే ప్రశ్నలు కదా! అవేనా,యింకా ఏమైనా వున్నాయా?

శ్రీ చిన్నం రామకోటయ్య : అధ్యక్షా, సబ్సిడీ యివ్వాలండీ. ఆ విధంగా సబ్సిడీ యిస్తే బాగుంటుంది. ఎక్స్‌పోర్టు పై సబ్సిడీ యిస్తే రైతుకు ఉపయోగపడుతుంది. వారిని ప్రోత్సహించి నట్లు అవుతుంది.

ఉ.10.30

అలవాటు పడితే రెవెన్యూ వస్తుంది. (మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, కిలో మామిడి పళ్లు ఇరవై అయిదు రూపాయల నుండి, ముప్పై రూపాయల వరకూ ధర పలుకుతుంది. జపాన్‌లో నూట డెబ్బై అయిదు రూపాయలకు మార్కెట్‌లో అమ్ముతున్నారు. సో, ది మార్జిన్ ఈజ్ వెరీ హ్యూజ్. అందువల్ల ఇక్కడ ఎనిమిది రూపాయలు వేపరైజింగ్ ప్లాంట్‌కి పెద్ద ఇబ్బందేమీ లేదు. రైతులకు మరింత అవగాహన పెంచాలి. ఇప్పటికే 12,800 మంది రైతులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. తప్పకుండా గౌరవసభ్యులు సూచించినట్లు ఈ ట్రైనింగ్‌ని మరింత ఇంటెన్సిఫై చేస్తాము. మొన్ననే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

(INTERRUPTIONS)

MR. SPEAKER: Please sit down. It is an important issue. Let the Minister finish his reply.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఒక హార్టికల్చర్ యూనివర్శిటీ, డిపార్ట్‌మెంట్ అఫ్ హార్టికల్చర్, ఏ.పి ఆగ్రోస్ వీళ్లందరూ కలిసి మరింత ఎక్కువగా ......వచ్చే సీజన్‌లో తిరుపతిలోనూ, నూజివీడులో ఉన్నటువంటి వేపరైజింగ్ ప్లాంట్స్‌కి మరింత ఎక్కువగా ......

అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది కరెక్ట్. భారతదేశంలో లక్షా అరవై ఆరు వేల మెట్రిక్ టన్నుల పల్ప్ ఎక్స్‌పోర్ట్ అవుతుంటే దాదాపు 86 వేల మెట్రిక్ టన్నుల పల్ప్ మన రాష్ట్రం యొక్క వాటా. అది యాభై శాతం కంటే ఎక్కువ. మామిడి కాయల ఎగుమతి కేవలం అయిదు శాతమే ఉంది. దానిని పెంచవలసిన అవసరం ఉంది. అందుకోసం ఈ ప్లాంట్స్ తెచ్చాము. వచ్చే సీజన్‌లో మరింత ఎక్కువ ఎగుమతి చేస్తాము. రైతులకు ఎక్కువ మార్జిన్ వచ్చే విధంగా చర్య తీసుకుంటాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: పల్ప్ గురించి చెప్పారా, వేపరైజింగ్ ప్లాంట్ గురించి చెప్పారా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: నేను చెప్పేటప్పుడు వాళ్లకు వినడానికి ఓపిక ఉండదు. నేను చెప్పేటప్పుడు వింటే వాళ్లకి అర్థం అవుతుంది. నేను మాట్లాడేటప్పుడు వాళ్లు మాట్లాడితే ఎట్లా అర్థం అవుతుంది? It is a serious concern. What I said, భారతదేశం నుండి ఎక్స్‌పోర్ట్ అయ్యే పల్ప్‌లో మనది యాభై ఒక్క శాతం షేర్ ఉంది. వినకుండా ఏమిటీ రన్నింగ్ కామెంటరీ? మామిడి పళ్ల ఎగుమతిలో కేవలం మన షేర్ అయిదు శాతమే ఉంది.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఒక్క నిమిషం కూర్చోండి. మీరు అర్థం చేసుకోలేదు. మినిస్టర్ గారు చెప్పిందేమిటంటే , పల్ప్ ఎగుమతిలో యాభై శాతం షేర్ ఉంది, మామిడి పళ్ల ఎగుమతిలో అయిదు శాతం షేర్ ఉంది అది పెంచాలి దానికి we will take all initiatives అన్నారు. That is the correct decision. Now Question No.412 Minister for Cooperation department.

## కార్మికులకు సంక్షేమ పథకాలు

ప్రశ్న. నెం. 19 (412)

శ్రీ జి. వీరశివారెడ్డి(కమలాపురం) – గౌరవనీయులైన సహకార, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులు అంటే మేస్త్రీలు, పెయింటర్లు, కార్పెంటర్లు ఎలక్ట్రీషియన్లు, సెంట్రింగ్ వర్కర్లు, ప్లంబర్లు, మార్బుల్ ఫ్లోరింగ్ వర్కర్లు, వెల్డింగ్ వర్కర్లు మున్నగు వారికి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, సంక్షేమ పథకాల వివరాలేమిటి,

ఇ. ఆ పథకాలను ఎప్పటిలోగా అమలు చేస్తారు,

**సహకార, కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ ఆర్. వెంకట రెడ్డి) :**

అ. అవునండీ.

ఆ. ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ప్రసూతి ప్రయోజనాలు, ప్రమాద బీమా, పిల్లలకు స్కాలర్‌షిప్పులు, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రిందకు కార్మికులను తీసుకురావడం, వారికి భద్రత, ఆరోగ్యం పై శిక్షణ నివ్వడం వంటి సంక్షేమ పథకాలను రూపొందించింది.

ఇ. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషను తర్వాత ఈ పథకాలను త్వరలోనే అమలుపరచడమవుతుంది.

శ్రీ జి. వీరశివారెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఇంకా కార్మికులను గుర్తించే కార్యక్రమం చేపట్టలేదు. ఈ గుర్తింపు కార్యక్రమం మొదలు పెట్టి ఎప్పటి లోగా ఈ కార్మికులను గుర్తిస్తారు? ఈ కార్మికులకు వేతనాలు, సంక్షేమ కార్యక్రమాలు కాంట్రాక్టర్ల నుండి వారికి అందడం లేదు. అంతేకాకుండా, ప్రమాదాలలో ఈ కార్మికులు చాలా సఫర్ అవుతున్నారు. వారు ప్రమాదాలలో చనిపోయినా, అంగవైకల్యం పొందినా వారి కుటుంబాలను ఆదుకోడానికి ఈ సంక్షేమ బోర్డు ఎంతవరకూ కృషి చేస్తుంది? వెంటనే ఈ కార్మికులను గుర్తించాలి. గుర్తించిన కార్మికులకు సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు? గుర్తింపబడని కార్మికులకు ఈ బోర్డు ఏ సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తుందో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ ఆర్. వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, ఆగస్టు 15 నుండి ఈ కార్మికులను గుర్తించి వాళ్లకు పాసులిచ్చే కార్యక్రమాలు చేపడతాము. ఏలూరులో స్టార్ట్ చేసాము అదే విధంగా భవన మరియు నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు రు. 2.00 లక్షల ఆర్థిక సమాయము (ఇందిరా బీమా యోజనఆమ్ ఆద్మీ బీమా యాజనతో కలిపి) ప్రమాదము వలన చనిపోయిన / శాశ్వత అంగవైకల్యము పొందిన వారికి వర్తించును.

1. రూ. 1.00 లక్ష ఆర్థిక సహాయము (ఇందిరా బీమా యోజన్దఆమ్ ఆద్మీ బీమా యాజనతో కలిపి) ప్రమాదము వలన యాభై శాతం అంగవైకల్యము పొందిన వారికి,
2. ప్రసూతి సహాయము రూ. 5000/- (ఇద్దరు పిల్లల వరకు),
3. సాధారణ మరణము పొందిన వారికి రు. 30,000/- ఆర్థిక సహాయము (జన శ్రీ బీమా యోజనఆమ్ ఆద్మీ బీమా యోజన) ద్వారా లభించును.
4. రాజీవ్ ఆరోగ్య శ్రీ
5. జాతీయ నిర్మాణ శిక్షణ సంస్థ ద్వారా కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు
6. సభ్యుల పిల్లలకు (ప్రభుత్వ స్కాలర్‌షిప్స్ రాని వారికి) బోర్డు ద్వారా స్కాలర్‌షిప్ సహాయము
7. ప్రతి నిర్మాణ రంగ కార్మికుడు అరవై సంవత్సరముల వయస్సు పూర్తి అగునంత వరకు ప్రతి నెల ఒక రూపాయి చొప్పున అతని వాటి (కాంట్రిబ్యూషన్) చెల్లించుచుండవలెను.
8. లబ్ధిదారులు ఒక సంవత్సర కాలము వారి వాటా చెల్లించినచో వారు లబ్ధిదారులుగా పరిగణించబడుదురు.

అధ్యక్షా, ఇప్పటివరకూ సెస్ కింద 215 కోట్ల రూపాయలు కలెక్ట్ చేయడం జరిగింది. యాక్సిడెంట్ జరిగినా, సహజ మరణాలు సంభవించినా ఈ బోర్డు తగు సహాయం అందిస్తుంది. అదే విధంగా కార్మికుల గుర్తింపు కార్యక్రమం ఆగస్టు 15 నుండి నవంబరు 15 వరకూ కొనసాగుతుంది.

## నకరెకల్ మండలంలో బఫెలో బ్రీడింగ్ కేంద్రం

ప్రశ్న నెం. 20 (276)

శ్రీ వై. వెంకటేశ్వర రెడ్డి(సత్తెనపల్లి), శ్రీమతి ఎం. సుచరిత(పత్తిపాడు) – గౌరవనీయులైన పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. నకిరేకల్ మండలంలోని గేదెల ఉత్పత్తి కేంద్రానికి చెందిన భవనాలు, అలాగే దాదాపు 550 ఎకరాల భూమి ఖాళీగా పడివున్న విషయం వాస్తవమేనా,

ఆ. ప్రజల ప్రయోజనానికి, అక్రమ ఆక్రమణలను నివారించడానికి సదరు భూమిలో పశు వైద్య కళాశాలను గా గాని, గేదెల ఉత్పత్తి కేంద్రాన్ని గాని తిరిగి ఏర్పాటు చేసే ప్రతిపాదని ఏదైనా ఉందా,

ఇ. అయితే, వాటి వివరాలు ఏమిటి?

**పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ కె. పార్థసారధి):**

అ. లేదండీ.

ఆ. లేదండీ.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**ఉ.10.40**

శ్రీ వై.వెంకటేశ్వర రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు లేదండీ అంటున్నారండీ. వాస్తవంగా నకిరేకల్ మండలంలో నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు క్రింద డెయిరీ పెట్టి, దానికి సంబంధించిన 500 ఎకరాల భూమి ఖాళీగా లేదని చెప్పటం హాస్యాస్పదంగా ఉంది. అలాగే అక్కడ దానికి సంబంధించిన బిల్డింగ్స్ కూడా కట్టి ఉన్నాయి. గతంలో అక్కడ బిపిసి సెంటర్‌ను గతంలో రన్ చేసి దానిని మూసివేయటం జరిగింది. ఆ ప్రాంతంలో దానికి సంబంధించిన 550 ఎకరాల భూములుండి పక్కనే నాగార్జునసాగర్ కెనాల్ వుండటం వల్ల 365 రోజులూ వాటర్ ఫెసిలిటీతో సారవంతంగా వుండి ఎకరానికి రు. 20 వేల కౌలు వస్తుంది. గత పది సంవత్సరాలుగా ఆ భూమి అంతా గడ్డితో నిండిపోయి ఖాళీగా పడిపోయి వుంది. గుంటూరు జిల్లాలో గవర్నమెంటు భూమి ఎక్కడా ఖాళీ లేదు కాబట్టి ఖాళీగా వున్న ఈ550 ఎకరాల భూమిలో వెటర్నరీ కాలేజీ కాని, పశువైద్యశాల కాని ఏర్పాటు చేయండి. లేకపోతే గతంలో వున్న బిపిసి సెంటర్‌నైనా మళ్లీ ఓపెన్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ఆ చుట్టుపక్కల ఎనిమిది డెయిరీలు కూడా ఉన్నాయి. ఆ ప్రాంతంలో నీటి వసతి కూడా అన్నిటికీ అనుకూలంగా ఉంది కాబట్టి ఆ భూమిని డెవలప్ చేసి దేనికైనా వినియోగించుకుంటే మంచిది. అట్లాగే ఖాళీగా ఉంచినట్లయితే అది కబ్జాలకు గురయ్యే ప్రమాదముంది. అక్కడి క్వార్టర్స్‌ను కూడా ఈ మధ్యనే ఆక్షన్ వేయటం జరిగింది. కాబట్టి ఆ ఖాళీ భూమిని ఉపయోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ కె.పార్థసారథిః అధ్యక్షా, నేను అక్కడ భూమి లేదని చెప్పలేదండీ. మొత్తం 550 ఎకరాల భూమి అక్కడుంది 280 ఎకరాల్లో మేలు జాతి పశు సంపద కోసం దున్నపోతుల్ని, గిత్తల్ని సేకరించి నేషనల్ సర్వీసెస్ కోసం, వీర్యోత్పత్తి కోసం వాటిని పెంచే కార్యక్రమాలు చేస్తున్నాం. 120 ఎకరాలలో 50 ఎకరాలు సాగుకు పనికొస్తుంది కాబట్టి పశుగ్రాసం పెంపకంకోసం వాటిని చిన్నచిన్న రైతులకు లీజుకివ్వట ం జరుగుతుంది. ఇంకొక 130 ఎకరాల బిట్ ఉంది. అందులో మన రాష్ట్రానికే గర్వకారణమైన ఒంగోలు జాతి గిత్తల్ని పెంపొందించటం కోసం ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ ద్వారా ఒక లేబరేటరీని నెలకొల్పటానికి ప్రయత్నం చేస్తున్నాం. వెటర్నరీ కాలేజీ ఏర్పాటు గురించి చెప్పారు. ఇప్పటికే గన్నవరం, తిరుపతిలలో ఆ కాలేజీలున్నాయి. అయితే గౌరవ సభ్యులు చెప్పిన వాటి గురించి ఆలోచించి తప్పకుండా నిర్ణయం తీసుకుంటాం.

## జీరో అవర్

శ్రీ ఎమ్.శ్రీధర్ కృష్ణారెడ్డి(నెల్లూరు)ః అధ్యక్షా, ఎయిడెడ్ పాఠశాలల్లో 2002 సంవత్సరం నుంచి ఉపాధ్యాయుల్ని నియమించుట జరగటంలేదు. వారికివ్వవలసిన కంటింజెన్సీ ఫండ్స్ కూడా ఇవ్వటం లేదు. మా నెల్లూరు నగరంలో 42 పాఠశాలలున్నాయి. ఈ 42 పాఠశాలల్లో మొత్తం 145 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంతమంది టీచర్లు లేనందువల్ల చదువుకునే విద్యార్థులు చదువులో వెనకబడిపోతున్నారు. పైగా ఆ పాఠశాలలు

చాలావరకు పేదలుండే ప్రాంతాల్లోనే ఉన్నాయి. అందువల్ల నేను తెలియజేసేదేమంటే ఆ ఖాళీ టీచర్‌పోస్టులను వెంటనే భర్తీ చేసుకునే అవకాశం వాళ్లకైనా ఇస్తారా లేకపోతే ప్రభుత్వమే డిఎస్‌సి ద్వారా వాటిని భర్తీ చేస్తారా అని విన్నవిస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎన్.ఓదేలు(చెన్నూరు)ః అధ్యక్షా, ఆదిలాబాదు జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం దురదృష్టమేమంటే ఆ నియోజకవర్గం పుట్టినప్పట్నుంచీ ఈ రోజు వరకూ మారుమూల గ్రామాలకు బస్సులు పోలేని పరిస్థితి ఉన్నది. ఈ నియోజకవర్గం నుంచి కార్మిక శాఖ మంత్రి గారు గతంలో ప్రాతినిధ్యం వహించినప్పటికీ బస్సులు నడవలేదు. ముఖ్యంగా బస్సులు నడవకపోవడానికి కారణమేమంటే రోడ్లు లేకపోవడం, దానికి తోడు వరదలు ఎక్కువగా రావడం. ఆ ప్రాంతంలో ప్రధానంగా కత్తెరశాల వాగు, బతుకమ్మ వాగు అనే రెండు వాగుల వల్ల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు అవి పొంగిపోవడంతో వంతెనలు కొట్టుకుపోతుంటాయి. ముఖ్యంగా గత రెండు సంవత్సరాల క్రితం కొట్టుకుపోయిన బతుకమ్మ వాగుకు రెండు సంవత్సరాలు గడచిపోయినా అవసరమైన ఎటువంటి మరమ్మత్తులకూ నోచుకోలేదు. దాని మరమ్మత్తుల కోసం అధికారుల చుట్టూ తిరిగినా, జిల్లా పరిషత్ సమావేశాలలో లేవనెత్తినా ఎటువంటి స్పందనా రాలేదు. దానికోసం నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుయ్యేందుకు గాను.......(ఈ దశలో మైకు ఆపు చేయబడింది.)

మిస్టర్ స్పీకర్ః మీకు ఆన్సర్ వస్తుంది.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డిః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

SRI MD. VIRASAT RASOOL KHAN: Hon'ble Speaker Sir, I would like to bring to the notice of the Government through your goodselves regarding use of drugs in twin cities. The younger generation especially the college students and school students are getting involved in the use of drugs like Brown Sugar, Cocaine, Cherus, Nimbu pani , etc. If this is not controlled, I am sure that the entire system in the society will get spoiled. Once a person is involved in taking of the drugs, he gets arrogant and violent and for want of money he involves himself in extortion, theft and even murder. These drugs are available at pubs and hotels. They are openly sold at various localities of twin cities like Begumbazar, Philkhana, Malkajgiri, Dhoolpet etc. The students who are coming from African countries are carrying these drug and supplying them to the fellow students. The Police, the Task Force and the Anti Narcotic department have completely failed in this matter. Sir, the Minister standing in the House and saying that it is noted will not solve the problem as this is a very serious matter. I want the Hon'ble Minister to note this mater and send me the reply. Thank you.

అధ్యక్షా, మీ డైరెక్షన్ ప్రకారం ముఖ్యమంత్రి గారు కూడా స్పష్టంగా మంత్రులందరికీ చెప్పిందేమిటంటే జీరో అవర్‌లో లేవనెత్తిన అంశాలకు వారం రోజుల లోపల సంబంధిత సభ్యులకు రిప్లై పంపించాలన్నారు. దాని మేరకు వారికి రిప్లై వస్తుంది. Anyhow, we have noted down Sir.

శ్రీ జి.మల్లేష్ః అధ్యక్షా, సాంస్కృతిక రంగాల కళాకారులు, జానపద కాళాకారులు, ఇతర వృత్తుల కళాకారులు, వీధి భాగోతాలు వేసే కళాకారులు ప్రజా నాట్యమండలి కళాకారులు, తదితర కళాకారులు మన రాష్ట్రంలో గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. వారి సమస్యల గురించి గత ఆరు సంవత్సరాలుగా ప్రతి శాసనసభ సమావేశంలో చర్చ

జరుగుతూనే ఉన్నది. వారికి సంబంధించి ప్రభుత్వ విధానమేమిటో స్పష్టం చేయాల్సిన అవసరమున్నది. వృద్ధులైన సాంస్కృతిక కళాకారులందరికీ పెన్షన్స్ ఇవ్వాల్సిన అవసరమున్నది. అందుకు గాను ఆయా రంగాలకు చెందిన వివిధ సాంస్కృతిక కళాకారుల కోసం వంద కోట్ల బడ్జెట్ రిలీజ్ చేసి వారిని ఆదుకోవాల్సిన అవసరమున్నది. సాధారణంగా ఎవరికైనా వృద్ధాప్యం అనేది 60 లేదా 70 సంవత్సరాలకొస్తుంది. కాని సాంస్కృతిక రంగంలోని మహిళా కళాకారులైతే 40, 50 సంవత్సరాలకే వృద్ధురాళ్లైపోతున్న దయనీయ పరిస్థితి ఉన్నది. అందుకే వివిధ రంగాలలోని వివిధ వృత్తుల్లో కొనసాగుతూ వున్న సాంస్కృతిక కళాకారులు, ప్రజా నాట్యమండలికళాకారులు మొదలైన వారు కలిసి వెయ్యిమందికి పైగా ఛలో హైదరాబాదు పేరుతో తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చియున్నారు. గతంలో ముఖ్యమంత్రి గారు, సాంస్కృతిక శాఖ మంత్రి గారు వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. కానీ అమలు చేయలేదు. కనీసం ఇప్పుడైనా వారి సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదుకు వచ్చి రెప్రజెంటేషన్ ఇవ్వడానికి వచ్చిన వారి సమస్యల్ని గతంలోనే అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

ఉ 10.50

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః అధ్యక్షా, పెరిగిన ధరలు, కళాశాలల ఫీజులు, పెట్రోలు మరియు డీజిల్ ధరల పెంపుదల, ఇతరత్రా ఖర్చులతో ఉద్యోగస్తులు తమ కుటుంబాలను పోషించలేకపోతున్నారు. కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి నివేదికను తెప్పించుకుని దాని అమలుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు తొమ్మిదవ వేతన సవరణ సంఘం యొక్క నివేదిక కోసం ఆతృతతో ఎదురు చూస్తున్నారు. చాలా రోజుల నుంచి ప్రభుత్వమే ఆ నివేదిక రాకుండా అడ్డుపడుతోందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సి.యస్.రావుగారి నేతృత్వంలో ఏర్పాటు చేయబడిన 9వ పిఆర్‌సి తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించడానికి ఇచ్చిన సంవత్సరం గడువు కూడా పూర్తయిపోయింది. కానీ ఇంతవరకు నివేదిక రాలేదు. ఉద్యోగ సంఘాలతో అనేకమార్లు పిఆర్‌సి చర్చలు జరిపి తన నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఉద్యోగస్తుల జీతభత్యాల పెంపు, మూలవేతనంలో పెంపు ఎంత శాతం వుండాలో తెలియజేస్తూ నివేదిక సమర్పించాలని ప్రభుత్వం పిఆర్‌సిని ఆదేశించింది , అలాగే పెన్షన్ విధానం కూడా పరిశీలించాలని చెప్పడం జరిగింది. మొన్న ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటులో 9వ వేతన సవరణ సంఘం గురించి, కేటాయింపుల గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు మరింత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి, ఉద్యోగుల నుంచి ఉద్యమం రాకముందే పిఆర్‌సి నివేదికను తెప్పించుకుని దాని అమలుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః గౌరవ సభ్యులు ప్రస్తావించిన విషయాన్ని నోట్ చేసుకున్నాం .

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ)ః ఇది రైతులకు సంబంధించిన విషయం సార్. మా మిర్యాలగూడ ప్రాంతంలో ఇప్పటికీ 50 వేల బస్తాల ధాన్యం కొనే దిక్కులేక, పొలాలలో, కల్లాలలో ధాన్యం పోసుకుని రైతులు కాపలా ఉంటున్నారు. మార్కెట్ యార్డులు మొత్తం మూసేశారు. ఐకెపి కేంద్రాలు మూసేశారు. ట్రేడర్స్ ఖరీదు చేయడం లేదు. ధాన్యం అమ్ముకోవడానికి కూడా పైరవీలు చేయవలసిన పరిస్థితి వచ్చింది సార్. వ్యవసాయ పెట్టుబడులకు డబ్బులు కావాలి, పిల్లల చదువులు, పెళ్లిళ్లకు డబ్బులు

లేకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. దయచేసి వెంటనే ఆదేశాలు ఇచ్చి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఇక రెండో విషయం ఏమంటే – వ్యవసాయ అవసరాలకు, ఇంటి అవసరాలకు రెండింటికీ ఒక రైతు కరెంటు వాడుకుంటే, వ్యవసాయావసరాలకు వాడుకునే కరెంటుకు బిల్లు కట్టడం లేదు కాబట్టి ఇళ్లకు కరెంటు సప్లై ఆపేస్తున్నారు. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా ! ఇంటికి కరెంట్ సప్లై ఆపేయడం దారుణమైన విషయం . మొన్న డిఆర్‌సి మీటింగులో మా ఇన్‌ఛార్జ్ మినిస్టర్‌గారికి కూడా చెప్పాం . కానీ దాన్ని ఇంకా అమలు చేస్తున్నారు. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున రైతుల దగ్గర వున్న ధాన్యాన్ని ఖరీదు చేసేలా, రైతుల ఇళ్లకు కరెంట్ సప్లై ఆపేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను .

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకున్నాం, ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటాం .

శ్రీ ఆరేపల్లి మోహన్ (మానుకొండూరు): అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం, తిమ్మాపూర్ మండలం, నెడుమూరు గ్రామంలో గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టును నిర్మించడానికి ప్రభుత్వం లోగడ భూమి కొనుగోలు చేసింది. ఆ ప్రాజెక్టు నిర్మాణం ఎప్పుడు చేపడతారు? చేపట్టినట్లయితే భూమి కోల్పోయిన రైతులకు గానీ, వారి పిల్లలకు గానీ, వారి వారి అర్హతలను బట్టి అందులో ఏదైనా భృతి కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

శ్రీ యస్. వేణుగోపాలాచారి (ముథోల్): అధ్యక్షా, మంత్రిగారిని చదవమనండి . ఏమి నోట్ చేసుకున్నారో తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్ : వేణుగోపాలాచారి గారూ, మీరు సీనియర్ సభ్యులు, మీకు అన్ని విషయాలు తెలుసు . జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాలను ఏరోజుకారోజు సంబంధిత డిపార్టుమెంట్లకు పంపడం జరుగుతుంది. నిన్న ప్రస్తావించిన అంశాలను ఆల్‌రెడీ ఆయా డిపార్టుమెంట్లకు పంపించామని చెబుతున్నారు. Every day we will send them to the departments concerned. Within the stipulated time, Members will get the replies/answers from the Government. Thank you.

శ్రీ సి. ముత్యంరెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, తమరి ద్వారా ప్రాథమిక/ఇంటర్మీడియేట్ విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకొస్తున్నాను. కాంట్రాక్ట్ లెక్చరర్స్ నియామకం గురించి మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఎన్నో జూనియర్ కాలేజీలను మంజూరు చేయడం జరిగింది. లెక్చరర్స్ కౌన్సిలింగ్ పూర్తయి దాదాపు ఒక నెల అయిపోయింది. 16.7.09 నాటికి నోటిఫికేషన్ ఇచ్చి ఒక నెల అయింది. ఆగస్టు 15 వరకు కూడా ఈ కాంట్రాక్ట్ లెక్చరర్స్ నియామకం జరిగే పరిస్థితులు లేకపోవడం, రెండు నెలలుగా స్టూడెంట్స్‌కు విద్యాబోధన లేకపోవడం మూలంగా ప్రైవేటు కళాశాలలకు వెళుతున్న పరిస్థితులున్నాయి. ఈ జూలై మాసం లోపల కాంట్రాక్ట్ లెక్చరర్స్ నియామకం చేపట్టి ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో యథావిధిగా క్లాసులు నడపాలని కోరుతున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. ఒక వారం లోపల మీకు రిప్లై పంపిస్తాం .

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూల్): సార్, ఇది నా ఒక్కనికి సంబంధించిన విషయం కాదు. ఈ శాసనసభ్యుల పనితీరుకు, పని చేసే విధానాలకు ఏవిధంగా అడ్డం తగులుతున్నారో అనే విషయాన్ని తెలియజేసేందుకు నాకు కొంచెం సమయం ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : సమయం ఉండదు, ఇది జీరో అవర్.

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : అందుకే నేను స్పెషల్ మెన్షన్ అడిగాను సార్. మొన్న 25 వ తారీఖున ఎంపీడిఓ గారి ఇన్విటేషన్ మీద తెలకపల్లి మండలానికి నేను వెళ్లడం జరిగింది. ఆరోజు అక్కడ సోషల్ ఆడిట్ నిర్ణయించారు. నేను అక్కడికి ఉ.10.45 కు వెళ్లాను. 11.30 గంటలకు మీటింగు స్టార్ట్ అయింది. అక్కడున్న గ్రామాలలో జరుగుతున్న అవకతవకల గురించి చర్చించారు. అక్కడ డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్, స్టేట్ రిసోర్స్ పర్సన్, అడిషనల్ పి.డి., ఎంపీడిఓ, మండల్ ప్రెసిడెంట్, జడ్పిటిసి, మిగిలిన అధికారులందరూ వున్నారు. అక్కడి గ్రామాలలో జరుగుతున్న అవకతవకల మీద చర్చలు జరిగాయి. చాలామంది చెప్పుకున్నారు. Most of the time, I was a mute spectator over there. ఎందుకంటే అక్కడ చాలా చక్కగా సోషల్ ఆడిట్ జరిపి తప్పులు వెలికి తీశారు. నడిగడ్డ గ్రామ సర్పంచు వెంకటరెడ్డి మాట్లాడుతూ, నా మీద ఎందుకు రికవరీ పెట్టారని అడిగారు. దాని విషయంలో గవర్నమెంట్ ఆల్‌రెడీ డెసిషన్ తీసుకుంది, రెవెన్యూ రికవరీ యాక్టు క్రింద వసూలు చేయాలని, నేను కాదు నిర్ణయం తీసుకుంది, గవర్నమెంటే డెసిషన్ తీసుకుందని చెప్పాను. మీరు ఇచ్చిన కంప్లెయింట్ ఆధారంగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. అయ్యా, నాకు సంబంధం లేదు, అవకతవకలు జరిగినప్పుడు ఎమ్మెల్యేగా నా ధర్మం నేను చేయాలి, అందుకే నేను కంప్లెయింట్ ఇచ్చానని చెప్పాను.
తాళ్లపల్లి – ఎంపిపి గారి ఊరు. అక్కడ రెండు క్రిమినల్ కేసులు బుక్ చేశారు. రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద దుర్వినియోగం చేయబడిన డబ్బులను వసూలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మళ్లీ మూడు పనులు చేయకుండానే రూ. 4.5లక్షలు దుర్వినియోగం చేసినట్లుగా సోషల్ ఆడిట్‌లో వెల్లడైంది. అక్కడ మావాళ్లు ఎవ్వరూ లేరు నా వెంట వచ్చిన ఒక ఐదారుగురు తప్ప . మిగిలిన వాళ్లంతా వాళ్ల వాళ్లే . ఈ అవకతవకలు, అవినీతికి పాల్పడిన వాళ్లు తోలుకొచ్చిన వాళ్లే వున్నారు. మొత్తం అక్కడ గడ్‌బడ్ చేశారు. పోలీసులకు, వారికి మధ్య scuffle జరిగింది. మాముందు టేబుల్స్ వున్నాయి. మేము ముందుకు రాకుండా పోలీసులు మమ్మలను అడ్డుకున్నారు. షామియానాలు క్రింద పడేస్తుంటే నేను చక్కగా యంపిడిఓ ఆఫీసుకు వెళ్లి కూర్చున్నాను. ఒక అర్థ గంట తర్వాత అధికారులు వచ్చి నాకు చెప్పారు – సార్, ఇక మీటింగు వద్దన్నారు, మేము స్టేట్ లెవెల్‌లో వున్న వారికి ఫోన్ చేశామన్నారు. తర్వాత నేను అక్కడి నుంచి తిరిగి రావడం జరిగింది. సార్, అక్కడ సి.ఐ. గారు ........

(అంతరాయం)

సార్, శాసనసభ్యులకు జరుగుతున్నటువంటి వాటి మీద చెబుతుంటే ఈవిధంగా అడ్డుకోవడం కరెక్టా? అక్కడ అధికారులే వీడియో తీయించారు. ఆ వీడియే టేపును సి.ఐ.గారు తీసుకెళ్లారు. మళ్లీ ఏమైందో ఏమో గానీ – నెక్స్ట్ డే మా గౌరవ మంత్రివర్యులు కృష్ణారావుగారు నాగర్‌కర్నూల్‌లోనే వున్నారు. ఆయన డియస్పీ గారితో మాట్లాడినట్లు తెలిసింది. ప్రొద్దున డియస్పీగారు అక్కడికి వెళ్లారు. ఆయన అక్కడ

మాట్లాడిన తర్వాత నా మీద యస్సీ, యస్టీ యాక్ట్ క్రింద కేసు పెట్టారు. నాకు ఎలాంటి సంబంధం లేకున్నా కేసు పెట్టారు, కేసు పెట్టిన వ్యక్తి ఎవ్వరో కూడా తెలియదు, అక్కడ ఎటువంటి సంఘటనా జరగలేదు. నామీద తప్పుడు కేసు పెట్టడం జరిగింది. ఇదొక్కటే కాదు సార్ . (తన చేతిలో వున్న లేఖ ప్రతిని చూపిస్తూ) ఇది చాలా తీవ్రమైన విషయం సార్. మేము 18.12.2008 నాడు .......

మిస్టర్ స్పీకర్ : జనార్ధన్ రెడ్డిగారు, మీరు సేమ్ ఇన్సిడెంట్ గురించే చెబుతున్నారా ఇప్పుడు కూడా? I
will allow you to speak on one incident only.

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : ఏమి జరిగిందో నేను చెప్పాలి కదా సార్. డిసెంబర్ 18, 2008 నాడు జిల్లాపరిషత్ మీటింగు వున్నది. ....

మిస్టర్ స్పీకర్ : జనార్ధన్ రెడ్డిగారూ, you are a senior Member....

డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి : నన్ను చెప్పనీయండి సార్ . You have to come to our rescue Sir.
ఉ.11.00

MR SPEAKER : You are a senior Member. Although it is Zero Hour, I have allowed you because it is connected with you.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డి: సర్ ఒక్క నిమిషము. నేను డిసెంబర్ 18వ తేది నాడు హౌసింగ్ ఆఫీసుకు వెళ్లాను. వారి మధ్యన కూర్చున్నాను. టీ ఇస్తే త్రాగాను. సమాచారం అడిగితే ఇచ్చారు. నా కారు వద్దకు వచ్చి వీడ్కోలు పలికారు. తెల్లారి సాక్షి పేపర్‌లో నా మీద ఒక ఆర్టికల్ వచ్చింది. మరుసటి రోజు ముఖ్యమంత్రిగారి పేషీకి అధికారిని పిలిపించి కేసు పెట్టమన్నారు. పెట్టనన్నారు. కలెక్టరుగారి ఆఫీసులో టైప్ చేశారు. దానిలో సిసి నెంబర్ అని ఉంది. కలెక్టర్‌గారి ఆఫీసులో టైప్ చేసి నా మీద కేసు పెట్టమని [©]★★ ఆఫీసు నుండి బలవంతం చేయడం ఎంతవరకు సమంజసం?

MR SPEAKER : No allegations in the Zero Hour.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, ప్రతి దానికి ★★ కార్యాలయం అనడం కరెక్ట్ కాదు. నోట్ చేసుకున్నాను.

MR SPEAKER : That will not go into the record. Now Tea break for 10 minutes.

(The House then adjourned at 11.02 am for 10 minutes)

[©] Expunged as ordered by the Chair.

సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

**(The House Re-assembled at 11-17 a.m. with the Hon'ble Deputy Speaker in the Chair)**

MR.DEPUTY SPEAKER:- All the Papers included in the Agenda are deemed to have been laid.

సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

1. A copy in each of the 26th and 27th Annual Reports of the Andhra Pradesh State Housing Corporation Limited for the years 2004-2005 and 2005-2006, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for delay.

2. A copy of the 33rd Annual Report of the Andhra Pradesh State Irrigation Development Corporation Limited for the year 2006-2007, as required under Section-619 of the companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

## 2009, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘముల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI R.VENKAT REDDY(Minister for Co-Operation): Sir, I beg to move.

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2009".

MR.DEPUTY SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2009".

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## ప్రకటన

## (కట్‌మోషన్స్ రిసీవ్ చేసుకొను గడువు గురించి)

MR.DEPUTY SPEAKER:- "I am to announce to the House that Cut Motions on the Demands for Grants 2009-2010 will be received up to 5-00 p.m. on 30th July, 2009.

(INTERRUPTIONS)

## సభాకార్యక్రమము

## (జీరో అవర్‌లో శ్రీ ఎస్. జనార్ధన రెడ్డి ప్రస్తావించిన అంశానికి సంబంధించి)

Janardhana Reddy garu, the issue that you have raised in zero hour has been noted by the Hon'ble Minister that the Government will respond within a week. That is the provision we have in it. Let's not deviate from the procedure.

(INTERRUPTIONS)

All of you please sit down. Please resume your seats. The Hon'ble Speaker has advised me that the issue raised by the Hon'ble Members will certainly be answered by the Government within a week. That is an issue already raised in zero hour. Anything else you wanted to add please give me in writing.

( తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు సభకు అంతరాయం కలుగజేయసాగారు )

జనార్ధన రెడ్డి గారూ, ఒక్క నిమిషం వినండి.

(INTERRUPTIONS)

దయచేసి మీరు కోఆపరేట్ చెయ్యండి. జీరో అవర్‌కు పరిమితమైన సబ్జెక్ట్‌ను దానికే వదిలివేద్దాము. I have already given my ruling from the Chair, the Hon'ble Speaker has also advised. I ycan only advise the Hon'ble Members…... Please resume your seats and do not continue the shoutings.

(INTERRUPTIONS)

MR.SPEAKER : Please resume your seats.

( INTERRUPTIONS )

ఉ. 11.20

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Please sit down.

Dr.N. JANARDHAN REDDY: I want assurance from the Chair.

MR. DEPUTY SPEAKER: All of you please ……… Please co-operate and please resume your seats. రాజు గారు, మీరు ఒక్క నిమిషం కూర్చోండి. The Hon'ble Speaker has also ………

(INTERRUPTIONS)

వినండి ఒక్క నిమిషం. That is an issue …..

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

డా ఎస్. శైలజానాథ్(సింగనమల): అధ్యక్షా, బడ్జెట్ పైన మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మొదటిగా మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రతిపక్ష పార్టీ సభ్యుడు నిన్న చర్చ మొదలుపెట్టిన సందర్భంలో అనేక అంశాలను ప్రస్తావించారు. బడ్జెట్ పైన చర్చకు ఆకాశమే హద్దు అన్నట్లుగా ...

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు దయచేసి కూర్చోండి. ప్లీజ్ సిట్ డౌన్. You are a senior member …….. దయచేసి కూర్చోండి. Denied … There is no opportunity … కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

You know the Rules very well. ……

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

దయచేసి ..... ప్లీజ్ don't continue ....... దయచేసి కూర్చోండి మీరు.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు: మీరు మైక్ ఇస్తే కూర్చుంటాము.

డా. ఎస్. శైలజానాథ్: మీరు ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడారు. ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని ఆయన శంకించారు. ఒక సారి ఆ విషయమ్పై ఆలోచించాలి. అలాగే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలు కూడా ఆలోచించాలి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, ఈ విధంగా కేకలు వేస్తే ఎట్లా?

MR. DEPUTY SPEAKER: What is this Janardhan Reddy garu? No ..

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీ్కవ అంతరాయం)

Please sit down.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క: అధ్యక్షా, ఇక్కడ బడ్జెట్‌పై మాట్లాడుతున్నప్పుడు అవతల సభ్యులు ఏ విధంగా ప్రవర్తించాలనే రూల్స్ గురించి నేను కోట్ చేస్తాను. కౌల్ అండ్ షెక్ధర్‌లో పేజ్ నెం. 309 ప్రకారం " A Member is not to interrupt any Member who is speaking, by disorderly expression, hissing, making running commentaries, or other interruptions or noises or in any other disorderly manner". This is the rule which is focused here.

.. ..... ఈ రూల్ ఇచ్చారు అధ్యక్షా. పర్టిక్యులర్‌లీ స్లోగన్స్ అస్సలు ఇవ్వకూడదు, పేపర్స్ కూడా చూపించకూడదు. ఈ సభలో సీనియర్ సభ్యులున్నారు. వారికి అర్థం కావడం లేదని నేను అనుకోవడం లేదు. కేవలం రాజకీయం చేయడం కోసమే బడ్జెట్ మీద గౌరవసభ్యుడు మాట్లాడుతున్నప్పుడు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు. సభను సజావుగా నడపడానికి మాత్రం కాదని నేను మనవిచేస్తున్నాను.

డాఎస్. శైలజానాథ్: అధ్యక్షా, ఈరోజు మనం ఉన్నది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అని ప్రత్యేకంగా గౌరవసభ్యులకు నేను గుర్తు చేయవలసిన అవసరం లేదు. నిన్న ఏమి మాట్లాడలేదు. అరవై మూడు శాతం ప్రజలు వారికి వ్యతిరేకంగా ఉన్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్ : మీరు దయచేసి కూర్చోండి. మినిస్టర్ ఫర్ లెజిస్లేటిబ్ ఎఫైర్స్ ........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

దయచేసి కూర్చోండి. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్సు

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుచే అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Of-course, ముద్దు కృష్ణమనాయుడు గారు ఏమి మాట్లాడుతున్నారు మీరు?

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా. ఎన్. జనార్థన రెడ్డిచే అంతరాయం)

He is the one who is participating in the discussion ... ఆయనకు మైక్ ఎందుకు ఇచ్చారని అడుగుతున్నారేమిటి? He is quoting a Rule. Yes, sure ...... what is your point of order tell me కూర్చోండి దయచేసి. మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్ ...............

శ్రీ కె. రోశయ్య : సార్, నాకేమీ మాట్లాడాలని ఉత్సాహం లేదు. జనార్థన రెడ్డి గారు ఒకటికి రెండు సార్లు మీరు రెస్పాండ్ అవ్వండీ అంటే నేను రెస్పాండ్ అవడానికి ప్రయత్నించాను. అది ఇష్టం లేకపోతే కూర్చుంటాను. నాకేమీ అభ్యంతరం లేదు. మీకు సభ నడపడం ఇష్టం లేకపోతే ఇలాగే వ్యవహరించండి. ముద్దుకృష్ణమ నాయుడు చెబుతున్నాడు, మైక్ ఇవ్వు అని. ఏమిటా గద్దింపు? ★★ నువ్వు మాట్లాడతావా? నీకు చేత కాదా మాట్లాడడం? నువ్వు పెద్ద ★★? నువ్వు వుంటే కానీ కుదరదనుకున్నావా? ★★ ఉండాలి. ★★ ఉండాలి మాట్లాడడానికి.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే తీవ్ర అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: నీకు★★ ఉండాలి. ఏమి అనుకున్నావు?

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు: మేము మైక్ అడుగుతున్నాము. మేము రిక్వస్ట్ చేస్తున్నాము. మేము డిమాండ్ చేయలేదు. (రోశయ్యను ఉద్దేశించి) వక్రీకరించొద్దు. నువ్వు భయపెట్టి నంత మాత్రాన నేను భయపడను. ★★ఎవరు భయపడతారు?

MR. DEPUTY SPEAKER: This is very .........

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు: సార్, మిమ్మల్ని మైక్ ఇవ్వమని అడిగాము.

ఉ.11.30

(డా.కె.రోశయ్యను ఉద్దేశించి) ★★ మైక్ ఇచ్చేది ★★ ఎమ్మెల్యే గానీ, మంత్రులు గానీ.................

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : మీరు మాట్లాడుతున్నది ఎవరికైనా వినిపిస్తోందా? ఎందుకు చెప్పండి. You are a senior parliamentarian. You advise the Hon'ble Members to sit down. What is this behaviour? This House belongs to everybody. I will give an opportunity to everybody. You cannot get my attention by shouting and dictating me. You cannot. I wanted the Hon'ble Minister for Legislative Affairs to respond. He has volunteered to respond. Please sit down. Let him respond.

(అంతరాయం)

ఒక్క నిమిషం మీరు వినండి. నేను మైక్ ఇస్తాను, మీరు కూర్చోండి. Please sit down.

శ్రీ డి. నరేంద్రకుమార్ : ఆయన మాట్లాడే భాష ఏమిటి సార్?

డా.కె.రోశయ్య : అధ్యక్షా, పెద్దలు జనార్థనరెడ్డిగారు ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన సంఘటన గురించి చెబుతున్నారు. వారు శాసనసభ్యులుగా వారి కర్తవ్య నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు ఉంటే నిబంధనల ప్రకారం ప్రివిలెజ్ మోషన్ ఇవ్వవచ్చు. దానిని స్పీకర్‌గారు కన్సిడర్ చేసి ప్రివిలేజ్ కమిటీకి రెఫర్ చేస్తారా, లేదా అనేది స్పీకర్ చేతుల్లో ఉంటుంది. లేదా జరిగిన సంఘటన గురించి ఈ సభలో ఏమైనా ప్రస్తావన చేయాలనుకున్నప్పుడు స్పీకర్‌గారు సభలో ఉండగా వారు అనుమతించారు. వారు విషయాన్ని కొంతవరకు చెప్పారు. ఇంకేదో మాట్లాడడానికి వారు ప్రయత్నించారు. ఈ సభలో ప్రతి అంశం గురించి ప్రస్తావించడానికి కొన్ని నిబంధనలు పెట్టుకున్నాం . ఆ నిబంధనలను గౌరవించి మీరు ఏదైనా ప్రస్తావించదలచుకుంటే ప్రస్తావించవచ్చు. దానికి అభ్యంతరమేమీ లేదు. అలా కాకుండా, నిబంధనలతో నిమిత్తం లేకుండా కార్యక్రమాలను జరపాలనుకుంటే ..............ఇవ్వాళ ఈ సభలో బడ్జెట్‌పైన రెండో రోజు చర్చ జరగాలి. బీఏసీలో మనమందరం కూర్చొని మనం నిర్ణయించుకున్న విషయం మనకందరికీ తెలుసు. వారు కూడా అప్పుడు ఉన్నారు. ఆ నిర్ణయాల ప్రకారం చేస్తే వారు చెప్పదలచుకున్న మాటలకు అవకాశం వస్తుంది. వారు చేసిన డిమాండుకు ప్రభుత్వంనుంచి సమాధానం వచ్చేందుకు అవకాశముంది. అలా కాకుండా మీరు గద్దించి, మేం గద్దించి, మీరు కేకలుపెట్టి, మేం ప్రతికేకలు పెట్టి కార్యక్రమాన్ని పక్కదారి పట్టించడం తప్ప న్యాయం జరగదు. దయచేసి నేను మీద్వారా వారిని రెక్వెస్ట్ చేస్తున్నాను, ఇటువైపున్నవారిని కూడా కోరుతున్నాను. నిబంధనల ప్రకారం సభను నడుపుకుందాం. మీరు రెయిజ్ చేయదగిన ఇస్స్యూ ఉంటే అది మెన్షన్ చేశారు. అది ప్రివిలెజ్ కిందకు వస్తే మీరు మూవ్ చేయవచ్చు, అందులో తప్పు లేదు. అంతేగానీ జీరో

అవర్‌లో ఛైర్ అనుమతి తీసుకొని కూడా స్పెషల్ మెన్షన్ చేయాలంటే ఒక్క నిమిషమో, అర నిమిషమో స్పీకర్‌గారి అనుమతితో తీసుకోవాలి. స్పీకర్‌గారు తమరిని అనుమతించారు, మీరు మాట్లాడారు. ఆ తరువాత టీ విరామంకోసం సభ వాయిదాపడింది. సభ తిరిగి సమావేశమైన తరువాత మరలా అదే అంశాన్ని మొదలుపెడితే సబబా అని మీరు ఆలోచించుకోండి. ఇప్పటికి కూడా నేను చేసే మనవి ఒక్కటే. మీపట్ల అనుచితంగా ప్రవర్తించి ఉంటే, దుర్మార్గంగా కేసులు పెట్టి ఉంటే అందుకు ప్రొసీజర్స్ ఉన్నాయి. ఎవరి పైన అయినా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేస్ పెడితే ఆ పని అయిపోతుందా? ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది, కోర్టులున్నాయి, అవన్నీ జరగాలి. అంటే ఎవరిమీద ఏ కేసు పెడితే ఆ కేసును ఇక్కడ ప్రస్తావించి విత్‌డ్రా చేయాలంటే ఇక్కడ విత్‌డ్రా చేయడం సాధ్యమేనా? అది కాదు కదా పద్ధతి. నేను కోరేది ఒక్కటే. సభను సజావుగా నడపడానికి సహకరించండి. మీరు ఏ విషయం ప్రస్తావించాలన్నా నిబంధనల ప్రకారం ప్రస్తావించండి. అందుకు జవాబు ప్రభుత్వంనుంచి వస్తుంది.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Speaker Sir,…….

MR. DEPUTY SPEAKER : -I am finding it amusing sometimes that you don't give time even two seconds to respond to the person who is sitting in the Chair. Why don't you have that much patience?

SRI P.KESHAV :- It is not unparliamentary.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః మీరు ఒక్క నిమిషం వినండి . మీరు కూర్చోండి.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER :- The rules are for every Hon'ble Member in this House. మంత్రిగారు మీరు లేవనెత్తిన అంశంపైన సానుకూలంగా స్పందించారు. He has given the right answer. I can only request the Hon'ble Members to come in the right form. If you want to move the Privilege Motion, you are entitled to, within the purview. You know the procedure.

డా.నాగం జనార్ధనరెడ్డి ః అధ్యక్షా, ఎవరిమీద ప్రివిలేజ్ సార్?

శ్రీ ఎం.నర్సింహులు ః సార్, మైక్ ఇవ్వండి.

డా.నాగం జనార్ధనరెడ్డి ః అధ్యక్షా, నేను గత నాలుగు పర్యాయాలుగా శాసనసభ్యునిగా ఎన్నికైనాను. అంటే అక్కడున్న ఎస్సీ, ఎస్టీలు నన్ను అభిమానించి నన్ను ఈ సభకు ఎన్నుకున్నారు. నా రక్షణకు రావలసింది ప్రభుత్వం కాదు, మీరు రావాలి. ముఖ్యమంత్రి కార్యాలయంనుంచి నామీద కేసుకు పురమాయిస్తే..........

(అంతరాయం)

ముఖ్యమంత్రిగారు ఒక మాటన్నారు.

MR. DEPUTY SPEAKER: You have already explained that. Please sit down.

డా . నాగం జనార్ధనరెడ్డి : ఈ సభలో నేను మిమ్మల్ని చూడదలచుకోలేదు, సభకు రానివ్వనని ముఖ్యమంత్రిగారు అన్నారు. అయినా ప్రజలు నన్ను శాసనసభ్యునిగా ఎన్నుకుని పంపించారు. నా హంబుల్ రెక్వెస్ట్.............

MR. DEPUTY SPEAKER: You want the House to come to your rescue. Hon'ble Speaker himself has advised that it will be taken care of. He himself has given protection. Why are you getting afraid?

డా.నాగం జనార్ధనరెడ్డి : అధ్యక్షా, ఒక్క నిమిషం ఇవ్వండి. నన్ను కంప్లీట్ చేయనివ్వండి. నేను ప్రజాప్రతినిధిగా అక్కడివారి ఆహ్వానంమేరకు అక్కడకు వెళ్లడం జరిగింది. పని చేసేందుకు శాసనసభ్యునిగా నాకు స్వేచ్ఛ ఉండాలి. అక్కడ మీటింగ్‌కు వెళ్లినందుకు నామీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసు పెడతాను అంటే ఎలా? అంతకు ముందు జరిగిన డిఆర్‌సీ మీటింగులో ఒకాయన లేచాడు. ఆ విధంగా మా నోరు మూయించడానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం, ఆ చట్టాన్ని ఉపయోగించడం మంచిది కాదు. శాసనసభ్యునిగా మీ రక్షణ కోరుతున్నాను. We want a ruling. ప్రభుత్వం మామీద కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టి, మమ్మల్ని జైలుకు పంపించే పని చేస్తుంటే మేం మా విధ్యుక్త ధర్మాలను ఏవిధంగా నిర్వర్తించాలి? You have to come to our rescue.

MR. DEPUTY SPEAKER : I am giving an assurance. Definitely we will come to your rescue and protect you. దయచేసి మీరు కూర్చోండి.

DR.N.JAYAPRAKASH NARAYAN : Sir, Point of order.

MR. DEPUTY SPEAKER :- Let us not continue it, Jayaprakash Narayana Garu, You please leave it there.

(Then Shri Jayaprakash Narayan took his seat.)

**2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)**

**2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై రెండవరోజు సాధారణ చర్చ**

డా.ఎస్.శైలజానాథ్ : అధ్యక్షా, నిన్న జరిగిన సభా కార్యక్రమం కొనసాగింపులో భాగంగా బడ్జెట్‌పైన చర్చలో మాట్లాడేందుకు నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు. కాకపోతే నిన్న తెలుగుదేశం పార్టీ వైపునుంచి మాట్లాడినవారు అనేక విషయాలను ప్రస్తావించారు. బహుశా ఒక సందర్భంలో ఆకాశమే హద్దు అని బడ్జెట్ చర్చలో ఆకాశమే హద్దు అని రకరకాల అంశాలను, పేర్లను, చివరికి ఇటీవల జరిగిన ఎన్నికల చట్టబద్ధతను కూడా ప్రశ్నించారు. ఈ సభలో ఉన్న మనందరినీ ఈ రాష్ట్రాన్ని కాపాడేవారుగా రాష్ట్రంలోని ప్రజల జీవితాన్ని బాగుచేసేవారిగా భావించి అన్ని పార్టీలకు చెందినవారిని ఇక్కడికి పంపారు. అది కూడా ఒక ఫ్రేమ్డ్ స్ట్రక్చర్‌లో పంపారు. ఊరికే ఆషామాషీగా పంపలేదు. అప్పుడప్పుడు చాలాసార్లు ప్రజాస్వామ్య స్ఫూర్తి గురించి మాట్లాడుతుంటారు. నేను వింటూనే ఉంటాను. అవన్నీ గమనించినపుడు ఆశ్చర్యంగా ఉంటుంది. నేను ఈరోజు మూలాల్లోకి వెళ్లను గానీ ఎవరికైనా ఇంటరెస్ట్ ఉంటే మాట్లాడుకుందాం . డెమాక్రటిక్ సిస్టంలో పార్టిసిపేషన్, డెమోక్రటిక్ సిస్టంలో ప్రధానంగా రెప్రజెంటేటివ్ డెమోక్రసీలో మా ప్రభుత్వం పనిచేస్తుంది.

ఉ.11.40

ప్రధానంగా రిప్రజెంటేటివ్ డెమొక్రటిక్ సిస్టమ్‌లో ఈరోజున ప్రభుత్వం పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. నిన్న గౌరవ సభ్యులు ఏమన్నారంటే 63 శాతం మంది ప్రజలు మీ ప్రక్కన లేరని అన్నారు. ఎంత చక్కటి మాట. నిజానికి ఈరోజున మీ ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఒకసారి రాజనీతి శాస్త్రం పైన, రాజ్య ఆవిర్భావం పైన, రాజ్య ఆవిర్భావ పరిణామం పైన మీ అందరికీ ఒక క్లాసు తీసుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం. డెమొక్రటిక్ సిస్టమ్ గురించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గురించి మరొక్కసారి చెప్పించుకోవలసిన దుర్గతి వాళ్లకు పట్టినందుకు నేను బాధపడుతున్నాను. అందుకు క్షంతవ్యుడిని. ఇది ఏక పార్టీ పరిపాలన కాదు, 2020 సంవత్సరం దాకా మేమే ఉంటామని కలలు కనడానికి. ఇది ఒక ఏక పార్టీ వ్యవస్థ కాదు. ఈ దేశంలో గానీ ఈ భూగోళం మీద గానీ అనేక అనేక పరీక్షలకు తట్టుకొని నిలబడి అత్యున్నత రాజ్య స్వరూపం ఏదన్నా ఉంటే అది డెమొక్రటిక్ మార్గమే తప్ప ఇంకేదీ కాదని నిరూపించిన నేపథ్యంలో ఉన్న most popular, one of the biggest .......

(శ్రీ పి.కేశవ్‌చే అంతరాయం)

కేశవ్ గారికి డెమొక్రసీ అంటే ఇబ్బంది పాపం. ఆయన పేరు చెప్పినందుకు ఇబ్బంది ఏమీ లేదు. రూల్ పొజిషన్ చెబుతాను. ఇక్కడ ఎవరినీ తిట్టలేదు. **I am not misquoting.** వాళ్లు చెప్పిన మాటలను అశేష ప్రజా బాహుళ్యం వింటోంది. ఇక్కడ పోటీ జరుగుతున్నది. బహుళ పార్టీ వ్యవస్థలో, బహుళ పార్టీలు రాజకీయ రణ రంగంలో తలపడతాయి. ఒక్కొక్కసారి అవి కూటములు గాను, మరొక్కసారి కేవలం పార్టీలు గాను అవి ఎన్నికల రణరంగంలో తలపడతాయి. ఇక్కడే వాస్తవానికి లెక్కల్లో మాయాజాలంలో ఆరితేరిన పార్టీకి సంబంధించిన సభ్యులు బహుశా ఆ విషయం తప్ప ఇంకేమీ మాట్లాడరు. కొన్ని లెక్కలు మాట్లాడుకుందాం. 2009 ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి 36.53 శాతం ఓట్లు వచ్చాయి. తెలుగుదేశం పార్టీకి 28.03 శాతం ఓట్లు వచ్చాయి. వీళ్లతో కలిసి నడిచిన టిఆర్ఎస్ పార్టీకి 3.99 శాతం ఓట్లు వచ్చాయి. లెఫ్ట్ పార్టీలకు 2.52 శాతం ఓట్లు వచ్చాయి. నేను ఏమనుకున్నానంటే బహుశా ఈ మహా కూటమి పేరు మీద యుద్ధంలో తలపడ్డ ముగ్గురికి కూడా సమ్మేళనంలో ఎక్కువ ఓట్లు ఉన్నాయేమో, ప్రతిపక్ష నాయకులు భుజబలం చూపిస్తారేమో అనుకున్నాను. అన్నీ గుంపు వేసినా 33.54 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడే ఒక తిరకాసు ఉంది. మిగతా పార్టీల ఓట్లన్నీ లెక్కేసుకుని కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేని ఓట్లు లెక్కేసుకుని ఇన్ని ఓట్లు మీకు వ్యతిరేకంగా వచ్చాయని చెప్పారు.

కొంచెం వెనక్కు వెళితే 1999 ఎన్నికల విషయం నాకు గుర్తులేదు గానీ గౌరవ తెలుగు దేశం పార్టీ సభ్యులకు గుర్తు ఉండే ఉంటుంది. ఆరోజు స్నేహితులుగా ఉన్న బిజెపి పార్టీకి కూడా గుర్తు ఉండే ఉంటుంది. బహుశా 99.99 శాతం ఓట్లు వాళ్లకు వచ్చాయని కలలు కంటున్నారేమో. ఆరోజున వాళ్లకు వచ్చిన ఓట్లు ఒకసారి గుర్తు చేసుకుంటే నాకైతే ఆశ్చర్యమేసింది కేవలం 43.87 శాతం ఓట్లతో గెలిచిన పార్టీ. దాన్ని మరచిపోరాదు. బిజెపితో కలిసి లెక్కేసినా ఎందుకంటే కలిసి ప్రయాణం చేసారు కాబట్టి. వాడుకొని వదలి వేయడం బాగా తెలిసిన వాళ్లు. ఏదన్నా అవసరం వస్తుందనుకున్నా ఆరోజు కరివేపాకుగా మిగిలిపోయిన బిజెపితో కలిపి 47.54 శాతం ఓట్లు వచ్చాయి. మిగతా 53.43 శాతం ఓట్లు ఎవరికి అనుకూలంగా ఉన్నాయి. ఆరోజున బహుశా చంద్రబాబునాయుడు గారి పార్టీకి, పాత మిత్రులకు వ్యతిరేకంగా ఉన్న విషయాన్ని మరచి పోయారేమో నాకైతే అర్థం కావడం లేదు. ఆర్థిక మాంద్యం కాలంలో తెలివితేటలకు కూడా మాంద్యం వచ్చిందేమో నాకు అర్థం కాదు. ఇంకొక లెక్క చూస్తే మేధావులు అంతా చెప్పారు. గడచిన మూడు ఎన్నికల్లో దాదాపు 30 శాతం మంది ప్రజలు ఎన్నికల్లో పాల్గొనలేదు. అంటే 30 శాతం ప్రజానీకం ఈ దేశంలో, ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఉన్నారని భావించాలా? లేదా 28 శాతం ఓట్లే వచ్చిన తెలుగుదేశం పార్టీ లాంటి పార్టీలు అవసరం లేదని చెబుతున్నారని భావించాలా చెప్పాల్సిన బాధ్యత వాళ్లకుందని నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, కడుపు ఆక్రోశం తప్ప, అధికారం దక్కలేదనే మంట తప్ప ఇంకొక్క బాధ గానీ ఇంకొక్క రేషనాలిటీ గానీ నాకే మాత్రం కనిపించలేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పు అన్నది అంతిమంగా ఉంటుంది. దానికి ఒక చట్టం ఉంటుంది. ఆ చట్టానికి లోబడే అందరూ పనిచేస్తున్నారు. ఆ చట్టం లిఖిత రాజ్యాంగ కలిగిన అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం ఈ ప్రపంచంలో కేవలం భారతదేశం మాత్రమేనని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ఆ శాసనం చేయబడ్డ, శాసనంచే నిర్మించబడ్డ రాజ్యాంగం వలన వచ్చిన రూల్సు ప్రకారం ఆ చట్టాల పరిధిలో ఎన్నుకోబడ్డ మేము సంపూర్ణమైన రిజర్వేషన్ కలిగి ఉన్నామని చెప్పడానికి గర్వపడుతున్నాను. తమకైతే ఒక న్యాయం, వేరే వాళ్లకైతే ఒక న్యాయమనే నీతి సూత్రాన్ని కొత్తగా రాజనీతి శాస్త్రంలో కలిపిన వాళ్లు తెలుగుదేశం పార్టీ వాళ్లు అని చెప్పడానికి నేనే మాత్రం సంకోచపడటం లేదు. బహు

కాలాల పాటు ప్రపంచ రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ మిగిలి పోతుంది. ఎప్పుడు ఏది అవసరమొస్తే ఆ పని చేయడం, ఎప్పుడు ఏ వాగ్దానం పడితే ఆ వాగ్దానం చేయడం, ఎప్పుడు ఎవరితో కలవాల్సి వస్తే వాళ్లతో కలవడం బహుశా ఒక ఇటాలియన్ రాజు అవసరమొచ్చినప్పుడు సమయానుకూలత కలిగి ఉండాలి అని చెప్పారు. సమయానుకూలత అంటే నేనేమి అనుకున్నానంటే ప్రజలకు మేలు చేయడానికి, ప్రజల హక్కుల్ని కాపాడడానికి, పేద ప్రజల భవిష్యత్తును నిర్మించడానికి సమయానుకూలత అవసరం గానీ కేవలం అధికార దుగ్ధతో అధికార కాంక్షతో మాట్లాడటం సమయానుకూలత అనుకోవటం కరెక్టు కాదని నేను భావిస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు అభ్యంతరం తెలిపారు)

అంత బాధెందుకు? మాట్లాడినప్పుడు లేదా, మాటలు తిరిగి వెనక్కు వస్తున్నప్పుడు ఆ మాత్రం కూడా జ్ఞానశుద్ధి లేకపోతే నేను చేయగలిగింది ఏమీ లేదు. ఇంకొక మాట చెబుతాను. ఒకసారి ఎన్నికల్లో ఓడిపోయారు. ఓడిపోయిన తరువాత ప్రజలు గమనిస్తున్నారు, ఓటమికి సరియైన కారణాలు వెతుక్కున్నారా? సరియైన కారణాలు వెతుక్కోవడానికి ఏ మాత్రం సంసిద్ధంగా లేని ఈ పార్టీ గురించి మాట్లాడాల్సి వచ్చినందుకు నేను సిగ్గు పడుతున్నాను. ఈ మధ్య పేపరులో చూశాం. పిఆర్‌పి వల్ల మేము ఓడిపోయాం, లోక్‌సత్తా పార్టీ వల్ల మేము ఓడిపోయాం. ఈవిఎం మిషన్ల వల్ల మేము ఓడిపోయాం. 2004 వ సంవత్సరం ఎన్నికలను ఒకసారి గుర్తు తెచ్చుకుంటే ఆరోజున ఈ రాష్ట్రం యావత్తు ఒక పుకారు విన్నది. ఆరోజున్న శ్రీమాన్ ముఖ్యమంత్రి గారు ఎలక్ట్రానిక్ మిషన్లని ఎక్కడ ఉన్నా సరే సైకిల్ గుర్తుకే ఓటు వేయమని ప్రచారం చేస్తే అప్పటి ముఖ్యమంత్రి గారు అన్న మాట చెబుతాను. ఈ ప్రపంచంలోనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ల పద్ధతి అత్యంత గొప్పది, ప్రపంచమంతా దీన్ని చూస్తున్నారు చేయాలనుకుంటే అని చెప్పిన ఆ సుద్దులు, ఆ సూక్తి మరొకసారి ప్రజలు లాగి లెంపకాయ కొట్టేటప్పటికి ఈవిఎంల పైన పడ్డ సంగతి గుర్తుంచుకోవాలి.

ఉ. 11.50

అధ్యక్షా, గ్రేటర్ ఎన్నికలకు సమాయత్త సభల్లో పాల్గొంటున్నప్పుడు పాటలు విన్నాము. లోక్‌సత్తా పార్టీ ఒక ఐడియాలజీతో ముందుకు వచ్చిన పార్టీ. కేవలం బలంగా బ్రహ్మాండమైన బలం వుందనుకుంటే, నా ఉద్దేశం ప్రకారం హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలో, విశాఖపట్టణం లాంటి పెద్ద పట్టణాల్లో, ఇంకా పట్టణ ప్రాంతాల్లో అక్కడక్కడ సముచితమైన ఇన్‌ఫ్లూయెన్స్ కలిగి వుండవచ్చు గాని.. వాళ్లు పోటీ చేయడం వల్ల మేము ఓడిపోయామని చెబుతున్నారు. అంతేకాదు, పీఆర్పీ వల్ల మేము ఓడిపోయామంటున్నారు. ఒక్కసారి the swing of the polling గమనిస్తే, ఎన్నికల సరళిని గమనిస్తే, అనేక సర్వేలు చెప్పాయి. పీఆర్పీ పార్టీకి దాదాపు పదిహేను నుంచి పద్దెనిమిది శాతం ఓట్లు పోతున్నాయి. అదేవిధంగా ఐబిఎన్, సిఎన్ఎన్ సర్వేల్లో స్పష్టంగా చెప్పారు. 7 శాతం ఓట్లు తెలుగుదేశం పార్టీవి పీఆర్పీ వైపు డౌన్ అవుతున్నాయని. అంటే మిగిలిన పది శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీవి అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఓడిపోయిన తరువాత నెపాన్ని తనపైన నెట్టుకోలేక.. అధ్యక్షా, ఇక్కడ మా నాయకుడి గురించి ఒక్క మాట చెప్పుకోవాలి. ఎన్నికలకు ముందు మా నాయకుడు ఏమని చెప్పాడంటే, ఈ ఎన్నికలు నావి, గెలుపు ఓటములకు నేనే బాధ్యుడిని అని మా ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారు చెప్పారు, అందుకు మేము గర్వపడుతున్నాము. అట్లాగే చంద్రబాబు నాయుడి గారి పార్టీకి తాను అధ్యక్షుడిగా వున్న వ్యక్తి, దాని గెలుపు ఓటములకు ప్రధానమైన బాధ్యత వహించవలసిందిగా నేను కోరుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ఇది నేను రగిల్చిన అగ్ని కాదు, ఇది నేను గీచిన విషయం కాదు. ఈ విషయాన్ని సదరు గౌరవ తెలుగుదేశం శాసనసభ్యుడు ఎత్తిన మేరకు మాత్రమే ఇన్ని విషయాలు మాట్లాడుతున్నాను. ఇప్పటికీ నేను తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఒక మాట చెబుతున్నాను. వాస్తవ కారణాలు వెతుక్కోండి. మీలో లోటుపాట్లు ఏమన్నా వుంటే వాటిని సరిదిద్దుకోండి. అవసరమైతే నాయకత్వాన్ని మార్చుకోండి. ఓడిపోతే, ఓటు ట్రాన్స్‌ఫర్మేషన్ జరగలేదంటారా? అధ్యక్షా, ఇక్కడొక మాట చెప్పాలి. మహాకూటమి వల్ల లాభపడ్డవాళ్లు ఎవరైనా వున్నారంటే, కేవలం తెలుగుదేశం పార్టీ వాళ్లు. ఓట్లు కోల్పోయిన వాళ్లు టిఆర్ఎస్, లెఫ్ట్ పార్టీలు. సీట్లు కోల్పోయిన వాళ్లు కూడా టీఆర్ఎస్, లెఫ్ట్‌పార్టీల వాళ్లే... అధ్యక్షా, I am not yielding.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీ గౌరవ సభ్యులు శ్రీ పి. కేశవ్ గారు మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు)

SRI P KESHAV : Sir, I am on a Point of Order.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : శైలజానాథ్ గారూ.. ఒక్క నిమిషం. He is on a Point of Order. Yes, tell me. Please address the Chair.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, శైలజానాథ్ గారికి కాంగ్రెస్ పార్టీ తరపున మాట్లాడటానికి టైం ఇచ్చారు...

MR. DEPUTY SPEAKER : What is the point of order? Please quote the rule.

SRI. P. KESHAV : Sir, Rule No. 320. Sir it sayC that "No allegation of a defamatory or incriminatory nature shall be made by a Member against any person unless the Member has given intimation to the Speaker and also to the Minister concerned. " Sir, here, a reference has also made about Chandrababu Naidu Garu. Sir, how could the Chair allow it? Sir, I would also like to quote Rrule-348…

MR. DEPUTY SPEAKER : No.. Overruled. Sailajana§æþh garu.. Please continue.

(Interruptions from Sri. P. Keshav)

MR. DEPUTY SPEAKER : See, you should not deviate from the practice.

SRI. P. KESHAV : Why Sir…

MR. DEPUTY SPEAKER : You cannot quote two rules at the same time.

SRI. P. KESHAV : We would like to bring to your notice because the House is deviating from the real issue.

MR. DEPUTY SPEAKER : Tell me, what is that you want to say?

(INTERRUPTIONS )

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, బడ్జెట్ మీద డిస్కషన్ జరిగిందంటే మాకు అభ్యంతరం లేదు. టైం అలాట్ చేయండి...

(INTERRUPTIONS)

శ్రీ దానం నాగేందర్ ః సార్, కేశవ్ గారు మాట్లాడుతూ ఏం చెప్పారంటే, డెరోగేటరీ గాని లేకపోతే వేరే వాళ్ల మీద ఎలిగేషన్స్ పెడుతున్నారు. But he has not named anybody Sir.

SRI. P. KESHAV : Please go through the records. You can find it.

MR. Dy. SPEAKER : Please sit down. Nothing derogatory. I am going through that. Its O.K. Sailajanath garu… let us continue with the Budget.

డా.ఎస్. శైలజానాథ్ ః అధ్యక్షా, నేను ఇన్ని విషయాలు మాట్లాడింది. ఏదో తెలిసిన విషయాలు చెబుదాం. అలోచించుకుని సరిదిద్దుకుంటారని చెప్పాను. ఆ అవకాశం కూడా వాళ్లే ఇచ్చారు, నేనేం తీసుకోలేదు. ఈ రోజున..

('ముందు బడ్జెట్ గురించి మాట్లాడండి' అని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అన్నారు )

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

### 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై రెండవరోజు

సాధారణ చర్చ

థాంక్యూ వెరీమచ్ .. అందులో కొద్దిమందికైనా సబ్జెక్టు పట్ల ఇంట్రెస్ట్ వుంది. ఈ రోజున మా నాయకులు ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి గారి నాయకత్వంలో, అదేవిధంగా మా ఆర్థిక శాఖామాత్యులు శ్రీ కె. రోశయ్య గారి కృషిమేరకు ప్రవేశపెట్టబడిన బడ్జెట్లో నిన్న చెప్పిన మాదిరిగా కేవలం అంకెలుగా చూస్తే మాత్రం దాంట్లో ఏం అర్థం కాదు. అంకెలనేవి అంకెలుగా పరిశీలించినప్పుడు, దాంట్లో అంకెలు తప్ప, కొన్ని స్లిప్పులు తప్ప ఏం కనపడవు. ఇక్కడొక మాట చెప్పుకోవాలి. సోక్రటీస్ అనే పెద్దాయన ఒక మాటంటారు. "గ్రంథపఠనం ద్వారా, పుస్తకాలు చదవడం ద్వారా సమాచారాన్ని సేకరించవచ్చు". "జ్ఞానం సంపాదించాలంటే జరుగుతున్న సత్యాన్ని కూడా తెలుసుకోవాలి" అని చెప్పాడు. సత్యాన్ని గురించి తెలుసుకోండి, అన్వేషించండి. అధ్యక్షా, అంతే కాకుండా, ఇంకొక మాట చెప్పాడు. చెడ్డ అనే విషయం తెలిసిన తరువాత, జ్ఞానం సంపాదించినవాడెవడూ కూడా ఆ చెడ్డ చేయడానికి, కీడు చేయడానికి సాహసించడు అని సోక్రటీస్ గారు చెప్పారు. అట్లా తెలుసుకున్న విషయాన్ని, సత్యాన్ని ప్రజల కోసం ఉపయోగపడే నాయకత్వం క్రింద మేము పనిచేస్తున్నాము. కాబట్టి, సత్యం గురించి మాట్లాడటానికి మనం ముందుకు పోదాం. అధ్యక్షా, ఈ రోజున నిన్న మనం అనుకున్నట్లుగా ఏ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గాని, ఏ దేశ ఆర్థిక వ్యవస్థ గాని ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో విడివిడిగా లేదనే విషయాన్ని మనం గుర్తు చేసుకోవాలి. చాలా తేలిగ్గా అంకెలు మారతాయి. అభివృద్ధి రేటు తగ్గిపోయింది, 5.56 కు, 5.58 కి వచ్చింది, ఏం చేస్తున్నారు మీరు? అంటే ఒక్కసారి కళ్లు తెరిచి చుట్టుప్రక్కల ఏం జరుగుతుందో పరిశీలించాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు )

వాళ్లకు అంత ఆలోచన చేసే ఓపిక వుంటే, వాళ్లు అక్కడ వుండే వాళ్లు కాదు. ఈ రోజున ఈ ప్రపంచంలో వున్న గ్రోత్ రేట్‌ను ఆర్థికాభివృద్ధిని గమనిద్దాము. నేను మాంద్యాన్ని దృష్టిలో పెట్టుకుని, బుద్ధిమాంద్యం గురించి మాట్లాడటం లేదు, కేవలం ఆర్థిక మాంద్యం గురించే మాట్లాడుతున్నాను. Most advanced country, ఈ ప్రపంచానికి నాయకుడిగా చెలామణి అయ్యే దేశం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా. 2007 వ సంవత్సరంలో 2 శాతం గానూ, 2008 లో 1.1 శాతం గానూ వున్న గ్రోత్ రేట్ 2009కి వచ్చేసరికి –2.6 గా పడిపోయిన సంగతిని గుర్తు పెట్టుకోవాలి. No country is exempted. జర్మనీ –6.2, ఫ్రాన్స్ –3, ఇటలీ –5.1, స్పెయిన్ –4, జపాన్ –6 గా వుంది. పోనీ నోరున్నది అరవడానికనుకున్నా, నవ్వడానికి కూడా అని చూసే వాళ్లకు అర్థమవుతుంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లో – 4.2 శాతంకు ఎకనమిక్ గ్రోత్ తగ్గిన విషయాన్ని నేను ఇక్కడ గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, నేను చెప్పిన అమెరికా, ఈ పేర్లన్నీ కూడా బహుశా చాలా మందికి డ్రీమ్ కంట్రీలుగా వుంటాయి. వాళ్లందరూ కూడా భవిష్యత్ జీవితంలో ఒక్కసారి అక్కడి దాకా పోయొస్తే బాగుంటుందని కూడా అనుకునే వాళ్లుంటారు. ఈ నేపథ్యంలో పరిశీలించినప్పుడు, మైనస్‌ల్లోకి పోకుండా, అప్పులతో చేతికిచ్చినా, దాదాపు 22 వేల కోట్ల రెవిన్యూ లోటుతో చేతికందించిన ఈ రాష్ట్రాన్ని, దాదాపు రెండు వేల కోట్లకు పైగా మిగులు రెవిన్యూ వరకు తీసుకువెళ్లి అభివృద్ధి రేటును కూడా 5.68 శాతానికి.. I am subject for correction.. ఆ శాతం నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీది, రోశయ్య గారిది, మా నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారిదని చెప్పడానికి నేను సంతోషపడుతున్నాను.

మ.12.00

అధ్యక్షా, అంతే కాకుండా చాలా ఉరామరికగా లెక్కలు మేం వింటున్నాం. వీటన్నింటిని తడమవలసిన ఆలోచనలతో దేనిని తడుముకోలేక చేదు తడుముకుని పోయిన సంగతి గమనించాలి. ఒక దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క అంతిమ లక్ష్యం ఏమైవుంటుందని వారనుకున్నారేమో నాకు తెలియదు కాని బహుశా 1995 వ సంవత్సరంలో ఎప్పుడైతే అధికార పగ్గాలు, ఆర్థిక పగ్గాలు తెలుగు దేశం పార్టీ చేతుల్లోకి వెళ్లాయో ఆ రోజునే ఈ దేశంలో గాని ఈ రాష్ట్రంలో గాని ఇది ఒక సంక్షేమ రాష్ట్రమని, దీనిని అభివృద్ధి దిశకు తీసుకు వెళ్లాలి, ఇది ఒక శ్రేయా రాజ్యమనే విషయాన్ని పూర్తిగా మరచిపోయిన నేపథ్యంలో తిరిగి మా కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాతనే సంక్షేమ రంగానికి, అభివృద్ధి రంగానికి సముచిత స్థానం కేటాయించి మళ్లీ పట్టాలు ఎక్కించి మిగులు దిశగా చెప్పుకునేంత గొప్పగా రెవెన్యూ లోటు లేకుండా తీసుకువెళ్లిన ఘన త మా కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇప్పుడే కాదు ఎప్పుడైనా సరే ద్రవ్యాన్ని ఏ విధంగా మేనేజ్ చేయాలి, రాజ్యాన్ని ఏ విధంగా నడపాలి, సంక్షేమాన్ని ఏ విధంగా కాపాడాలి, సంక్షేమంతోపాటు అభివృద్ధిని ఏ విధంగా తీసుకు వెళ్లాలనే పాఠాలు గాని ఆ చరిత్ర గాని, సలహాలు గాని మీరు మా దగ్గర నుండి పొందాల్సిందే గాని మీ దగ్గర మేం నేర్చుకోవడానికి ఏం లేదు. మేమే దానికి పయనీర్స్. We are experts, we are responsible to the entire masses of the Andhra Pradesh అని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

అంతే కాదు మా గురించి చెప్పకోవలసి వస్తే ఒప్పుకోవడానికి బహుశా మీకు మనసు లేకపోవచ్చు. అనేక దేశాలకు రాబోయే రోజులలో దశ దిశ నిర్దేశించే రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్, అది కూడా రాజశేఖర్ రెడ్డి గారు మరియు రోశయ్య గారి నాయకత్వంలో రాబోతుంది.

అధ్యక్షా, చాలావరకు వివిధ పార్టీల వారు ఏమనుకుంటారంటే తమ పార్టీ అధికారంలోకి వస్తేనే తమ ఇష్టం వచ్చినట్లు ఉండవచ్చు, తాము ఇరవై, ముప్పై సంవత్సరాలకు స్కెచ్‌లు గీసుకోవచ్చని అనుకోవడం కాదు. ఒకసారి మనం ప్లేటో గారి విధాన పద్ధతులను పరిశీలించినవట్లైతే రాజ్యానికి రాజు గాని రాజ్యానికి ప్రభుత్వం గాని సంరక్షకుడనే విషయం తప్ప దాని యజమానులుగా ఎప్పుడూ చెప్పలేదు. బహుశా యాజమాన్యంగా స్వీకరించారు కాబట్టే మనసులో మాటగా ఇరవై ఏళ్ల వరకు కూడా ఈ రాజ్యాన్ని మా ఇష్టం వచ్చినట్లుగా మలుస్తామని కలలు కన్నారు, ప్రజలు లాగి బయట పడేశారు, ఆ విషయం గమనించాలని కోరుతున్నాను.

ఇంకొక మాట మాట్లాడుతూ రైతుల పట్ల ఎంత ప్రేమ వలకపోశారు? మాకైతే ఆశ్చర్యం వేసింది. 2004 సంవత్సరంలో మా నాయకుడు రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరు క్షణం నుంచే వ్యవసాయ రంగానికి, రైతులకు ప్రాధాన్యతనిచ్చాం. ఈ సామాజిక పరివర్తనలో, సామాజిక భాగస్వామ్యంలో రైతుకు సముస్థానం కల్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. ముప్పై ఆరు లక్షల పంపు సెట్లకు మా ప్రభుత్వం ఉచిత కరెంటును ఇచ్చింది. అందులో మీ పంపుసెట్లన్నీ వున్నాయి, వాటికంతా కూడా మా ప్రభుత్వం ఉచిత కరెంటునిచ్చింది. అంతే కాకుండా తాజాగా ఏ రకమైన మినహాయింపులు లేకుండా అందరికీ వర్తించే విధంగా ఇచ్చాం అది మీరు మర్చిపోతే ఎట్లా? కనీసం మీరు మోటరు వేసినప్పుడైనా గాని ఆ మోటారు రాజశేఖర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి అని అంటుంటే మీకు వినబడటం లేదా అని అడుగుతున్నాను. తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు రైతులపైన కరెంటుకు సంబంధించి చోరీ కేసులు, దొంగతనం కేసులు పెట్టారు. ఆ దొంగతనం కేసులను మాఫీ చేసింది మా ప్రభుత్వమే. మా ప్రభుత్వం రైతులను రైతులుగా గుర్తించింది, రైతుల ఆత్మాభిమానాలను కాపాడింది. రూ.1287 కోట్లు రద్దు చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీదే. నాకు తెలిసి తెలుగు దేశం పార్టీ వారు కూడా లక్షలాది మంది లాభపడి వుంటారు. ఈ రాష్ట్రంలో ముప్పై లక్షల మంది కౌలు రైతులకు ఋణాలు ఇచ్చాం. రైతాంగానికి పావలా వడ్డీపై ఋణాలు ఇచ్చాం.

ఇక అప్పుల విషయానికి వస్తే మేము రాష్ట్ర ప్రజలకు ఎన్ని అప్పులు ఇచ్చాం? 2007-2008 సంవత్సరంలో రూ.22,650 కోట్లు రైతాంగానికి ఋణాలు ఇచ్చాం. 2009 సంవత్సరంలో రూ.26,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుకు అవసరమైన విధంగా గ్రామాన్ని యూనిట్‌గా పెట్టి ఇన్సూరెన్స్ తెచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే. పత్తి విత్తనాలు, బి.టి విత్తనాల ధరలు మీ ప్రభుత్వం వున్నప్పుడు ఎంత రేట్లకు అమ్మారో అందరికీ తెలుసు. మా ప్రభుత్వ పరిపాలనలో ఆ విత్తనాల రేటు రూ.650 ఒకటవ రకం, రెండవది రూ.750 కి ఇచ్చాం. మా ప్రభుత్వం రైతాంగం సంక్షేమం కోసం రూ.రెండు వేల కోట్లు వడ్డీ మాఫీ సెంట్రల్ గవర్నమెంటు ఎయిడ్‌తో చేశాం. అరవై మూడు లక్షల పైగా రైతులకు రూ.11,353 కోట్ల అప్పులు మా ప్రభుత్వం మాఫీ చేసింది. అట్లాగే అప్పులు మాఫీ కాని వాళ్లు భారత దేశంలో ఎక్కడా లేరు. దీని గురించి స్పందించడానికి హృదయం వుండాలి, ప్రజల పట్ల బాధ్యత వుండాలి. సక్రమంగా అప్పులు తిరిగి చెల్లించిన వారికి ప్రోత్సాహకంగా రూ.5,000/- ప్రతి ఒక్కరికి ఇచ్చాం. ఈ రకమైన ప్రోత్సాహక పారితోషికం ముప్పై ఆరు లక్షల మందికి రూ.1800 కోట్లు ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే.

ఇక హార్టికల్చర్ విషయానికి వస్తే ఈ రోజున యస్.సి, యస్.టి, బి.సిలకు పూర్తి స్థాయిలో వాళ్లు పని చేసుకుంటే చాలు డబ్బులు అవసరం లేకుండా ఈ రోజు ఉద్యాన వనాన్ని, పండ్ల పంటలను ప్రోత్సహించిన ప్రభుత్వం మాది కాదా అని అడుగుతున్నాను. ఈ దేశంలోనే మొట్ట మొదటిసారిగా గొర్రెల భీమా పథకం

ప్రవేశపెట్టింది మా కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం మీకు ఇంకా అర్థం కాకపోతే ఎట్లా? నేను ఇంకా చెప్పాల్సి వస్తే మీకు చాలా ఇబ్బందిగా వుంటుంది. ఒకానొక శాసన సభ్యుడుగా ఒకానొక సందర్భంలో ఒక ఛాలెంజ్ చేశారు బహుశా టి.చంద్రశేఖర్ గారు అనుకుంటాను. వరుసగా మా నాయకుడైన రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రవేశపెట్టబడిన సంక్షేమ కార్యక్రమాల లిస్టు పొల్లు బోకుండా చెబితే ఒక లక్ష రూపాయల బహుమతిని ఇస్తామని కూడా చెప్పడం జరిగింది. కౌలుదారులను రైతులుగా కాకపోయినా కనీసం మనుషులుగా కూడా గుర్తించని వారు మీరు. మీరు చేసేవన్ని ప్రజలు గమనిస్తుంటారు. ప్రతి ఒక్క సత్యం కూడా ప్రజల నోర్ల మీద నానుతూ వుంటుంది. ఈరోజున రైతు పక్షపాతంగా వున్నవారు ఎవరో ఎవ్వరిని అయినా సరే ఏ మారుమూల అయినా సరే అందరి ప్రతిపక్ష నాయకుల గ్రామాలకు వెళ్లి రైతు పక్షపాతం ఎవరంటే రాజశేఖర్‌రెడ్డిగారే ఏకైక వ్యక్తి అని చెబుతారు.

మ. 12.10

మాకు తెలుసండి. ఈ ప్రభుత్వానికి తెలుసు. ఈ రాష్ట్రంలో రైతాంగం గురించి గానీ, రైతు సంక్షేమం గురించి గానీ, రైతుల యొక్క భవిష్యత్తును నిర్ణయించే క్రమంలోనైతే గానీ కాంగ్రెస్ పార్టీకి, మా నాయకుడికి వున్న చిత్తశుద్ధి ఈ భూమి మీద ఇంకెవరికీ లేదనే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి. అధ్యక్షా, ఇక్కడ కొంత మంది సభ్యులకు లెక్కలంటే ఇష్టం వుంటుంది. పోనీ లెక్కల గురించి మాట్లాడుకుందాం. ప్రతిపక్షాలు ప్రతి ఒక్క విష యాన్ని లాగేందుకే ప్రయత్నం చేస్తున్నారు. ఏమి చేద్దాం. మీరు ఊరూరు తిరిగారు. మా ప్రక్క వానలు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పది పర్యాయాలు మా ప్రాంతాన్ని పర్యటించారు. ఆఖరుకి వానలు కురి యక మేము చనిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రాష్ట్ర వార్షిక వృద్ధి రేటు మైనస్ కాదు. అగ్రరాజ్యాలు అల్లాడి పోయే ఈ తరుణంలో, అగ్రరాజ్యాల గురించి మాట్లాడే ముందు ఇంకో మాట చెప్పాలి. ఏమిటంటే, ఆర్థిక మాంద్యం గురించి కొన్ని విషయాలను మాత్రమే నేను సభకు తెలియజేస్తాను. ఈ ఆర్థిక మాంద్యం వల్ల అమె రికా దేశంలో 2008వ సంవత్సరంలో దాదాపు 2.6 మిలియన్ల ఉద్యోగాలు పోతాయని ఎస్టిమేట్స్ వేసుకున్నారు. అంతే కాదు, దాదాపు ఆరు నుంచి పది శాతం మేర ఖర్చు పెట్టే డబ్బుల్లో తరుగుదల వుంది దేనిపైన అంటే మామూలుగా వాడే దుస్తులు, తిండి ఇటువంటి వాటిపైన కూడా దాదాపు పది శాతం కొనుగోళ్లు తగ్గాయని యు.యస్.లో వాళ్ల లెక్కలు చెబుతున్నాయి. అన్ ఎంప్లాయ్‌మెంట్ విషయానికొస్తే, 2009 మార్చి నెలాఖరుకు, వారి లెక్కల ప్రకారం దాదాపు 5.1 మిలియన్ల మేర వారి దగ్గర అన్ ఎంప్లాయ్‌మెంట్ ఈరోజున పెరగబోతున్న దని, జరుగబోతున్నదనే విషయాన్ని అమెరికా లాంటి పెద్ద అగ్రరాజ్యం ఈరోజున తన లెక్కల్లో ఒప్పుకుంటు న్నది. ఈ తరుణంలో ఈ రాష్ట్రంలో మా ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, మేము ప్రవేశపెట్టబో తున్న కార్యక్రమాలు మరియు పథకాల వల్ల రాష్ట్రంలోని ప్రజానీకాన్ని అన్ ఎంప్లాయ్‌మెంట్ వైపు కాకుండా ఎంప్లా య్‌మెంట్ వైపు తరలించే ప్రయత్నం మా ప్రభుత్వం చేస్తోంది. మేము చెప్పే ప్రతి విషయంలో వాళ్లు చేసే రన్నింగ్ కామెంట్రీకి స్పందించాల్సివస్తే, నేను బాధ్యుడిని కాదు. చివరకు వారే బాధ్యులవుతారు. వాళ్లు ఒక టంటే, నేను రెండు అనడానికి సిద్ధంగా వున్నాను. ఇటువంటి తరుణంలో, దాదాపు 5.53 శాతం మేర ఈ రాష్ట్రం వార్షిక ఆర్థిక వృద్ధి రేటును సాధించింది. మైనస్ లేకపోలేదు. ఆ విషయంలో నేను రాష్ట్ర ప్రజలందరి తరు పున, అందరి తరుపున రాష్ట్ర ప్రభుత్వానికి నా అభినందనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అట్లాగే ద్రవ్యో ల్బణం, అప్పులు తెచ్చుకునే శక్తి పెరిగిందని, అప్పు పెరిగిందని అంటున్నారు.

అధ్యక్షా, ఊరికే అప్పు ఇస్తున్నారు కదా, అని అప్పు తెచ్చుకుని వాళ్లలాగ తెచ్చుకున్న అప్పును పప్పులు, బెల్లం లాగ అందరికి పంచలేదు. అప్పులు ఏ మేరకు చేశామనేది ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలుసు.

వివిధ రాజకీయ పార్టీలకు తెలుసు. రాష్ట్ర ద్రవ్య ప్రగతిని నాలుగు శాతం మేరకు తెచ్చుకున్న గుడ్‌విల్ రాష్ట్ర ప్రభుత్వానిది. ఆహార ధాన్యాల అభివృద్ధిని గురించి మాట్లాడుకుంటే, జాతీయ ఆహార ధాన్యాల అభివృద్ధి 1.90 శాతం అని నిర్దేశించబడితే, 8.90 శాతంగా మన రాష్ట్రం సాధించినది. ఈ ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. నేషనల్ లెవెల్‌లో అగ్రికల్చర్ టార్గెట్ 4 శాతం అయితే, రాష్ట్రంలో 6.40 శాతాన్ని సాధించిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిది అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది అని చెబుతున్నాను. తలసరి ఆదాయం విషయానికొస్తే, బహుశా, సభలోని చాలా మందికి నేను చెప్పేది సహించక పోవచ్చు, రుచించకపోవచ్చు. సత్యం ఎప్పటికి కూడా నిష్టురంగా వుంటుంది, సత్యం ఎప్పుడు కూడా కష్టంగా వుంటుంది. కానీ సత్యం మాత్రం ఎప్పుడు కూడా సత్యమే. ఎవరు విన్నా, వినకపోయినా సరే, ఎవరికి నొప్పి కల్గినప్పటికీ సత్యం సత్యంగానే సాగుతూ వుంటుంది. సత్యం ఎప్పటికి స్వయంప్రకాశం కాగలదు. తలసరి ఆదాయం ఈ భారత దేశంలో 37,490 రూపాయలుంటే, మన రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌లో 39,597 రూపాయలున్న విషయాన్ని ఇక్కడ గుర్తు చేస్తున్నాను. That is the greatness of the Congress Government headed by Dr.Y.S.Rajasekhara Reddy and Dr. K. Rosaiah. ఇవన్నీ చూడండి. ఊరికె బడ్జెట్‌లో వున్న నాలుగు అంకెలను చూసి, మరీ ప్రక్కకు కూడా పోకుండా అక్కడక్కడే వుండి లెక్కలను తిరిగేసుకుంటూ మాట్లాడితే కాదు. ఒక మాట చెప్పాం. ఇచ్చిన మాట తప్పనటువంటి ముఖ్యమంత్రి, ఇచ్చిన మాటను ప్రాణం పోయినా సరే నిలబెట్టుకునేటటువంటి మహా నాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గార్లైన డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారని నేను చెబుతున్నాను. శ్రీ రాజశేఖరరెడ్డి గారు ఒక మాట అన్నాడు. ఏమిటంటే, మా రోశయ్య గారు మాటిచ్చారు. ప్రభుత్వం చేపట్టే ఏ సంక్షేమ కార్యక్రమాన్ని ఆపివేయడం జరగదు. అమలవుతున్న ఏ రకమైన సంక్షేమ కార్యక్రమం ఆపడం అంటూ జరగదు అని చెప్పారు.

(అంతరాయం)

అవును, అవును, ఎన్నికల వేళ నగదు బదిలీ పథకం పేరు చెప్పుకుని స్విట్జర్లాండ్‌కు ఫ్లైట్ టిక్కెట్టు కొనుక్కున్న సంగతిని ఇప్పుడు ప్రస్తావిస్తే బాగుండదు. దాన్ని ప్రస్తుతం ప్రక్కన పెడదాం. బడ్జెట్ లెక్కల గురించి మాట్లాడుకుందాం. అయ్యా, ప్రభుత్వం ఈరోజున చెప్పిన మాటను నిలబెట్టుకుంది. ఇచ్చిన వాగ్దానాన్ని చేసి మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం మనది. 2004వ సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికలో చేసిన వాగ్దానాల్లో తొంభై తొమ్మిది శాతం మేర చేసిన వారం మేమే. ఈసారి, ఈమధ్యే జరిగిన సాధారణ ఎన్నికల్లో, ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. ఈసారి ఎన్నికల్లో కూడా, ఎటువంటి ఎన్నికల హామీలు ప్రజలకు ఇవ్వకుండా, ఇచ్చిన, అమలులో వున్న హామీలనే కొనసాగింపు, కొద్దిగా పొడిగింపు తప్ప, క్రొత్తగా ఎన్నికల్లో ఎటువంటి హామీలను ప్రజలకు ఇవ్వకుండా, సాధారణ ఎన్నికల రణరంగంలోకి దిగి, గెలిచి అశేష ప్రజా బాహుళ్య మద్ధతుతో ప్రభుత్వాన్ని ఏర్పరచిన వారం మేము.

అధ్యక్షా, ప్రజలకు మాటిచ్చాం. మా నాయకుడు డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు గానీ, పెద్దలు ఆర్థిక శాఖామాత్యులైన శ్రీ కె. రోశయ్య గారు గానీ ప్రజలకు చెప్పినదేమిటంటే, ప్రజా సంక్షేమ రంగాన్ని కొనసాగిస్తామని వారు చెప్పారు. అందులో ఏటేంటివంటే, మీ బుర్రకు తట్టనివి, మీ ఆలోచనలో లేనివి, మీరు అనునిత్యం ఏ, యే పథకాలను చూసి భయపడతారో అవి, ఏ, యే పథకాలను చూసి మీరు అనునిత్యం నిద్రలో కూడా భయపడతారో, ఏ, యే పథకాల అమలును చూసి, డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారిని గుర్తుకు తెచ్చుకుంటూ గడ, గడ వణికి పోతారో, ఆ పథకాలన్నింటిని కూడా, ఉదాహరణకు వికలాంగులకు రూ. 500/-ల చొప్పున ఒక్కొక్కరికి పెన్షన్ ఇస్తామని చెప్పాం, ఇస్తున్నాం. రాబోయే కాలంలో దాన్ని ఇంకా కొనసాగించే, పొడిగించే కార్యక్ర

మాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగానే స్వీకరించింది. లెక్కలు చెబితే వాళ్లు భయపడతారు. చాలా లెక్కలుంటాయి. ఓట్ల లెక్కలు కాదు అవి, అటు, ఇటు త్రిప్పడానికి, నేను చెప్పేవి వాస్తవ అంకెలు.

MR. DEPUTY SPEAKER: Mr. Sailajanath Garu – please don't deviate from the subject.

డా. యస్. శైలజానాథ్: అధ్యక్షా, నేను మీతో మాట్లాడుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు డెభ్బై లక్షల మందికి ఒక్కొక్కరికి రెండు వందల రూపాయల చొప్పున పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తోంది. ఆ కార్యక్రమాన్ని భవిష్యత్తులో కొనసాగిస్తాం. అలాగే పావలా వడ్డీ, రైతాంగ రాయితీలను అన్నింటిని కొనస్తాగిస్తాం. ప్రత్యేకించి ఆరోగ్య శ్రీ పథకాన్ని. 108, 104 తదితరాలన్ని, ఏ, యే కార్యక్రమాలైతే రాష్ట్ర ప్రభుత్వం చేత కొనసాగుతున్నాయో, అమలు జరుగుతున్నాయో, స్యాచ్యురేషన్ పాయింట్‌లో విద్యార్థులకిచ్చే స్కాలర్‌షిప్పులు గానీ, స్యాచ్యురేషన్ పాయింట్‌లో విద్యార్థులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంటు గానీ, స్యాచ్యురేషన్ పాయింట్‌లో వున్న అన్ని వ్యవహారాలన్నింటినీ కూడా కొనసాగించడానికి, Even Minorities are not neglected. Most of them are covered within the BC quota. అధ్యక్షా, ప్రభుత్వం చేసే ఈ కార్యక్రమాల్ని చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయి. ఎంత భయపడుతున్నారంటే, అన్ని కార్యక్రమాలు అమలు అయితే ఎట్లా అని భయపడుతున్నారు. కార్యక్రమాలు ప్రభుత్వంచే అమలు అవుతూనే వుంటాయి. తాటాకు చప్పుళ్లకి కుందేళ్లేమీ బెదరవు. లేకపోతే, ఎవరు ఎంత గర్జించినా, గాండ్రించినా సింహం మాత్రమే గర్జించగలదు. ఆ గర్జనకు మాత్రమే అడవి అంతా ఉలికి పడుతుంది. ఆ రాయల్ నేచర్, ఆ యొక్క గర్జన డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారిది మాత్రమే.

(అంతరాయం)

అధ్యక్షా, ఈరోజున రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకానికి బడ్జెట్‌లో పుష్కలంగా నిధులను సమకూర్చింది. దాదాపుగా రూ.900.00 కోట్ల పైచిలుకు మొత్తాన్ని ఆ పథకం అమలుకు నిర్దేశించింది మన ప్రభుత్వం. ప్రతిపక్షాలకు ఎందుకు అంత బాధ? రాష్ట్రంలో ఎక్కడైనా ఆరోగ్య శ్రీ వాహనం తిరిగితే, తమకు ఎన్ని కల్లో ఓట్లు దూరమవుతాయని చెప్పి, ఆరోగ్య శ్రీ వాహనంపై వున్న ఎంబ్లమ్ పైన ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేసి వారిచే ముసుగు వేసిన వారు వాళ్లు ఎందుకు ఈరోజున మాట్లాడుతారు. చరిత్ర ఏమి మాసిపోదు. సత్యం సత్యంగానే మిగులుతుంది. అంత భయం వారికి వుంది. ఈరోజున ప్రజలకు ఏ ఇబ్బంది లేదు. ప్రజలకు ఆరోగ్య అవసరాలు తీర్చడానికి ఏర్పాటు చేసిన 108, 104 మరియు అట్లాగే రకరకాల కార్యక్రమాలు ప్రభుత్వం ద్వారా అమలు జరుగుతున్నాయి. అధ్యక్షా, వారినే చెప్పమనండి, సగటున రోజుకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 1100 సంఖ్యలో వివిధ కార్పొరేట్ ఆసుపత్రుల్లో వ్యాధి బారిన పడిన రోగులకు ఆపరేషన్లు జరుగుతున్నాయి. దాదాపు రోజుకు మూడు కోట్ల పైచిలుకు మొత్తాన్ని ఆ కార్యక్రమం క్రింద ఖర్చు పెడుతోంది మన రాష్ట్ర ప్రభుత్వం. ఇవన్నీ వారికి కనపడవా లేక వినపడవా. ఒకానొక రోజుల్లో, ఒకానొక సమయంలో ఒకరు నాకు చెవి వినపడడం లేదంటే, ఆ రోజుల్లో పనిచేస్తున్నటువంటి ఒక మంత్రి గారు అంటూ, '' నీకు ఇష్టమైనవి విను, ఇష్టం లేకపోతే వినకున్నా సరే భరించు'' అని చెప్పాడు. బహుశా నేను అనుకుంటున్నాను, ఏమిటంటే, వాళ్లకు అనుకూలమైనవి అయితే, వాళ్లకు ఇష్టమైనవి అయితే, వాళ్లకు నచ్చినవి అయితే, వాళ్లు చూస్తారు, వింటారు, నచ్చుతారు. కానీ వాళ్లకు నచ్చనివి, వాళ్లు భయపడేవి, వాళ్లకు మావైపు నుంచి భయంకరంగా కనపడేవి, తోచేవి, మంచివి వాళ్లకు కనబడితే మాత్రం, వాళ్లకు కనబడవు, చెవులు వినపడవు. వాళ్లకు వున్నటువంటి selective audibility, selective visibility గురించి నేను మాట్లాడబోను. నేను ఇంకా ఏమి మాట్లాడాలో వాళ్లే డిసైడ్ చేసుకోవాలి. ఈరోజున ఇరిగేషన్ రంగం గురించి మాట్లాడుకోవాలి. మాకు ఆ ధైర్యం వుంది, మాకు

విజన్ వుంది, నీళ్లంటే విలువ తెలిసిన వాళ్లం మేము. రైతులకు, నీళ్లకు వున్నటువంటి అవినాభావ సంబంధం గురించి తెలిసిన వాళ్లం. ఈ రాష్ట్రంలో ప్రగతి పెరగాలంటే, ఈ రాష్ట్రంలో ప్రజానీకం బాగుండాలంటే, రైతు తాను బాగుండాలి. ఈ భూమి మీద పనిచేసే భూమి పుత్రులు యావత్తు కూడా బాగుండాలి. ఆరోజు మాత్రమే ఈ రాష్ట్రం గానీ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గానీ, రాష్ట్ర పరిపాలన గానీ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి గానీ కాపాడబడతా యని చాలా బలంగా నమ్మిన వాళ్లం.
మ.12.20

చెమట చిందించకుండా రంగుటద్దాలలో చూసి అభివృద్ధిని లెక్కకట్టేటటువంటి వూహా జనితమైన కార్యక్రమాలు మావి కాదు. మా కాళ్లు భూమి మీద వున్నాయి,మా చేతులు భూమి మీద ఉన్నాయి, మా చూపులు జనాలు మీద ఉన్నాయి. మీకు నా మాట చెప్పుకోవాలి, ఈ రోజు మాట ప్రజలు నమ్ముతున్నారు, రాష్ట్రం నమ్ముతావుంది. ఎంత బడ్జెటు కేటాయించారు మీరు అని ఒక తేలిక మాట అన్నారు. ఇది మీరు వూహించారా? నీటిపారుదల రంగానికి దాదాపు 17వేల కోట్లరూపాయలు పైగా కేటాయింపులుచేస్తారా? చేసే అవకాశం వుందా అనే వాస్తవం ఎప్పుడైనా మీరు గమనించారా? గుర్తించారా? ఆలోచించి చెప్పండని కోరుతున్నాను. అసలు ఆర్థికమాంధ్యం నిర్మూలన మార్గాల గురించి మాట్లాడుదామని అనుకున్నాను. కాకపోతే బహాశ వాళ్లు, ఇబ్బందిపడతారని మాట్లాడలేదు. విజ్ఞులు, రాజనీతి శాస్త్రవేత్తలు, ఎకనమిస్టులు చెప్పాలి. ఈ రోజున ఆర్థికమాంధ్యంలో ఆర్థిక వ్యవస్థని కాపాడుకో డానికి ఏఏ రెమిడీస్ ఉన్నయో సహేతుకమైన కారణాలతో ముందుకు వచ్చి చెప్పమనండి, బురద చల్లడం కాదు. బురద చల్లే వాళ్లు గుర్తుపెట్టుకోవాలి, తమ చేతులకు బురద అంటిన తరువాతనే బురదవేసే వాళ్ల చొక్కాల మీదకు పోతుంది కాని వూరకే ఇచ్చిన మాత్రాన బురదపోదు. చేతులు యావత్తు బురదతో కల్మషంతో ఉన్న తరువాత మాత్రమే వేరేవాళ్ల మీదకి విసరడానికి ఉపయోగపడుతుంది, ఇవి అన్నీ గుర్తుపెట్టుకోవాలి. బహుశ షాడో గవర్నమెంటు నడిపించే ఉద్దేశ్యం ఉన్న వాళ్లు షాడో క్యాబినెట్ ఏర్పాటు చేసుకునే వాళ్లు, బహుశ మీ దగ్గర నుంచి సలహాలు నాకు తెలియదు కాని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆర్థిక వేత్తలు, ఆర్థిక సంస్కరణలతో ఆర్థిక సంస్థల నిష్ణాతులు చెప్పేది మూడే. (1) మార్కెటును మార్కెటు శక్తులకు వదిలివేయండి, ఒక మానవత్వం లోపించిన మాట (2) ఆర్థికమాంద్యానికి విరుగుడు వినియోగాన్ని పెంచండి, దానికి ఆ ఉద్దీపన కార్యక్రమాన్ని చేపట్టండి. (3) ఊరకే ఉండండి అనే తేలిక మాట. ముగ్గురికి మూడు సిద్ధాంతాలు ఈ రోజున నడుస్తున్నాయి. బహుశ మీ దగ్గర ఏమైనా కొత్త సిద్ధాంతమో, కొత్త ఆచరణయోగ్యమైన ఆర్థిక మాంద్యాన్ని తట్టుకొనే మార్గం ఏదైనా వుంటే సవివరంగా సహేతుకంగా తెలియచేస్తే స్వీకరించడానికి మా పార్టీ నుంచి ఏటువంటి అభ్యంతరం లేదు. ఈ రోజున కరెంటు గురించి చాలా మాటాలు మాట్లాడారు. కరెంటు రంగంలో ఆద్యులం మేమే, మేమే సంస్కరణలు చేసిన వాళ్లం, మేమే డిస్కామ్‌లుగా, డికామ్‌లుగా, బికామ్‌లుగా మార్చిన వాళ్లము మేమే అని చెప్పారు. కొత్తగా కరెంటు ఉత్పత్తిని పెంచడానికి మీరు తీసుకున్న మార్గాలు ఏవో అవి చెప్పివుంటే బాగుండేది. దేనితో ఉత్పత్తి చేస్తారు అనేది స్పెసిఫికేషన్ లేకుండా కరెంటు ఇస్తే డబ్బులు ఇవ్వాలా? డబ్బులు ఇస్తే కరెంటు ఇవ్వాలా? లేక డబ్బులతో సంబంధం లేకుండా కరెంటు ఇవ్వాలా? లేక డబ్బులు తీసుకొని కరెంటు ఇవ్వకుండావుండాలా అనే అంశాన్ని మాత్రము పట్టించుకోకుండా మీ ఇష్టం వచ్చినట్లు మీరు సంస్కరణలుతెస్తే, ఎపి ట్రాన్సికోని, జన్‌కోని లాభాల బాటలో పెట్టినవాళ్లం మేమే.మా కాంగ్రేస్ పార్టీ, మా రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో,రోశయ్యగారి యొక్క అందరియొక్క సహకారంతో నిర్దేశించుకున్నాము మేమే. ఈ రోజున 9 శాతం పైచిలుకు ఆర్థికాభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో 12 శాతం విద్యుత్ ఉత్పత్తి పెరగాలి. ఆ క్రమంలోనే వచ్చే కాలంలో దాదాపు 10వేల మెగావాట్లు పైచిలుకు కొత్తగా విద్యుత్ ఉత్పత్తి చేయడానికి కంకణం కట్టుకున్నాము మీరు గమనించాలని

కోరుతున్నాను. విమర్శ విమర్శ కోసం కాకుండా సహేతుకమైన విషయాలు మాట్లాడుకుందాము. ఆఖరికి ఈయొక్క మాట చెప్పాలని అనుకున్నాను. రాజ్యంలో రాజు అన్నవాడు లేక ప్రభుత్వం ఇవి అన్ని కూడా ప్రజాసంక్షేమానికి, ప్రజలకు బాధ్యత వహించాలి, బాధ్యత వహించడమే కాకుండా ప్రజల బాధ్యతకు వాళ్ల ఆమోదం మేరకు వారి జీవనం పెరిగేందు కోసం పనిచేయాలి. ఇదే రాజకీయ శాస్త్రంలో కూడా చెప్పిన విషయం . అట్లా కాకుండా కేవలం కొన్ని మాటలు, కొన్ని విమర్శలు, కొన్ని బురదచల్లే కార్యక్రమాలతో మాట్లాడిన తెలగుదేశం పార్టీ శాసన సభ్యులు చాలా విషయాలు మాట్లాడారు. అందులో నుంచి అవి చూస్తావుంటే నిజంగానే ఇబ్బందిగా వుంటుంది. బియ్యం గురించి మాట్లాడారు, ఏమి జరుగుతుందో తెలియదా, మార్కెట్ శక్తుల్ని అవుపోసన పట్టిన వాళ్లు, వాస్తవాన్ని చెప్పుకోవలసి వస్తే పెట్టుబడులు ఆకర్షించడానికి దీనస్థితిలో వుందని స్పష్టంగా ప్రకటించిన వాళ్లు, ప్రజల జీవనం సబ్సిడీలతో కాకుండా వాళ్లయొక్క జీవన ప్రమాణాలు వాళ్లయొక్క ఆదాయాన్ని పెంచడం ద్వారా సాధ్యం అవుతుందని బల్లగుద్దిన వాళ్లను మర్చిపోతే ఎట్లా అప్పుడే? మార్కెట్ ఇంటర్వెన్షన్ గురించి మాట్లాడారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ గురించి మాట్లాడడానికి నోరు ఎట్లావచ్చింది? ఇప్పటికి చెబుతున్నాను ఈ రోజు దుస్థితి వ్యవసాయ రంగంలో ఏదైనా వుంది అంటే ఆ దుస్థితికి ప్రధాన కారణం మీ తాత్వికచింతనలోపం . మీకు తాత్వికచింతన వుందని నమ్మడానికి నేను సిద్ధంగా లేను కాని నడిచే క్రమంలో ప్రయాణం సాగే కాలంలో ఏదో చింతన ఏర్పడుతుంది. మీ తాత్విక చింతనలో రైతుకు ఏమాత్రం భాగస్వామ్యం లేదు. కాబట్టి రైతు ప్రయోజనాల గురించి మీకు ఎప్పుడు ఆలోచన లేదు. కాబట్టి ఈ రోజున రైతాంగం ఆ రైతాంగం మీద ఆధారపడ్డ అశేషజనం ఆ రైతాంగం మీద ఆదారపడ్డ అభివృద్ధి, ఉత్పత్తి ఇవి అన్ని కుంటుపడ్డాయి. దానిని పునరుజ్జీవనం చేసిన వాళ్లం మేమే. కాబట్టి మీ తాత్వికచింతన మార్చుకోండి, మీతాత్విక ధోరణి మార్చుకోండి ఒకవేళ సబ్సిడీలు ఇస్తే ప్రజలు సోమరిపోతులు అవుతారనే మీ అభిప్రాయాన్ని మార్చుకోండి. మీపార్టీ గట్టిగా చెప్పింది మీ నాయకుడు గట్టిగా చెప్పాడు. ఇవి అన్ని మార్చుకుంటే కనీసం బాద్యతాయుతమైన ప్రతిపక్షంగా రాష్ట్ర ప్రజానీకానికి సేవచేసే బాగ్యం కల్గుతుందని నేను చెబుతున్నాను, సలహా ఇస్తున్నాను. అభివృద్ధి గురించి సంక్షేమం గురించి ప్రజాతీర్పును మేము కోరాము.మర్చిపోము ఎవ్వరం కూడా. స్పష్టంగా చెప్పాలనుకుంటే కలర్ టి.వి.లు పేరు చెప్పో లేకపోతే నగదు బదిలీ పథకం పేరు చెప్పో లేక ఆకాశాన్ని భూమి మీదకు దించుతామని చెప్పో లేక సముద్రాన్ని హైద్రాబాదుకు తెస్తామని చెప్పి కాదు. సంక్షేమాన్ని, అభివృద్ధిని కొనసాగిస్తామని, కిలో రెండు రూపాయల బియ్యాన్ని 6 కిలోలకు పెంచుతామని, 7 గంటల నుంచి9 గంటల వరకు పెంచి ఉచిత విద్యుత్ ఇస్తామని సాదారణమైన నినాదంతో ప్రజలలోకి వెళ్లాము. most poweful section in the democracy . రాజ్యంలో ఒక డెమోక్రసీలో అత్యంతశక్తివంతమైన విభాగం ఏదైనా వుంది అంటే అది ప్రజల క్షేమం, అది జనరల్ విల్, జనేచ్ఛ, జనేచ్ఛ ఎవరి పక్షం వుంటుందో వారు ప్రభుత్వాల్ని ఏర్పాటు చేస్తారు. జనేచ్ఛ మాత్రమే అన్నిటికి మూలంగా ప్రజాస్వామ్యంలో వుంటుంది.

మ.జన్నాజ12.30

అధ్యక్షా, ప్రజాహితానికి ఏది మంచిదో ప్రజలు ఏది కాంక్షిస్తారో, ఆ మాటలు చెప్పిన వాళ్లకు ఆ పనులు చేసే వారికి అధికారం కట్టబెడుతారు. అది జనేచ్ఛ సర్వ ఆమోదమైన, సర్వోత్తమ అధికారిని కలిగివుంటుంది. చట్టం యొక్క అధికారం జనేచ్ఛ కాని, చట్టానికి అధికారం వుండదు. ప్రజల కోరిక, ఆమోదం, ప్రజలు ఇచ్చిన శక్తి ఆ చట్టానికి ప్రాణం పోస్తుంది. కాబట్టి జనేచ్ఛకు అపరిమితమైన అధికారం వుంటుంది. ఈ అపరిమితమైన అధికారాన్ని ఆ జనేచ్ఛ నుంచి సంభవించిన శక్తిని ఇది అంత కూడా ప్రజల కోసం ఉపయోగించమని చెప్పడం జరుగుతుంది. ఆ ప్రజల సంక్షేమార్థం ఒక సంరక్షకులుగా మా ప్రభుత్వం, మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని మా మంత్రి వర్గం ప్రజల కోసం పనిచేస్తున్న విషయాన్ని కూడా

మీ దృష్టికి తెస్తున్నాను. ఎన్నికలలో గాని, రాజ్యంలో రాజ్యాన్ని నడిపించే క్రమములో గాని ఒక మాట వుంది. అదేమిటంటే ఎక్కువ ఆకర్షించే శక్తి వున్న నాయకుడు ఎక్కడ వుంటారో అక్కడ ప్రజలు వుంటారు. మా ఆకర్షణ శక్తి అనేది వూరికేనే ఆషామాషీగా రాదు. ఆయన ప్రజల మనస్సులను కొల్లగొట్టినాడు. ప్రజల ఆకాంక్షలను చూసిన రోజున, ప్రజల కోరికలను తీర్చే క్రమములో ఒక ఆకర్షణ శక్తి వస్తుంది. అది ప్రధానంగా ఈ దేశంలో ఇందిరా గాంధీ, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి మరియు రాజీవ్ గాంధీకి ఈ రోజున ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారికి తప్ప ఇంకెవరికి లేదనే విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను. అంతేగాని వూరికేనే ఎన్నికలు అన్నవి ఓట్ల లెక్కలు కాదు. బడ్జెట్ అన్నది లెక్కల గారడీ కాదు. ఈ చట్టాలకు అతీతం ఎవరూ కాదు, చట్టాలకు ఎవరు అతీతులు కాదు. చట్టానికి అతీతులు అనేది ప్రజలే. ప్రజలే అంతిమ న్యాయ నిర్ణేతలు. ప్రజలే అంతిమ సార్వభౌములు. ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఆ తీర్పు, ఆ అధికారాన్ని మూడు నెలల కిందట జరిగిన ఎన్నికలలో మా ప్రభుత్వానికి, రాజశేఖర రెడ్డి గారికి ఇచ్చారు. గమనించమని కోరుతున్నాను. సంక్షేమం, అభివృద్ధి అనే కార్యక్రమాల పైన ఓట్లకు వెళ్లాం, గెలిచాం. ప్రజలు హర్షించారు. ప్రజలు మెచ్చుకున్నారు. ఇది ఒకటి చాలు. ఈ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానికి, రాజశేఖర రెడ్డి గారి నాయకత్వానికి సర్వ ఆమోదమైన ప్రభుత్వంగా జనేచ్ఛ ప్రతిబింబించే ప్రభుత్వంగా అంతేకాకుండా అందరి ఆకాంక్షలను తీర్చే సంక్షేమ రాజ్యంగా, సంక్షేమ రాజ్యా పునరుజ్జీవన సంస్కర్తగా మా ప్రభుత్వం మా నాయకుడు రాజశేఖర రెడ్డి గారి నాయకత్వం చేతలలో మిగిలిపోతుందని తెలియజేసుకుంటూ ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: I think you have started the trend and it is being continued. I hope another trend will begin with PRP.

శ్రీ కె. కన్నబాబు(కాకినాడ-రూరల్): అధ్యక్షా, శాసన సభలో ఒక కొత్త సభ్యునిగా ఇది నా తొలి ప్రసంగం. ఈ అవకాశం ఇచ్చినందుకు చాలా ఆనందంగా వుంది. ఈ అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఇతర సభ్యుల కన్న ఈ హౌస్‌లో నాది కొంచెం భిన్నమైన అనుభవం. గత ఏడేళ్ల పాటు ఇదే హౌస్‌ను జర్నలిస్టుగా ఆ గ్యాలరీ నుంచి కవర్ చేసిన వాడిని నేను. ఎన్నో బడ్జెట్‌లను ప్రవేశపెట్టినప్పుడు కవర్ చేసిన అనుభవం వుంది. గత నాలుగేళ్లలో కూడా గౌరవ ఆర్థిక మంత్రివర్యులు రోశయ్య గారు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పుడు చూశాను. అప్పటికి ఇప్పటికి ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టిన తీరులో, బడ్జెట్ ప్రసంగం తీరులో సహజ శైలి కన్పించలేదు. బహుశా ఈ బడ్జెట్‌లో కొంత వెలితి వుందని ఆయనకు కూడా అర్థం అయివుంటుంది. అందుకే ఆయన శైలిలో కొంత మార్పు వచ్చిందేమో అని నాకు అన్పించింది. బడ్జెట్ విషయానికి వస్తే, ఈ బడ్జెట్ వాస్తవాలకు దూరంగా వుంది. ఈ బడ్జెట్ ఊహాజనిత రాబడులతో నింపి వుంది. ఈ బడ్జెట్ ఆర్థికమాంద్యం పేరుతో కొంత మభ్యపెట్టే ప్రయత్నం చేసినట్లు కనిపించింది. ఈ బడ్జెట్‌లో బేషజాలకు పోయినట్లు అనిపించింది. అంకెలలో లక్షకోట్లకు తక్కువ కాకుండా బడ్జెట్‌లో వుండాలనే తపన అయితే కనిపించింది. కాని, ఎంతవరకు దీనిని అమలు చేయగలం అన్న విశ్లేషణ చేసినట్లుగా అన్పించడం లేదు. ఎందుకు ఈ బడ్జెట్ వాస్తవానికి దూరంగా వుందని నేను చెబుతున్నానంటే గత మూడు నెలల ఆదాయాన్ని చూసినప్పుడు అంతకు ముందు ఏడాదితో దానిని పోల్చినప్పుడు దాదాపు 20 శాతం ఆదాయం తగ్గిందని మనకు లెక్కలు చెబుతున్నాయి. కాని, అదే సమయంలో 11.5 శాతం ఆదాయం పెరుగగలదనే అంచనాలను మన బడ్జెట్‌లో చూపించారు. అందుకే ఇది కొంచెం వాస్తవాలకు దూరంగా వుందని అన్పించిందని నా అభిప్రాయం. కేంద్రం నుంచి కూడా చాలా సహాయం అందుతుందని మనం ఆశిస్తున్నాం. కాని ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆర్థిక నిపుణుడుగా వున్న ప్రధాని వున్న ఈ కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్‌లో

లక్షకోట్ల మేరకు ఆదాయం తగ్గే అవకాశాలు వున్నాయని అంచనాలు వేశారు. కనీసం ఆ విజన్ కూడా మన బడ్జెట్‌లో కన్పించలేదు. మనం గత ఏడాది రు. 1,06,000 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెడితే, కేవలం 98 వేల కోట్లకు దానిని మనం సవరించవలసిన పరిస్థితి ఈవేళ వుంది. కాని మరల ఈ సంవత్సరం లక్ష కోట్లకు పైగా బడ్జెట్ పెట్టాలనే ప్రయత్నం మనం చేశాం. నాకు అన్పించే దానిని బట్టి చెబితే ఇది ప్రజలకు అనుకూలంగా, ప్రజల అవసరాలను తీర్చేదిగా పెట్టారా ఈ బడ్జెట్? నిజంగా ప్రజల అవసరాల మేరకు ఈ బడ్జెట్ మనం పెట్టి చూసినట్లైతే మొట్టమొదట ప్రజలు ఏ బర్నింగ్ సమస్యలతో అయితే సతమతమవుతున్నారో వాటిని అరెస్ట్ చేయడం కోసం పెట్టి వుంటారు. కాని, ఈ రోజు పేద, మధ్య తరగతి ప్రజలు అధిక ధరలతో తీవ్రమైన ఇబ్బందిపడుతున్న తరుణంలో కనీసం అధిక ధరలను నియంత్రించడం కోసం మనం బడ్జెట్‌లో ఆలోచన చేయలేదు. కనీసం ఈ ధరలను ఆదుపు చేయకపోగా, ప్రభుత్వ తీరు ఎట్లా వుందంటే అంతకు ముందు వేరే రాష్ట్రాల ధరలతో పోల్చుతూ పత్రిక ప్రకటనలు విడుదల చేస్తున్నారు. కేరళలో 100 రూపాయలు వుంది, మన దగ్గర 99 రూపాయలు వుందని పోల్చుతున్నారు. అంటే మన దగ్గర తక్కువ వున్నట్లా? అసలు మనం పోల్చువల్సింది దేనితో? గత ఏడాది ఏ ధరలు వున్నాయి? ఈ సంవత్సరం ఏ ధరలు వున్నాయి? ఆ ధరలకు ఈ ధరలకు ఎందుకు ఇంత వ్యత్యాసం వుందని చూడాలి. ఆ విధంగా కాకుండా, మన దగ్గర ధరలు తక్కువ వున్నాయని చెప్పే ప్రయత్నం చేయడం సమంజసం కాదు. ఈ రోజు ఉప్పు, పప్పు, బియ్యం ఇంకా ఏదైనా తీసుకోండి. ఈ రోజు నిత్యావసర వస్తువుల ధరలతో పేద ప్రజలే కాదు, మధ్య తరగతి ప్రజలు కూడా కొనలేని పరిస్థితి వుంది. నిజంగా పేదల గురించి, ధరల నియంత్రణ గురించి ఆలోచించి వుంటే, దీనిలో ధరల స్థిరీకరణ కోసం ఒక నిధిని ఏర్పాటు చేసి వుండే వారేమోనని నాకు అన్పించింది. కనీసం ఒక వేయి కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధికి కేటాయించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం గాని, లేదంటే ధరలను అదుపులో వుంచడం కోసం ఉపయోగించి వుంటే ఇది ఖచ్చితంగా ప్రజల గురించి ఆలోచించిన బడ్జెట్‌గా మనకు అనిపించి వుండేదని నా అభిప్రాయం. కేవలం ధరలే కాదు. ఈ రోజు ప్రజలు ప్రధానంగా సతమతమవుతున్న ఇతర సమస్యలు తీసుకుంటే యువతకు ఉపాధి అవకాశాలు లేవు. ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. అలాంటి పరిస్థితిలో యువత సాధికారికత కోసం ఈ బడ్జెట్‌లో ఏమి చేశారు, ఎలాంటి ఆలోచన చేశారు? కనీసం కొత్త ఉద్యోగాలను క్రియేట్ చేయడం సంగతి అట్లా వుంచితే మన దగ్గర వున్న ఉద్యోగాలు పోతున్న పరిస్థితి నుంచి ఎట్లా ఎదుర్కోవాలనే ప్రయత్నం మన బడ్జెట్‌లో నాకు కనిపించలేదు.
మ.12.40

ఆర్థిక మాంద్యం కారణంగా ఈ రోజున వస్తాయనుకున్న పెట్టుబడులు కూడా రావడం లేదు. దానికి ఎవరినీ నిందించలేము. కాని చిన్న, మధ్య తరహా కుటీర పరిశ్రమలన్నీ ఒక్కటొక్కటిగా మూతపడే పరిస్థితి వస్తోంది. ఈ విధంగా వందల పరిశ్రమలు మూతపడటం వల్ల ఉపాధి అవకాశాలు కోల్పోతున్నాం. వాటిని కాపాడాలన్న ప్రయత్నం బడ్జెట్‌లో ఎందుకు చేయలేదు?

ఐటీ రంగం విషయానికి వస్తే, దేశంమొత్తంలోనే ఆంధ్రప్రదేశ్ ఐటీ హబ్‌గా డెవలప్ అయిన తరుణంలో, గత ఏడాదిలో సుమారు 50,000 ఉద్యోగాలు పోయిన పరిస్థితి కనపడుతోంది. అటువంటి పరిస్థితులలో ఐటీ కి సంబంధించిన ఉపాధి అవకాశాలను మనం ఏ విధంగా కాపాడాలనే ఒక ఆలోచన కూడా ఈ ప్రభుత్వం చేయలేదు. చేనేత, రాజీవ్ యువశక్తి వీటన్నింటికీ కలిపి 312 కోట్ల రూపాయలను కేటాయించారు. రాష్ట్రంలో 60 శాతం జనాభా ఉన్న యువతకు కనీసం 100 కోట్ల రూపాయల ప్రత్యేక నిధిని

కేటాయించి, వారికి ఉపాధి అవకాశాల కల్పన కోసం, వారి అభివృద్ది కోసం ఆలోచించవలసిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదా?

ఉపాధి అవకాశాలే కాదు, వైద్యం ఆరోగ్యం విషయం తీసుకుంటే ఆరోగ్యశ్రీ చాలా మంచి పథకం. కాని దానిలో లోపాలు ఉన్నాయని చెబితే విరుచుకు పడుతున్నారు, సమర్థించుకుంటున్నారు. ప్రపంచమంతా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రశంసిస్తోంది, ఖచ్చితంగా ఈ పథకం ఉండాలి కాని, మీరు ఇంకా బెటర్‌గా చేయమని సభ్యులు సలహా సూచనలు ఇస్తే వాటిని మీరు ఎందుకు నిందిస్తారు? ఎందుకు ఆ విషయాలను మీరు నెగిటివ్‌గా తీసుకుంటారు? ఈ రాష్ట్ర ప్రభుత్వం 108 సర్వీసులు , 104 సర్వీసులని విస్తృత పరిచి ప్రతి గ్రామానికి ఈ సౌకర్యం కలిగించడమనే విషయం అభినందనీయం. 108 సర్వీసుల్లో పేషెంట్స్‌ని ఆసుపత్రులకు తీసుకువెళితే అక్కడ పేషంట్లకు కావలసిన వసతులు ఉన్నాయా? డాక్టర్లు ఉన్నారా? మందులు ఉన్నాయా? అంబులెన్స్‌లో తీసుకు వెళుతున్నామని గొప్పగా చెప్పుకుంటున్నారు కాని పేషెంట్లను ఆసుపత్రులకు తీసుకువెళ్లిన తర్వాత అందచేయవలసిన వైద్యం గురించి ఎందుకు మాట్లాడరు? ఆ విషయం గురించి మనమందరం చర్చించుకోవలసిన అవసరం లేదా? ఈ మధ్యకాలంలో కాకినాడలోని జనరల్ ఆసుపత్రిలో, ఆసుపత్రి అభివృద్ది కమిటీ సభ్యుడిగా నేను ఆ సమావేశంలో పాల్గొన్నప్పుడు ఎక్స్‌రే మిషన్ మొదలుకొని గుండె సంబంధ పరీక్షలను నిర్వహించే మిషన్ల వరకు ఏ ఒక్కటీ పనిచేయడం లేదు. ఆ పరిస్థితి ఆసుపత్రులలో ఎందుకు ఉంది? కనీసం త్రాగడానికి శుభ్రమైన నీరు ఇవ్వడం లేదు. గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ పెట్టాలని ముఖ్యమంత్రిగారి ఆలోచించడం అభినందనీయం. కాని, ఏ ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలో అయినా మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టారా?

(పెట్టాం, పెట్టాం అని కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

అయితే మినరల్ వాటర్ ప్లాంట్స్ లేని ఆసుపత్రుల గురించి మాట్లాడుకుందాం. ఆసుపత్రుల అభివృ ద్ధి మీద ప్రభుత్వం ఎందుకు దృష్టి కేంద్రీకరించదు? ప్రభుత్వం ఆరోగ్యశ్రీని మెరుగుగా అమలు చేయాలి. ఆరోగ్యశ్రీ ఉండాలి కానీ అది అనారోగ్యశ్రీ గా మారకుండా చూడమని నా అభ్యర్థన.

మందులంటే గుర్తొచ్చింది, మందుల గురించి కాదు "మందు" గురించి మాట్లాడుకోవాలి. ప్రతీ గ్రామంలో కూడా బెల్టు షాపులు ఉన్నాయి. వీధి వీధిలోనూ అమ్మిస్తున్నారు. అధ్యక్షా, బెల్టు షాపులు తీయించేస్తామని ముఖ్యమంత్రిగారు పదే, పదే ప్రకటనలు చేశారు. మరల క్రొత్తగా ప్రభుత్వం ఏర్పాటయిన రెండు నెలల తర్వాత ఏ గ్రామంలో అయినా ఒక్క బెల్టు షాపు తీయించారా? పైగా ఆరోగ్యశ్రీ నిధుల కోసం మళ్లీ మద్యం మీద కొత్తగా పన్నులు వేయడం ఏమిటి? ఒక ప్రక్కన ఆరోగ్యశ్రీ అమలు కోసం మద్యం పైన పన్నులు, మరొక వైపు మద్యం వలన లివర్ ప్రాబ్లమ్స్ వస్తే, ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఆపరేషన్లు చేయిస్తారు. ఇది సబబా? మద్యం అనేది నిజమైన ప్రజా సమస్య. ఈ రోజు ప్రతి గ్రామంలోని పేదింటి మహిళ మద్యం సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. ఒక ప్రక్కన అధిక ధరలు, మరొక ప్రక్క వచ్చిన ఆదాయం సరిపోని పరిస్థితులలో ఇంటి ముందు మద్యం అమ్మించే పరిస్థితులు ఉన్నాయి. ఆదాయం తగ్గినా పరవాలేదు. కావాలంటే బడ్జెట్‌లో కుదించుకోండి లేక చేసే అప్పులను ఇంకొంచెం పెంచుకోండి. మద్యం విషయంలో చాలా సీరియస్‌గా ఆలోచించండి. ఇది ఎవరినీ విమర్శించడం కాదు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బెల్ట్ షాపులు పెట్టడం జరిగినప్పటికీ తెలుగుదేశం పార్టీ సభ్యులు తాము అధికారంలో ఉన్నప్పుడు అక్కడక్కడ ఒకటో, రెండో పెడితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వందలలో బెల్టు షాపులను పెట్టారని

కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నారు. ఇది పద్ధతేనా? బెల్టు షాపులు ఎవరు పెట్టారనేది ముఖ్యం కాదు. రాష్ట్రంలో మొత్తం బెల్టు షాపులు తీసేయండి లేదా మీరు ఈ విధంగానే ప్రతీ వాడలోనూ, ప్రతీ వీధిలోనూ బెల్టు షాపులను పెడతాం అని రెగ్యులరైజ్ అయినా చేయండి.

అధ్యక్షా, ఇది మనం బేషజాలకు పోయే సమయం కాదు. మన రాష్ట్రానికి దాదాపు 15,000 కోట్ల రూపాయలను అప్పు తీసుకువచ్చే పరిస్థితి ఉంది. అప్పు చేసి పప్పుకూడు అనే ఒక సామెత ఉంది. ఇన్ని వేల కోట్ల రూపాయలను అప్పు చేసినా ప్రజలకు పప్పు కూడు కూడా పెట్టలేని పరిస్థితిలో ఈ రాష్ట్రం ఉంది. దయచేసి ప్రజా సంబంధ అంశాల పట్ల సానుకూలంగా స్పందించమని పెద్దలను నేను వినమ్రంగా వేడుకుంటున్నాను.

జలయజ్ఞం పేరిట ప్రభుత్వం భారీగా కేటాయింపులు చేస్తోంది. కాని, గ్రామీణ మౌలిక వసతుల కల్పన ఈ రోజు ఎలా ఉంది? ఇక్కడ ఉన్న ఏ ఎమ్ఎల్ఏ అయినా గ్రామాలకు వెళ్లినప్పుడు రోడ్ల గురించి, డ్రైనేజీల గురించి ప్రజలు అడుగుతున్నారా? లేదా? గత ఐదు సంవత్సరాలలో ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల గురించి ఎంత ఖర్చు పెట్టింది? ఈ రోజు గ్రామీణ మౌలిక వసతులలో భాగంగా త్రాగునీటికి, రోడ్లకు, డ్రైనేజిలకు కావలసిన కనీస అవసరాలకు ప్రభుత్వం ఏమైనా నిధులు కేటాయించ గలిగిందా? ఇరిగేషన్ ప్రాజెక్టుల కొరకు 18,000 కోట్ల రూపాయలు కేటాయించడం సముచితమే. 1,76,000 కోట్ల రూపాయల వ్యయం గల 87 ప్రాజెక్టులను అతి త్వరలో ముగించాలని పెద్ద లక్ష్యం పెట్టుకున్నప్పుడు, భారీ కేటాయింపులు అవసరమే, కాని మిగతా అంశాలను గాలికి వదిలి వేయకూడదు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం హైదరాబాదును హైటెక్ నగరంగా మార్చడం కోసం గ్రామాలను గాలికి వదిలేసింది. ఇప్పుడు కూడా అదే జరుగుతోంది. ఇరిగేషన్‌ను పట్టించుకొని, మిగతా అంశాలను వదిలి వేస్తున్నారు. రాష్ట్రంలో బాలెన్స్ అనేది లేకపోతే గ్రామాలలో వచ్చే ఐదు సంవత్సరాల తర్వాత నడవడానికి రోడ్డు కూడా ఉండదు. అటువంటి పరిస్థితి నుండి ఈ రాష్ట్రాన్ని కాపాడమని నేను వినమ్రంగా పెద్దలను వేడుకుంటున్నాను.

అధ్యక్షా, దాదాపు 81 భారీ ఇరిగేషన్ ప్రాజక్టులను నిర్మించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా తీసుకుంది. ఈ సంవత్సరం 18,000 కోట్ల రూపాయల వరకు ఇరిగేషన్ ప్రాజెక్టులకు కేటాయిస్తున్నారు. మూడు ప్రాజెక్టులకు జాతీయ హోదా వస్తుందని ఈ రాష్ట్రం ఆశతో ఉంది. నాకు తెలిసినంత వరకు భాక్రా-నంగల్ ప్రాజక్టు తప్ప మరొక ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకోలేదు. కాంగ్రెస్ ఎంపీలు 33 మంది ఉన్న ఈ రాష్ట్రంలో ఒక్క రైల్వే ప్రాజెక్టును అయినా సాధించుకోలేక పోయాం. అటువంటప్పుడు, జాతీయ హోదాతో మూడు ప్రాజెక్టులను ఎలా సంపాదిస్తామనేది నాకున్న అనుమానం. జాతీయ హోదా క్రింద మూడు ప్రాజెక్టులను తీసుకురావడానికి సభ్యులంతా కూడా ఏమి చేయాలో చెపితే, సభ్యులందరం కూడా అందుకు సహకరిస్తాం. ఆ ప్రయత్నం చేయమని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. కాని, వాటిపై మాకున్న అనుమానాలను ప్రభుత్వం ముందు పెడతాం. ఎందుకంటే, ఒక్క రైల్వే ప్రాజెక్టును కూడా సాధించలేనప్పుడు మూడు జాతీయ హోదా గల ప్రాజెక్టులను ఏ విధంగా సాధిస్తామనే అనుమానం ఉంది కనుక ప్రభుత్వం ముందు మా సందేహాన్ని పెట్టాం. దానిని ప్రభుత్వం నివృత్తి చేయాలి.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

Mr. DEPUTY SPEAKER: It is the convention of this House not to interrupt a Member when he is making his maiden speech. I would request the Hon'ble Members to encourage the Member to complete his maiden speech.

శ్రీ కె. కన్నబాబుః థాంక్యూ అధ్యక్షా. రైతులకు వ్యవసాయం చేసుకోవడానికి ఇది స్వర్ణ యుగం అని బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. గతంలో రైతుల ఆత్మహత్యలు జరిగితే, అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్యాకేజ్‌లు ఇచ్చారు. అయినా ఆత్మహత్యలు ఆగలేదనేది వాస్తవం. సుమారు 5,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మరి ఇది స్వర్ణయుగం ఎలా అవుతుంది? రైతులకు సమయానికి విత్తనాలు, ఎరువులు అందడం లేదు. రైతులకు గిట్టుబాటు ధరలు కూడా లభించడం లేదు. ఈ ప్రభుత్వం ఏ అంశాన్నైనా సంతృప్త స్థాయిలో నిర్వహిస్తుందని సభ్యులు ఘనంగా చెబుతున్నారు. వ్యవసాయానికి సంతృప్త స్థాయిలో నిధులు అందించారా?

( అందించామంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి కామెంట్స్)

ఆ నిధులు సరిపోతాయని అధికార పార్టీ సభ్యులు భావిస్తే ఎవరూ ఏమీ చేయలేరు. ప్రభుత్వం వారి చేతుల్లో ఉంది కనుక వారే కేటాయింపులు చేస్తారు. వ్యవసాయానికి కేటాయించిన నిధులు సరిపోవు. బడ్జెట్‌లో వ్యవసాయానికి మూడు శాతం అంటే చాలా తక్కువ. దయచేసి వ్యవసాయానికి సంబంధించినంత వరకూ రైతాంగాన్ని ఆదుకోవడానికి ఆలోచన చేయమని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.12.50

వ్యవసాయానికి సంబంధించినంత వరకూ రైతాంగాన్ని ఆదుకోడానికి ఒకసారి ఆలోచించమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

సంక్షేమానికి సంబంధించి ఈ సంవత్సరం నిధులు తగ్గించిన మాట వాస్తవం. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు రూ.800 కోట్లు తగ్గించారు. సంక్షేమం అంటే హాస్టల్సులో ఫీజు రీయింబర్సుమెంటు గురించి మనం మాట్లాడు తున్నాం. పేదరిక నిర్మూలనం కోసం కనీసం ఎస్‌సి, ఎస్‌టి లకు రుణాలు ఇచ్చే అవకాశం ఈ రోజు కల్పించామా? గత ఐదేళ్లలో ఏ కార్పొరేషను ద్వారా ఎన్ని రుణాలు మనం ఇవ్వగలిగేము?

అధ్యక్షా, చేతివృత్తుల వారు, కుల వృత్తుల వారు ఈ రోజు చాలా ఇబ్బందులలో ఉన్నారు. వాళ్లను ఆదు కోడానికి ఈ బడ్జెటులో ఎలాంటి ఆలోచనా చేయలేదని నా అభిప్రాయం.

ఇక హైదరాబాదులో మురికివాడలలో వసతులు పెంచడానికి కొన్ని నిధులిచ్చే ప్రయత్నం చేశారు. ఇది ఖచ్చితంగా ఆహ్వానించదగ్గ పరిణామం. అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదుకు ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో మంచి నీటి వసతి పెంచడానికి రూ. 250 కోట్లతో గోదావరి నీళ్లను తీసుకురావడానికి నిధులు కేటాయించారు. ఇలా రూ.250 కోట్ల చొప్పున కేటాయిస్తూ పోతే ఈ హైదరాబాదు నగరానికి ఎప్పటికి గోదావరి నీళ్లు వస్తాయి? భోల క్‌పూర్‌లో జరిగిన ఇన్సిడెంట్ చాలా పేథటిక్. దానికి స్పందించిన ప్రభుత్వం మంచినీటి వసతిని మురికివాడలలో పెంచడానికి ప్రయత్నం చేసింది. కాని వారికి రూ.37 కోట్లు కేటాయిస్తే అది మురికివాడలకు ఏ విధంగా సరిపో

తుంది? మురికివాడలకు నిధులు మేము కేటాయిస్తున్నామని చెప్పడానికి ప్రయత్నించినట్లుంది తప్ప, ఈ నిధులు ఎట్టి పరిస్థితులలోనూ సరిపోవని మా ఉద్దేశ్యం.

అధ్యక్షా, ఈ ఆర్థిక సర్వేలో కొన్ని అంశాలు ఆకట్టుకునేలా వున్నాయి. కడపలో తలసరి ఆదాయం పెరిగి రాష్ట్రంలో 3వ స్థానానికి వచ్చిందని ఉంది. కచ్చితంగా కడపవాసులు అదృష్టవంతులు అధ్యక్షా. ఆ జిల్లాకు చెందినవారు ముఖ్యమంత్రిగా వుండటం వల్ల ఆయన తన ప్రాంతానికి మెరుగైన సేవలు అందించాలనే తపన వల్ల అది జరిగింది. కాని కడప మీద ఉన్న ప్రేమ రాష్ట్రంలో ప్రతి గడప మీద కూడా చూపాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ కె. కన్నబాబు : అధ్యక్షా, ఈ బడ్జెట్ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతిబింబించలేదని, ఈ విషయంలో ప్రాధాన్య రంగాలను విస్మరించకుండా మరొకసారి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

SRI N. UTTAMKUMAR REDDY(Huzurnagar) : Hon'ble Speaker Sir, first and foremost I would like to congratulate Rosaiah garu for creating an all time record of presenting 15 budgets in a State Assembly. వారి అపారమైన అనుభవం, మేధాశక్తి మన రాష్ట్ర ప్రజానీకానికి నాలుగు కాలాలపాటు ఈ ఆర్థిక వ్యవస్థను వారు నడిపే విధంగా వుండాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. Today we are facing world wide global financial crisis. ఈ ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో ఆర్థిక మాంద్యంలో తప్పనిసరిగా దాని దుష్పరిణామాలు మన రాష్ట్రానికి తాకక తప్పదు. ఈ పరిస్థితులలో మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు, ఆర్థిక మంత్రి రోశయ్య గారు ఈ దుష్పరిణామాల యొక్క డ్యామేజీని మినిమైజ్ చేయగలుగుతారని నేను భావిస్తున్నాను. ఒకసారి మనం మే 2004 వెనక్కుపోయి చూసుకుంటే ఆ రోజుకు, ఈ రోజుకు ఫైనాన్షియల్ పొజిషన్ గాని, ఇతర విషయాలు గాని చాలా తేడా వుంది. ఆనాడు రాష్ట్రం డెట్‌ట్రాప్ లో వుంది. Assets and liability ratio was negative and spiraling out of control. Growth rates were low. Agriculture industry was in distressed state and farmers were in despair. Industry was floundering and there was large amount of unemployment. Social Welfare and Social security measures were minimal and negligible. ఈ ఐదేళ్లలో వచ్చిన మార్పులు చూస్తే A.P has made tremendous strides both in all-round economic development in social security and in social welfare measures. Now we are number one in the country on many economic parameters. The Reserve Bank of India report, on the state of finance at various stages for 2008-2009 states that Andhra Pradesh stands No.1 both in absolute terms and per capita terms in plan expenditure, development expenditure, capital expenditure and social security expenditure. It is a record which very few states would achieve in independent India. GSDP growth rates which were in the earlier Government at an average of 5.5 or 5.7 reached a high of 10.64 in 2007-2008. However, last year due to economic recession, the growth rate fell to 5.53. Even considering that the average of the 5 years is still 9%, which is the highest growth rate in India. మెంబర్సు అందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను, ఈ 5.53 must be understood as above the 10.64 of the previous year. That is why, the growth rate may look lower and also in view of the international financial crisis it is my personal opinion that the growth rate of 5.53 is acceptable and reasonable. It reflects the stable leadership of the State and the fact that adequate measures have been taken to insulate Andhra Pradesh from the rest of the

States. This also must be seen in the context that.............పర్టిక్యులర్‌గా మిత్రులు జయప్రకాష్ నారాయణ్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాను, మీ స్టేట్‌మెంటుకు రెస్పాండ్ చేస్తూ, ప్రస్తుతం ఈ 08, 09 గ్రోత్ రేటు బహుశా భారతదేశంలో ఎక్కువ రాష్ట్రాల కంటే అధికంగా వుంది. అదే విధంగా అంతర్జాతీయంగా, you take United States, you take European countries, ఎక్కడా కూడా ఈ సంవత్సరం గ్రోత్‌రేటు 0% గాని, నెగెటివ్ గా గాని వుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా 5 ఏళ్ల కాంగ్రెసు పాలనలో agriculture grew at 6.4% where as the national target was 4%. Food grains production increased from 136 lakhs tonnes to almost 200 lakh tonnes i.e., almost 60% growth. Industry and service sector have also shown expected growth rates. This is just to show that during the last 5 years, the financial management and the economic management of the State have been in very capable hands and the State is now poised for all-round development. I wish to highlight ఈ బడ్జెట్‌లో గాని, గత 5 ఏళ్ల బడ్జెట్‌లో గాని కొత్త పన్నులు వేయకుండా పవర్ టారిఫ్ పెంచకుండా ప్రజల మీద భారం వేయకుండా ప్లాన్ ఎక్స్‌పెండిచర్ వుంది. పవర్ టారిఫ్ పెంచకుండా 1500 కోట్ల యూనిట్లను ఫ్రీగా, ఉచితంగా వ్యవసాయానికి ఇస్తున్నదానిని మీరందరూ హర్షించాలని మనవి చేస్తున్నాను. గత 5 ఏళ్లలో భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ యొక్క ప్లాన్ ఎక్స్‌పెండిచర్ plan expenditure of A.P. has been the highest of all states in the country consecutively for the last 5 years. గత ప్రభుత్వంలో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యే టైముకి యావరేజ్ యాన్యువల్ డెఫిసిట్, average annual revenue deficit was 2200 crores for the period 1994 -2004. కాంగ్రెసు గవర్నమెంటులో గత 3 ఏళ్లుగా రెవిన్యూ సర్‌ప్లస్ విషయం కూడా నేను మనవి చేస్తున్నాను. ఒక విషయం మిత్రుడు చెప్పారు. నిన్న నాయుడు గారు కూడా చెప్పారు, about borrowings: An individual, a corporate or a country cannot progress without borrowings. It is quality of utilization of borrowing that matters and under the able guidance of Dr. Rajasekhar Reddy garu, the borrowings have been used to create capital assets and for capital expenditure and to bring long term good for the State. Just to give an idea fiscal deficit can be understood as loans. For the period 2004-2005 it is increased to 150% as against 45% during the period 1994-2004.

మ.1.00

ఇంకో విషయం, Subject to correction, the figures I have are గత ప్రభుత్వంలో తీసుకొన్న అప్పులు రూ.34,865కోట్లు కాగా, 15వేల కోట్ల విలువగల అసెట్స్ క్రియేట్ చేశారు. ఈ ప్రభుత్వంలో రూ.33,713 కోట్లు అప్పు తీసుకొంటే, రూ.49వేల కోట్ల అసెట్స్‌ని క్రియేట్ చేసిన విషయాన్ని మీ అందరకు మనవి చేస్తున్నాను. The fiscal deficit of the State even now is 3.96%. Please compare it with the fiscal deficit of India. భారతదేశం యొక్క fiscal deficit 6.8 percent. అదే విధంగా అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో ఈ రోజు ఉన్న ఫిస్కల్ డెఫిసిట్ 7.6%. నిన్న నాయుడు గారు చెప్పిన విషయానికి, నేను ఏమి చెపుతున్నానంటే, 'అప్పు బడ్జెట్ కంటే ఎక్కువ ఉండడం ప్రమాదకరం కాదు'. It is the repayment capacity of the State that matters not the total loan vis-a-vis the total budget. గతంతో పోల్చుకొంటే, మీ ప్రభుత్వ పాలనలోని చివరి రెండు సంవత్సరాలు కూడా the total loan was significantly more than the total Budget. జనరల్‌గా ఎకనామిక్స్‌లో repaying capacity is taken as debt outstanding on percentage of GSDP. ఇది 35% వరకు పర్మిట్ చేయవచ్చని ఎకనామిక్ ఎక్స్‌పర్ట్స్ నార్మల్‌గా ఆక్సెప్ట్ చేస్తారు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకొన్న అప్పు, తరువాత ఈ బడ్జెట్ ఎస్టిమేట్స్ 2009 తరువాత, this percentage is 24 percent. అదే విధంగా అప్పులు కూడా it should be utilized wisely to create long term assets for creating capital expenditure. గతంలో 'తీసుకొన్న అప్పులు, రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌కి వాడి' రాష్ట్రానికి నష్టం

చేశారని మనవి చేస్తున్నాను. ఈ సోషల్ ఎకనామిక్ సర్వేలో వివిధ లోన్స్ యొక్క బ్రేకప్ చూస్తే, ప్రస్తుత ప్రభుత్వంలో small savings loans పెరిగాయి. percentage in absolute terms. ఎందుకంటే small savings loans పెరిగితే, ప్రభుత్వం కట్టే వడ్డీ మన ప్రజలకు చేరుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో, మఫసిల్స్‌లో purchasing power పెరిగి అది రాష్ట్రానికి ప్రయోజనకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. అలాగే కొన్ని వార్తా పత్రికలకు కొంత మంది పెద్దలు స్టేట్‌మెంట్స్ ఇస్తూ, 'అప్పుల ఊబిలో కి మనం వెళుతున్నామని' చెప్పారు. అది వాస్తవం కాదు. ఈ దేశంలో ఉన్న credit rating agencies ఏదైతే బారోయింగ్ కెపాసిటీ అసెస్ చేస్తారో whether CRISIL or ICRA or CARE Or FISH all the leading State Rating Agencies have rated Andhra Pradesh as A grade for solvency and for debt sustainability. Entire country లో only Karnataka is getting higher than this. All the other states are below the solvency or debt sustainability- Just to bring some more statistics to your notice 2002 –03లో బారోయింగ్స్ రూ.7500కోట్లు అయితే, capital expenditure is Rs.3,500 crores అని చెప్పి మనవి చేస్తున్నాను. అంటే Half of the barrowings. అదే విధంగా,2003–04లో Rs.8,687 crores is the borrowings but the capital expenditure was Rs.4,250 crores అదైనా సగమే. Please compare that with the present Government. Borrowings in 2007-2008 were Rs.7,079 crores while capital expenditure was Rs.12,774 crores. This highlights the fact that this Government is borrowing and spending the money wisely. ఈ విధంగా బారో చేయడమే especially ప్రస్తుతం ఉన్న global recession లో it is one of the methods to stimulate growth in the State. అదే విధంగా ఇరిగేషన్ శాఖపై చాలా మంది వక్తలు మాట్లాడారు. నేను ఎక్కువగా మాట్లాడను. స్టాటిస్టిక్స్ మాత్రం చెపుతాను. గత ప్రభుత్వం ఇరిగేషన్‌పై పది సంవత్సరాల్లో రూ. పది వేల కోట్లు ఖర్చు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల్లో రూ.40వేల కొట్లు ఖర్చు చేసిందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

I am only comparing 10 years of Telugu Desam Party Government with 5 years of Congress Government. అదే విధంగా future human resources మన పిల్లల భవిష్యత్తు కోసం, సమాజం, రాష్ట్రం యొక్క మంచి కోరి ఈ స్వతంత్ర్య భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మొత్తానికి మొత్తం all students whether they are SCs, STs, BCs, minorities or OCs below the poverty line వారికి వంద శాతం శ్యాచురేషన్ మోడ్‌లో ట్యూషన్ ఫీజ్ రీఇంబర్స్ చేసిన ఏకైక ప్రభుత్వం రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం అని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో దీనికి రూ.2300 కోట్లు కేటాయించడం సంతోషకరమైన విషయమని మనవి చేస్తున్నాను.

పెద్దలు నాయుడు గారు హౌసింగ్ విషయంలో నిన్న మాట్లాడుతూ, చాలా అక్రమాలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ వారే కట్టుకొంటున్నారని చెప్పారు. గత ఐదు సంవత్సరాల్లో 40 లక్షల ఇళ్లు నిర్మాణమయ్యాయి. ఎన్ని చోట్ల కాంగ్రెస్ వారు కట్టుకొన్నారో మీరు మనవి చేయాలని కోరుతున్నాను. అలాగే the scale of implementation లో కొంత wastage , కొంత corruption ఉన్న మాట వాస్తవం. తప్పనిసరిగా ఈ ప్రభుత్వం దీనికి స్పందించి delivery mechanism improve చేయాలి. తప్పనిసరిగా హౌసింగ్ స్కీమ్‌లో ఉన్న అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని, నేను కూడా నాకు తెలిసిన వార్తల ద్వారా మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో 40లక్షల ఇళ్లు కడితే, గత ప్రభుత్వం పది సంవత్సరాలో కేవలం 12 లక్షల ఇళ్లు మాత్రమే కట్టిందని మనివి చేస్తున్నాను. గతంలో ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించడం ......

(అంతరాయం)

గతంలో హౌసింగ్ సెక్టర్‌కి ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్‌లో రూ.18కోట్లు కేటాయించడం వాస్తవం. కానీ, ఎక్కువ శాతం ఇళ్లు మంజూరై నిర్మాణంలో ఉన్న పరిస్థితుల్లో అంత బడ్జెట్ అవసరం లేదన్న ఉద్దేశ్యంతోనే ఇంత కేటాయించడం జరిగిందని నేను భావిస్తున్నాను. ప్రధానమంత్రి finance stimulus package లో, కేంద్రప్రభుత్వం నుండి Indira Aavas yojana, Rajiv Aavas Yojana పథకాలకు గతం కంటే ఎక్కువ బడ్జెట్ కేటాయించారు. మన రాష్ట్రానికి కూడా ఇది వస్తుంది. కాబట్టి, ఈ బడ్జెట్ సరిపోతుందని తెలియజేస్తున్నాను.

మ. 1.10

స్పీకర్ సార్ through you I would like to inform the Hon'ble Finance Minister that in some districts like ours most of the eligible persons are left uncovered due to various reasons శాంక్షన్స్ రావడం లేదు. దయచేసి ప్రభుత్వానికి చెప్పి ఆ లెఫ్ట్‌ఓవర్ వారికి కూడా శాన్షన్స్ యివ్వవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకంలో మొత్తం భారత దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేస్తున్నాను. దానికి సంబంధించి చాలా రిపోర్టులు వున్నాయి. మీకు హిందూ పేపర్‌ను పంపిస్తాను. ఒక కమిటీ appointed by the Central Government has said that the Andhra Pradesh Government is implementing National Employment Guarantee Scheme best in this country. వేరే రాష్ట్రాల నుంచి ఆంధ్ర ప్రదేశ్‌కు పోయి నేర్చుకోమని చెబుతున్నారు. అలాగే, ట్రాన్స్‌పరెన్సీ సేఫ్ గార్డ్స్ కోసం, పారదర్శకత కోసం ........

శ్రీ పయ్యావుల కేశవ్ : అధ్యక్షా, అధ్యక్షా ......

శ్రీ ఎన్. ఉత్తమ కుమార్ రెడ్డి : కేశవ్ గారూ అదే రిపోర్టులో వున్న దాని గురించి నేను చెప్ప దలచుకో లేదు కాని, మీరు చెప్పమంటే చెబుతాను. అదే రిపోర్టులో ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రాం లో మీ ప్రభుత్వం వున్నప్పుడు భారీ స్థాయిలో కుంభకోణం జరిగిందని వుంది. అదే రిపోర్టు వుంది దానిని సబ్మిట్ చేస్తాను.

ఉపాధి హామీ పథకంలో జాతీయ స్థాయిలో 144 శాతం కేంద్ర బడ్జెట్ పెరగడం సంతోషించ దగిన విషయమని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రానికి ఎక్కువ నిధి వచ్చే అవకాశం వుంది. బడ్జెటు ఎస్టిమేట్‌లో 2009-10లో రూ. 3,500 కోట్లు ఏర్పాటు చేయడం హర్షించ దగిన అంశమని మనవి చేస్తున్నాను.

అదే విధంగా .......

(తెలుగు దేశం సభ్యులు శ్రీ ఎస్. వేణు గోపాలా చారి రిపోర్టుకు సంబంధించిన ఒక కాగితాన్ని డెప్యూటీ స్పీకర్ గారికి అందజేయడం జరిగింది)

శ్రీ ఎన్. ఉత్తమ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ఆరోగ్యం విషయానికి వచ్చినట్లైతే , రాజీవ్ ఆరోగ్య శ్రీ కి సంబంధించిన అద్భుతాలు ఈ దేశానికి అంతటికీ . It has become an example and model not only in this country but also in other countries. I am aware that internationally Rajiv

Aarogyasree Pathakam is drawing the attention. ఇటువంటి కమ్యూనిటీ ఇన్స్యూరెన్సు స్కీంతో యింత పెద్ద జనాభా వున్న ఈ రాష్ట్రంలో ఈ స్థాయిలో దీనిని పెట్టి అందరికీ ఈ మెడికల్ బెనిఫిట్స్ కల్పించడం ఎంతో హర్షణీయం . ఆరోగ్య శ్రీకి ఈ బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రూ. 915 కోట్లను ఏర్పాటు చేయడం హర్షణీయమని నేను మనవి జేస్తున్నాను.

అదే విధంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఈ రాష్ట్ర చరిత్రలోనే ఎప్పుడూ, ఎన్నడూ లేనంతగా పెన్షన్స్‌ను ఏర్పాటు చేసి, అందుకు గాను రూ. 2 వేల కోట్లు సంవత్సరానికి యిస్తున్న ఈ ప్రభుత్వాన్ని మనం అభినందించాలి. ఈ బడ్జెటులో దీనిని ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని నేను మనవి చేస్తున్నాను.

అలాగే సెంట్రల్ ఫండింగ్ మీద ముందు మాట్లాడిన మిత్రులకు గాని, వార్తా పత్రికలకు గానీ చాలా అనుమానాలు వస్తున్నాయి. వారందరికీ అసలీ ఫండింగ్ వస్తుందా రాదా అన్న అనుమానం వుంది. దయచేసి మీరెవరైనా ఇంటర్నెట్‌కు పోయి యూనియన్ బడ్జెట్ మీద గ్రాంట్స్ చూస్తే , ఈ సంవత్సరం రూ. 1.64 లక్షల కోట్లు is the state share of taxes in the Centre as per the established norms ఆంధ్ర ప్రదేశ్‌కి రూ. 7.5 శాతం రావాలి. ఆ మేరకు మన బడ్జెటు ఎస్టిమేషన్ తయారు చేయమని మనవి చేస్తు న్నాము. మనకు సైంటిఫిక్‌గా ఎంత మేరకు రావాలని తయారు చేశారో, మనకు సెంట్రల్ టాక్సెస్‌లో ఎంత రావాలో ఆ మేరకే లెక్క వేసి మన బడ్జెట్ ఎస్టిమేషన్ తయారు చేయడం జరిగిందని మనని చేస్తున్నాను.

అదే విధంగా యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ (Accelerated Irrigation Benefit) ప్రోగ్రాం లో మన రాష్ట్రం యొక్క జనాభా 7.3 శాతం వున్నా, గత సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ షేర్ 25 పర్సెంట్, but now AIBP Central Budget has been increased by 75%. తప్పనిసరిగా ఎఐబిపి ద్వారా మన రాష్ట్రానికి రూ. 2,500 కోట్లు వచ్చే అవకాశం వుందని మనవి చేస్తున్నాను.

అదే విధంగా కేంద్రంలో అర్బన్ డెవలెప్‌మెంట్ స్కీం ద్వారా జెఎన్‌విఆర్‌ఎస్ స్కీం ద్వారా గత సంవత్సరం మన రాష్ట్ర జనాభా 7 శాతం వున్నా, కేంద్రం ఈ స్కీంలో మన రాష్ట్రానికి 18 శాతం యివ్వడం జరిగిందని మనవి చేస్తూ, ఈ సారి that Budset has been increased by 67%. తప్పని సరిగా మన ఆంధ్ర ప్రదేశ్‌కు ఈ స్కీం గ్రాంట్సు ద్వారా రూ. 10 వేల కోట్ల పై చిలుకు వస్తాయని మనవి చేస్తున్నాను.

అదే విధంగా I mentioned earlier, A.P. is the role model for other States for implementing NREG Schemes and definitely we will get a share of 20 to 25% in the central funds by NREG Schemes, though our population is 7.3%.

అదే విధంగా గ్లోబల్ రెసెషన్ గురించి నేను రెండు విషయాలు మాట్లాడతాను. Today world wide the Global Finance is melting down, Countries like the U.S. European Countries are in a state of collapse. Surely this is the kind of situation, The growth rate achieved last year is fairly reasonable. It is my personal opinion. మరి ప్రపంచంలో చాలా దేశాలు జీరో పర్సెంటు, వన్ పర్సెంట్ నెగిటివ్ గ్రోత్ రేట్ రెయిజ్ చేస్తున్నాయి. ఈ సమయంలో మన రాష్ట్రంలో ఈ గ్లోబల్ ఫెల్ డౌన్ సమయంలో all the National Exports are down. Capital imports are down,

Manufacturing centers are down ఇలాంటివి వున్నప్పుడు we are achieving a growth rate of 5.53%. It is in my opinion It is quite appreciable. Before I conclude, I wish to make a few suggestions to the Hon'ble Chief MInister, sir, since it is concerned to my constituency I want to submit that ఇది నాగార్జున సాగర్ ప్రాజెక్టు మోడ్రనేషన్ ప్లాన్‌లో I request to increase the budget allocations.

అదే విధంగా ఆరోగ్య శ్రీ కొన్ని హాస్పటల్స్‌లో It is a great scheme, but in some Hospitals when the patients go to the hospital, the Hospital authorities are not admitting the patients unless a significant payment is made. I wish to request your kind attention in this matter. I now commend the Budget presented by Sri K.Rosaiah garu.

శ్రీ ఎమ్. నర్సింహులు (తుంగతుర్తి): సార్, నిన్న గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక ఛాలెంజ్ చేశారు సార్. వారు దానికి కట్టుబడి వున్నారా లేదా అన్నది తెలియాల్సిన అవసరం వున్నది సార్. అది ప్రజలకు తెలియాలి సార్. వారు కట్టుబడి వున్నారా లేక విత్ డ్రా చేసుకున్నారా? ముఖ్యమంత్రి గారు కూడా వింటున్నారు. వారు కట్టుబడి వున్నారా లేక విత్ డ్రా చేసుకున్నారా అన్నది సభకు చెప్పాలి. వారు వెనుకకు తగ్గినట్లుగా చెబితే మేం సంతోషపడతాము.

(అంతరాయం )

మ.1.20

MR. DEPUTY SPEAKER : Narasimhulu garu, I will not allow you on that. దయచేసి కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు లేచి నిలబడి మైకు లేకుండా – ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరారు)

శ్రీ ఎం. నర్సింహులుః (మైకు లేదు) సార్, నాకు ఒక్క నిముషం టైము ఇవ్వండి. ప్రజలు కూడా చూస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం ఆతృతతో ఎదురుచూస్తోంది ఇక్కడ సభలో ఏదో జరుగుతోందని. స్పీకర్‌గారూ, ముఖ్యమంత్రిగారు దీని మీద స్పందించాలి సార్. నిన్న చేసిన ఛాలెంజ్ మీద ముఖ్యమంత్రిగారు స్పందించవలసిన అవసరం వుంది . వారి మాట మీద వారు నిలబడివున్నారా లేదా అనేది ఈ సభకు తెలియాలి కదా సార్! ముఖ్యమంత్రిగారు నిన్న చేసిన ఛాలెంజ్ మీద నిలబడ్డారా లేక విత్‌డ్రా చేసుకున్నారా అనేది రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలి కదా సార్ !

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః నర్సింహులు గారూ, I will not allow you to speak on that. దయచేసి మీరు కూర్చోండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు ః (మైకు లేదు)ః సియం గారు నిన్న చేసిన ఛాలెంజ్‌కు సంబంధించి స్పందించాలి. ఆ మాట మీదే నిలబడుతున్నారా లేక విత్‌డ్రా చేసుకున్నారా అనేది సభకు చెప్పాలి కదా సార్.

శ్రీ ఎం. నర్సింహులు : (మైకు లేదు) నిన్న సభలో ఛాలెంజ్ చేసి తప్పించుకుని పోవడం సరైనది కాదు. ఛాలెంజ్ చేయడం ఎందుకు, వెనక్కి పోవడమెందుకు? చాలా గ్లామర్ వుంది, బ్రహ్మాండంగా చేస్తున్నారు కదా, ముందుకు రండి. ఎవరు వెనక్కి తగ్గారో రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలి కదా. వారు మాట మీద నిలబడ్డారా లేక విత్‌డ్రా చేసుకున్నారా అనేది రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలి. నిన్నటి రోజు మీరెందుకు సభలో సవాలు విసిరారు? మీ ఉత్తర కుమారుని ప్రగల్భాల గురించి ప్రజలకు తెలియాలి కదా ! ఒక బాధ్యత గల వ్యక్తిగా, ముఖ్యమంత్రిగారు సభలో సవాళ్లు విసిరి మళ్లీ వెనక్కి తగ్గడమేమిటి?

(అధికార పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం)

MR. DEPUTY SPEAKER : Narsimhulu garu, please resume your seat. You are disrupting the proceedings of the House. Please resume your seat. Minister for Legislative Affairs, please speak.

(గౌరవ సభాపతి అనుమతితో శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి శ్రీ కె. రోశయ్య లేచి మాట్లాడడానికి ప్రయత్నించారు.)

శ్రీ ఎం.నర్సింహులు : ( మైకు లేదు) ఛాలెంజ్ విసిరింది ముఖ్యమంత్రిగారు, మధ్యలో రోశయ్యగారెందుకు? ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి సార్.

శ్రీ కె. రోశయ్య : దయచేసి వినండి. విషయం ప్రస్తావన చేశారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం)

శ్రీ ఎం. నర్సింహులు :(మైకు లేదు): వై.యస్. రాజశేఖర్ రెడ్డి మరియు చంద్రబాబు నాయుడి గార్ల మధ్య ఫైట్ జరుగుతోంది . మీరెందుకండీ మధ్యలో (శ్రీ కె. రోశయ్యగారిని ఉద్దేశించి).

(అధికార పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అభ్యంతరం)

శ్రీ కె. రోశయ్య : నీకేమి పనుందని? ఆయన(చంద్రబాబు నాయుడు) కూర్చుని నీవెందుకు మాట్లాడుతున్నావ్? నీవెవరివి మాట్లాడడానికి ఆయన కూర్చుని వుంటే? ఒక నిముషం కూర్చుని విని, నేనెవరినో మాట్లాడడానికి తర్వాత తేలుద్దువుగానీ ! శాసనసభలో నేను కూడా ఒక సభ్యుణ్ణే . స్పీకర్‌గారి అనుమతితో నేను మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నాను. మీలాగా అనుమతి లేకుండా మాట్లాడడం లేదు. సభాపతి ఇచ్చిన రూలింగును గౌరవించరు. సభాపతిగారి మాటను గౌరవించరు. మీ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహారం చేస్తారు.

శ్రీ ఎం. నర్సింహులు :(మైకు లేదు): రోశయ్యగారూ, ముఖ్యమంత్రిగారు నిన్న ఛాలెంజ్ విసిరినపుడు మీరు సభలో లేరు సార్. ముఖ్యమంత్రిగారు వారంతట వారే ముందుకు వచ్చి సభలో సవాల్ విసిరారు సార్.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, జవాబు అడిగారు, జవాబు చెప్పడానికి ప్రయత్నం చేస్తుంటే ... నీవెవరివి మాట్లాడడానికి అని అంటే ఇదెలా న్యాయం? చంద్రబాబు గారి తరపున మీరు మాట్లాడడం సబబా? ముఖ్యమంత్రిగారి తరపున, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రిగా విషయంపై మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే,

మీరు దానికి అనుమతిస్తే అది తప్పా? సభలో ప్రతిపక్షం వ్యవహరించవలసిన తీరు ఇదేనా? మీరు మాట్లాడినపుడు విన్నాం, మరి నేను మాట్లాడినప్పుడు కూడా మీరు వినాలి కదా !

(అంతరాయం)

నేను మాట్లాడింది విన్న తర్వాత స్పీకర్‌గారి అనుమతి తీసుకుని మీరేమి మాట్లాడినా నాకు అభ్యంతరం లేదు. స్పీకర్‌గారి అమనుతి లేకుండానే మీరు మాట్లాడారు, కానీ నేను వారి అనుమతితో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తున్నాను. సార్, దయచేసి మీరు వారిని కంట్రోల్ చేయాలి. నాకు మాట్లాడడానికి అవకాశం ఇప్పించండి, అప్పుడు నేను మాట్లాడుతాను. సార్, నేను నిన్న ఇక్కడ లేను. కానీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు, చంద్రబాబు నాయుడుగార్ల మధ్య .....

(అంతరాయం)

సార్, వాళ్లు వినడానికి తయారుగా లేరు. నాకు ఇలా లేచి ఊరకే నిలబడే అలవాటు లేదు. సార్, నిన్న వారిద్దరి మధ్య ఒక సంభాషణ జరిగినట్లుగా నేను కూడా పత్రికలలో చూచాను. అటుగానీ, ఇటుగానీ ఆవేశం వచ్చినపుడు ఒక మాట మాట్లాడుకోవడం వేరు. చంద్రబాబునాయుడుగారు మేయర్‌గా పోటీ చేద్దామన్నారు. మేయర్‌కు డైరెక్ట్ ఎలక్షన్ వుందా? లేదు కదా . ముందు వాళ్లు కార్పోరేటర్‌గా ఎన్నిక కావాలి. అది కూడా చూడకుండా అన్నారు. ఏదో ఆవేశంలో అనేశారు, ఓ.కె., వదలేద్దాంలెండి. ఎలక్షన్ కమిషన్ వాళ్లు రెఫరెండమ్ జరపాలన్నారు. ఒకవైపు ఎలక్షన్ కమిషన్ మీద ఆరోపణలు చేస్తూ ఢిల్లీ వరకు తీసుకెళ్లి, సుప్రీంకోర్టులో పిటిషన్ వేయించిన మీరు , మళ్లీ ఎలక్షన్ కమిషన్ గురించి మాట్లాడతారా? ఎక్కడైనా ఈ దేశంలో మీరు నాలుగు విషయాలు, మేమొక నాలుగు విషయాలు మొత్తం ఎనిమిది విషయాల మీద ఎలక్షన్ కమిషన్ రెఫరెండమ్ జరిపించే పద్ధతి వున్నదా? కనుక సందర్భం లేకుండా మీరు మాట్లాడారు, వాటికి చీఫ్ మినిష్టర్‌గారు ప్రతిసవాలు విసిరారు. నిజంగా మీకు అంత ఉబలాటంగా వుంటే ........ మూడు నెలలు కాలేదండీ ప్రజలు తమ తీర్పునిచ్చి . మిమ్ములను అక్కడ కూర్చోమన్నారు, మమ్ములను ఇక్కడ కూర్చోమన్నారు. సభలో చర్చ జరిగితే మీ బండారం బయటపడుతుందని ఈవిధంగా మీరు వ్యవహరిస్తున్నారు. ఇంతకు ముందే ఉత్తమకుమార్ రెడ్డిగారు మంచి ప్రసంగం చేశారు. అలాంటి మంచి ప్రసంగాలు వస్తే మీకు ఈమాత్రం కూడా ఉండదనే భావనతో మీరు అరుస్తున్నారు. ఇది పద్ధతి కాదు. కూర్చుని ఏవిషయమైనా మాట్లాడండి.

MR. DEPUTY SPEAKER : Now, the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 1.30 p.m. to meet again at 8.30 a.m. tomorrow i.e. on Wednesday, the 29th July, 2009.)

****